Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్లు పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.



సంపుటి : 01 సంచిక : 73 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 14-3-2025 పేజీలు : 12 వెల : 2/-


## ప్రమాదంలో 85 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ : రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ:** ప్రశ్నపత్రాల లీక్‌లపై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి స్పందించారు. ఈ లీక్‌ల కారణంగా కష్టపడి చదివే విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. దీనిపై పోరాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు కలిపి రావాలని పిలుపునిచ్చారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. ' ప్రశ్నాపత్రాల లీకులతో 6 రాష్ట్రాల్లోని 85 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. వీటి కారణంగా కష్టపడి చదివే పిల్లలతో పాటు వారి కుటుంబాలు ఒత్తిడికి

మిగతా 2లో

## స్పీకర్‌ను 'మీ' అని సంబోధించడం.. అవమానించడం ఎలా అవుతుంది..?:హరీష్ రావు



**హైదరాబాద్:** స్పీకర్‌ను 'మీ' అని సంబోధించడం.. అవమానిం చడం ఎలా అవుతుంది..? అని బిఆర్ఎస్ ఎంఎల్ఎ, మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. గురువారం అసెంబ్లీలో జరిగిన పరిణామాలు.. జగదీష్‌రెడ్డి అంశంపై ఆయన అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను జగదీష్‌రెడ్డి అవమానించలేదని, సభ మీ ఒక్కరిది కాదు.. అందరిదీ అన్నారని పేర్కొన్నారు. మీ అనే పదం సభ నిబంధనలకు విరుద్ధమేమీ కాదు అని, అదేం అన్‌పార్లమెంటరీ

మిగతా 2లో

## ప్రభుత్వం దగ్గర డేటా ఉంది.. ప్రభుత్వం డేటా దాచడం లేదు : మంత్రి పొన్నం

**హైదరాబాద్:** ప్రభుత్వం దగ్గర డేటా ఉంది. ప్రభుత్వ డేటా దాచడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శాసన మండలి లో కుల గణన, బిసి రిజర్వేషన్ల పై జరిగిన చర్చలో ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్నకి సమాధానమిచ్చారు. కుల సర్వేపై సభ్యులు సమాచారం ఇచ్చా రని, సర్వేలో పాల్గొన్నారు, ప్రత్యక్ష ఫీల్డ్ విజిట్ చేశామన్నారు. రాష్ట్రంలో ప్రతి 150 ఇళ్లను ఒక యూనిట్‌గా తీసుకొని ఆ 150 ఇళ్లకు ఒక ఎన్యుమరెటర్ ని 10 మంది ఎన్యుమరెటర్లకు ఒక పరిశీలకుడిని పెట్టి వికేంద్రీకరణ ద్వారా శిక్షణ ఇచ్చి ప్రశ్నావళి ఇచ్చి సమాచారాన్ని

మిగతా 2లో





## బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకు జగదీశ్ రెడ్డి సస్పెన్షన్

- జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన స్పీకర్
- బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందన్న స్పీకర్
- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సస్పెన్షన్

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ నుండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సస్పెండ్ చేశారు. జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పీకర్ తెలిపారు.

సభాపతిపై జగదీశ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని మంత్రి సీతక్క శాసన సభలో ప్రతిపాదించారు. శాసన వ్యవస్థను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల విషయాన్ని ఎథిక్స్ కమిటీకి పంపించాలని సూచించారు.

ఈ క్రమంలో బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకు జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేయాలని శ్రీధర్ బాబు ప్రతిపాదించగా, స్పీకర్ ఆమోదించారు.

# అసెంబ్లీలో చర్చకు కెసిఆర్ రావాలి...

## - రేవంత్ రెడ్డి



- తెలంగాణలో నిర్వహించే సమ్మిట్‌కు బరాక్ ఒబామా హాజరయ్యే అవకాశం: రేవంత్ రెడ్డి
- ఏప్రిల్‌లో భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు వెల్లడి
- గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శ
- మెట్రో రైలు హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్ అన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** బిఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కెసిఆర్ గవర్నర్ ప్రసంగానికి రావడం కాదని, అసెంబ్లీలో చర్చకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పట్టించుకోవడంలేదని అందుకే ఆయనను ప్రశ్నిస్తున్నానని వివరణ ఇచ్చారు. గురువారం ఢిల్లీలో సిఎం మీడియాతో మాట్లాడారు. డిలిమిటేషన్ అనేది లిమిటేషన్ ఫర్ సౌత్‌గా మారిందని వాపోయారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం తనకు లేదని, తానెవరో తెలియకుండానే పిసిపి, ముఖ్యమంత్రి పదవి ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఎవరి ట్రాప్‌లో పడలేదని స్పష్టం చేశారు. తెలంగాణలో భారత్ సమ్మిట్ పేరిట కార్యక్రమం నిర్వహిస్తుండడంతో విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కలుస్తానని రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ సమ్మిట్ 60 దేశాల నుంచి ప్రతినిధులు వస్తారని, అమెరికా నుంచి మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా హాజరవుతారని పేర్కొన్నారు. తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలు జరుగుతాయని, నెల రోజుల పాటు ఈ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏప్రిల్‌లో మూడు రోజుల పాటు నిర్మహించే ఈ సమ్మిట్‌కు అరవై దేశాల నుండి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. విదేశాంగ శాఖ అనుమతుల కోసం కేంద్ర మంత్రి జైశంకర్‌ను కలవనున్నట్లు చెప్పారు.గవర్నర్ ప్రసంగంపై చర్చ జరుగుతున్న సమయంలో కేసీఆర్ రాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో జరిగే చర్చకు ఆయన హాజరు కావాలని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వచ్చాక నిరుద్యోగాన్ని 8.8 శాతం నుండి 6.1 శాతానికి తగ్గించామని ఆయన తెలిపారు. రాష్ట్రానికి రూ. 2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకు వచ్చామని అన్నారు. పన్ను వసూళ్లలో తెలంగాణ ముందంజలో ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని ఆయన చెప్పారు వారితో ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం తనకు లేదని ముఖ్యమంత్రి

మిగతా 2లో



## ఎమ్మెల్సీలుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, దాసోజు శ్రవణ్ ఏకగ్రీవం

- ఐదు నామినేషన్లు రావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటన
- కాంగ్రెస్ నుండి ముగ్గురు, బీఆర్ఎస్, సీపీఐ నుండి ఒక్కొక్కరు చొప్పున ఏకగ్రీవం
- నేటితో ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు

**హైదరాబాద్:** తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలోని ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఐదు స్థానాలకు ఐదు నామినేషన్లు రావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు, బీఆర్ఎస్ నుండి ఒకరు, సీపీఐ నుండి ఒకరు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు.

దీంతో, కాంగ్రెస్ అభ్యర్థులు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి దాసోజు శ్రవణ్, సీపీఐ అభ్యర్థి నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీలుగా ఎన్నికైనట్లు ప్రకటించారు. వీరితో పాటు ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినప్పటికీ, నిబంధనల మేరకు లేవంటూ రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు.

నామినేషన్ల ఉపసంహరణ గడువు నేటి సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. గడువు ముగిసేవరకు ఐదు నామినేషన్లు మాత్రమే రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు.



2లో

## కాంగ్రెస్‌పై ప్రజల భాషను వింటే ముఖ్యమంత్రి నిమిషం కూడా ఆ పదవిలో ఉండరు: జగదీశ్ రెడ్డి

- ముఖ్యమంత్రి, మంత్రులు సిగ్గులేకుండా ఆ పదవిలో కొనసాగుతున్నారన్న బిఆర్ఎస్ నేత
- అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలిప్పే కార్యక్రమం మొదలు పెట్టామన్న జగదీశ్ రెడ్డి
- అందుకే తనను సస్పెండ్ చేశారన్న జగదీశ్ రెడ్డి

## 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండినా పట్టింపు లేదా? : బండి సంజయ్



2లో



2లో

## సునీత రాక మరింత ఆలస్యం


## చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ హెూలీ

సుఖం దుఃఖం విచారం లో కలిసిన రంగే ఈ హెూలీ. కొత్త బంధుత్వాలకు బాంధవ్యాలను కలిపే పండుగ ఈ హెూలీ రాగద్వేషాలకు అతీతంగా అందర్నీ ఒకేచోట చేర్చే సంగమం ఈ హెూలీ. కావున తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మరియు మా సత్యమేవ జయతే దినపత్రికలో పనిచేస్తున్న విలేకరులందరికీ ,మా పత్రిక చదివే కష్టమర్లకు ప్రజలకు రైతులకు రాజకీయ నాయకులకు ప్రతి ఒక్కరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు.



- ఇట్లు
సత్యమేవ జయతే పత్రిక
మేనేజింగ్ డైరెక్టర్
జె.భాస్కర్

# ప్రభుత్వం దగ్గర డేటా ఉంది.. ప్రభుత్వం డేటా దాచడం లేదు : మంత్రి పొన్నం

సేకరిం చామని వెల్లడించారు. స్వచ్ఛందంగా తెలంగాణ సమాజం సమాచారం ఇచిందని పేర్కొన్నారు. బలహీన వర్గాలకు 56 శాతంగా ఈ ప్రభుత్వం దగ్గర లెక్కలు ఉన్నాయని వెల్లడించారు. బిసి మేధావులను, ప్రొఫెసర్ పని సంఘాల నాయకులను, మా ఛాంబర్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశా, వారు మూడు అంశాలు కోరారన్నారు. మిస్ అయిన వారు ఉంటే అప్లికేషన్ పెట్టుకోవటానికి అవకాశం ఇవ్వాలని కోరారని వెల్లడించారు.గత నెల 12 నుండి 28 వ తేది మధ్య ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రజా పాలన కార్యాలయాలలో ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే ఇంటి వద్దకు వచ్చి సమా చారాన్ని సేకరించారని, సమాచారాన్ని సేకరించి 18 వ తారీఖు చట్టం చేస్తున్నామని వెల్లడించారు. చట్టం చేసి కేంద్రం వద్దకు పోయి స్థానిక సంస్థలతో పాటు విద్యా ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేస్తున్నామని తెలిపారు. దీనిని అమలు చేసుకునే దిశగా బలహీన వర్గాల బిడ్డగా శాతానికి సంబంధించి ఈ మేజర్ అంశానికి విఘాతం చేయవద్దని కోరారు. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని చెప్తున్నారన్నారు. జాతీయ స్థాయిలో అధికారంలో అన్న పార్టీ కుల గణన చేయడం లేదన్నారు.56 శాతం బిసి జనాభాకి 42 శాతం రిజర్వేషన్ లు చేస్తున్నామని, దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలన్నారు. ఇడబ్ల్యూఎస్ కోసం 10 శాతం రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేశారు. దానిని రోల్ మోడల్ తీసుకొని ఎందుకు చేయరు అని అడిగడానికి ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. 'సర్వేలో పాల్గొన్నాం. అందరం సమాచారం ఇచ్చాం. ప్రత్యక్షంగా నేను పర్యవేక్షించాను. సమాచారం ఏమైనా పొరపాటు ఉంటే అడగండి. ఆరోపణలు చేస్తే పొరపాటు. 150 ఇళ్లకు ఒక స్టిక్కర్ వేసి ఒక ఎన్యుమారెటర్ ను వేసి సమాచారాన్ని సేకరించాం. కొంత మిగిలి ఉంటే హైదరాబాద్ , వరంగల్ కార్పొరేషన్ లలో మిగిలి ఉంటాయి.

ఈ సమాచారం ద్వారా 42 శాతానికి రాజకీయంగా ,విద్యా , ఉపాధి పరంగా రిజర్వేషన్లకు చట్టబద్ధం చేస్తున్నాం. దీనికి ఎలాంటి ఆటంకం లేకుండా రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలి. దీనికి సంబంధించి చట్టం ఎలా చేద్దాం అని సలహా ఇవ్వండి.కేంద్రం దగ్గరకు వెళదాం అడుగుదాం..ఎలా అమలు చెద్దమో కొట్లాడుదాం. లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులను చీఫ్ సెక్రటరీ నుండి గ్రామ స్థాయి వరకు వాడాం. పారదర్శకంగా ఎక్కడ పొరపాటు జరగకుండా రాజకీయ ప్రమేయం లేకుండా స్వచ్ఛంద సమాచారం జరిగింది. 56 శాతం బిసి జనాభా వచ్చింది. కుల గణన తరువాత రిజర్వేషన్లు అమలు కోసమే స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వాయిదా వేసుకున్నాం. ఈ అమలు జరగాల్సిందే అని ప్రభుత్వం ముందుకు పోతుంద'ని వెల్లడించారు.

# అసెంబ్లీలో చర్చకు కెసిఆర్ రావాలి... : రేవంత్ రెడ్డి

తెలిపారు. నేను ఎవరో తెలియకుండా తనను పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా చేశారా? అని ప్రశ్నించారు. తాను ఎవరి ట్రాప్‌లో పడనని పేర్కొన్నారు.లోక్ సభ నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ అనేది దక్షిణాదికి సీట్ల విషయంలో నష్టం చేసేదని అన్నారు. ఈ అంశంపై అఖిల పక్ష సమావేశానికి మల్లు భట్టివిక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీని వేసినట్లు చెప్పారు. తమిళనాడులో సమావేశం కంటే ముందే మన రాష్ట్రంలో అఖిల పక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అందరి అభిప్రాయ సేకరణ తర్వాతే డీఎంకే సమావేశంపై తమ వైఖరి చెబుతామని అన్నారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాలు సాధించుకు రావాలని తాను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరుతున్నానని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన వాటి గురించి కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు ఇచ్చిన హామీల గురించి అడుగుతున్నామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, కేంద్ర ప్రాజెక్టులు ఇవ్వాలని అడుగుతున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

**మెట్రో హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్**

మెట్రోకు కేంద్ర మంత్రివర్గం అనుమతిస్తే పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ కు గేమ్ ఛేంజర్ అని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో తమిళనాడులో మెట్రో ప్రకటనలో నిర్మలా సీతారామన్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. మామునూరు ఎయిర్ పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేశామని తెలిపారు.

మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే సరిపోతుందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రాని వారికి అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తామని హామీ ఇచ్చామని, అందుకే పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి కార్పొరేషన్ పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామని వెల్లడించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేళ్ల కాలంలో ఒక్క కొత్త పాలసీని కూడా తీసుకురాలేదని ఆరోపించారు.

# 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండినా పట్టింపు లేదా?: బండి సంజయ్

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో దాదాపు పది లక్షల ఎకరాల మేరకు పంటలు ఎండిపోతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా పంటలకు తగిన సమయంలో నీటిని వదలకపోవడం వల్లే ఇప్పటికే పంట ఎండిపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 56 లక్షల ఎకరాల్లో వరి, 7 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు వేసినప్పటికీ ఆయకట్టు చివరి పంటలకు నీళ్లందక పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని ఆవేదన చెందారు. రాష్ట్ర ప్రభుత్వం పంటలు ఎండిపోయి రైతులు పడుతున్న ఇబ్బందులపై తక్షణమే అసెంబ్లీలో చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై హైదరాబాద్‌లో గురువారం బండి సంజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు పభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని తెలిపారు. వాస్తవానికి ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు నిండిపోయాయని, ఫలితంగా వానా కాలంలో రికార్డు స్థాయిలో అంటే 160 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా వరి ధాన్యం దిగుబడి వచ్చిందని కేంద్రమంత్రి వివరించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని యాసంగిలోనూ 56 లక్షల ఎకరాల్లో వరి, మరో 7 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు వేశారని గుర్తు చేశారు. వీటితోపాటు జొన్న, పప్పుదాన్యాలు, నూనెగింజల పంటలు కూడా వేశారని తెలిపారు. యాసంగి పంటలు వేసేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని పేర్కొన్నారు. యాసంగిలో ఏ ప్రాంతంలో ఏ పంట వేయాలనే అంశానికి సంబంధించి ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను కూడా వ్యవసాయ శాఖ అమలు చేయలేదని ఆ ప్రకటనలో వెల్లడించారు. మరో నెల రోజుల్లో పంటలు కోతకు రాబోతున్న తరుణంలో పొలాలకు నీరందక పోవడంవల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. చెరువుల్లో నీరు తగ్గడంతో భూగర్భ జలాలు పడిపోయి బావులు, బోర్ల కింద పంటలన్నీ ఎండి నేలరాలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**ప్రధాన ప్రాజెక్టుల్లో 340 టీఎంసీలకుపైగా నీటి నిల్వలు**

శ్రీశైలం, నాగార్జున సాగర్, శ్రీరాం సాగర్, ఎల్లంపల్లి, ఎల్ఎండీ, సింగూరు సహా రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల్లో 340 టీఎంసీలకుపైగా నీటి నిల్వ ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇందులో 150 టీఎంసీల మేరకు డెడ్ స్టోరేజీ పోగా, మరో 190 టీఎంసీలకుపైగా నీరు అందుబాటులో ఉందని, తాగునీటి అవసరాలకు మినహాయించి మిగిలిన నీటిని సకాలంలో విడుదల చేసి చెరువులు నింపినట్లయితే పంటలు ఎండిపోయే దుస్థితి తలెత్తేది కాదని ఆయన పేర్కొన్నారు.

కానీ ప్రభుత్వ నిర్లక్ష్యం, వ్యవసాయ శాఖ ప్రణాళిక లేని కారణంగా నీళ్లున్నా వాడుకోలేకపోవడంవల్ల రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని విచారం వ్యక్తం చేశారు. కనీసం రైతులు పడుతున్న ఇబ్బందులపై అసెంబ్లీలో చర్చించాలనే ఆలోచన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయకపోవడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. రైతులకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ఈ అంశాన్ని కూడా కేంద్రంపైకి నెట్టేసి తప్పించుకోవాలనుకుంటున్నారా? అని నిలదీశారు. అసెంబ్లీ సాక్షిగా రైతులను ఆదుకునేందుకు ప్రకటన చేయాలని, మరింత నష్టం జరగకుండా వెంటనే ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు.

# జగదీష్ రెడ్డి శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలి:మంత్రి సీతక్క

**హైదరాబాద్:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగం రోజున ఆయనను కాంగ్రెస్ కార్యకర్తగా పిలిచి అవమానించారని గుర్తు చేశారు. గతంలో మహిళా గవర్నర్, నిన్న ట్రైబల్ గవర్నర్, ఇప్పుడు స్పీకర్‌ను బిఆర్ఎస్ నేతలు అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై చేసిన వ్యాఖ్యలు సభలో తీవ్ర దుమారాన్ని రేపాయి. జగదీష్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో ఆమె ప్రసంగిస్తూ జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయని మండిపడ్డారు. స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైన స్థానంలో ఉందని, స్పీకర్ చైర్‌ను ఒక వ్యక్తి లాగా కాకుండా వ్యవస్థలాగా చూడాలని మంత్రి విపక్షాలకు సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము చాలా అవమానాలు ఎదుర్కొన్నామని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అట్టడుగు వర్గాలను అవమానించే విధంగా మాట్లాడారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి ఏక వచనంతో స్పీకర్ ను



అవమానించారని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అనేక నిబంధనలు కొత్తగా తీసుకొచ్చారని, అప్పుడు విపక్షాలను పోడియం వద్దకు కూడా రానివ్వకుండా అడ్డుకున్నారని గుర్తు చేశారు. దళిత వర్గాలకు చెందిన స్పీకర్‌ను టార్గెట్ చేయడం మంచిది కాదని మంత్రి సీతక్క హితవు పలికారు. ఈ వ్యవహారాన్ని సీరియస్ గా పరిగణించి, జగదీష్ రెడ్డిపై చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

**బీఆర్ఎస్ అహంకారం ఇంకా తగ్గలేదు**


బీఆర్ఎస్ పార్టీ నేతలు, శాసనసభ్యుల అహంకారం ఇంకా తగ్గలేదని మంత్రి సీతక్క అన్నారు. అసెంబ్లీ లాబీలో గురువారం ఆమె మీడియాతో చిట్ చాట్ చేశారు. దళిత స్పీకర్ పై గౌరవం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత స్పీకర్ కాబట్టే గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఏకవచనంతో సంభోధించారని తెలిపారు. అదే గతంలో గవర్నర్ నరసింహన్ ఉన్నప్పుడు ఆయన కాళ్ళు మొక్కేవాళ్లని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులకు మహిళా గవర్నర్ అంటే గౌరవం లేదని, ఆదివాసీ రాష్ట్రపతి అంటే గౌరవం లేదని మంత్రి సీతక్క దుయ్యబట్టారు. పదేళ్లు పాలించినా బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంటికి పంపించినా ఆ పార్టీ నాయకుల అహంకారం ఇంకా తగ్గడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాత్రి పూట ఈ సూచనలు పాటించండి.. ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారు..!

రోజూ మనం ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి మళ్లీ నిద్రించే వరకు అనేక పనులు చేస్తుంటాం. అయితే కొన్ని రకాల పనుల వల్ల మనం అనారోగ్య సమస్యల బారిన పడుతుంటాం. ఆలస్యంగా భోజనం చేయడం, అతిగా తినడం, జంక్ ఫుడ్‌ను తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం, ధూమపానం, మద్యపానం వల్ల రోగాల బారిన పడుతుంటాం. దీనికి తోడు వాతావరణ కాలుష్యం, తాగే నీరు, తినే తిండి కూడా మనకు రోగాలు వచ్చేందుకు కారణం అవుతున్నాయి. అయితే రోగాల బారిన పడకుండా ఉండాలంటే ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించాలి. ముఖ్యంగా రాత్రి పూట కొన్ని సూచనలు పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు. రాత్రి పూట మీరు కొన్ని రొటీన్ సూచనలను గనక పాటిస్తే ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారు. రోగాలు దరి చేరకుండా ఉంటాయి. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**కండరాలకు మసాజ్..** రాత్రి పూట మీ శరీరంలోని కండరాలకు మసాజ్ చేయండి. దీంతో మీకు ఉండే ఒత్తిడి, నొప్పులు అన్నీ పోతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీని వల్ల నిద్ర చక్కగా పట్టడమే కాదు, మరుసటి రోజు ఉదయం త్వరగా నిద్ర లేస్తారు. ఎంతో ఉత్సాహంగా ఉంటారు. రోజంతా ఉత్సాహంగా పనిచేస్తారు. అలాగే రాత్రి నిద్రకు ముందు కాసేపు ధ్యానం చేయడాన్ని అలవాటు చేసుకోండి. కనీసం ఒక 10 నిమిషాల పాటు అయినా సరే రాత్రి పూట ధ్యానం చేస్తే మంచిది. ధ్యానం వల్ల కూడా మైండ్ ఎంతగానో రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. డిప్రెషన్ నుంచి బయట పడతారు. ధ్యానం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. రాత్రి పూట మైండ్ రిలాక్స్ అయి నిద్ర చక్కగా పడుతుంది.

**అరోమా థెరపీ..** రాత్రి పూట నిద్రకు ముందు ఎసెన్షియల్ ఆయిల్స్‌ను వాసన చూడాలి. ఇవి అరోమా థెరపీగా పనిచేస్తాయి. దీని వల్ల కూడా మైండ్ రిలాక్స్ అవుతుంది. ఆందోళన నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్ర పడుతుంది. ఒత్తిడి మటుమాయం అవుతుంది. మరుసటి రోజంతా ఉత్సాహంగా, యాక్టివ్‌గా ఉండవచ్చు. అలాగే రాత్రి పూట తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తినండి. ఆహారం త్వరగా జీర్ణం అయితే రాత్రి పూట మన శరీరానికి విశ్రాంతి లభిస్తుంది. దీంతో శరీరం తనకు తాను మరమ్మత్తులు చేసుకుంటుంది. కొత్త కణాలను నిర్మిస్తుంది. దీంతో వ్యాధులు త్వరగా తగ్గుముఖం పడతాయి. అలాగే ఆరోగ్యంగా కూడా ఉంటారు. ముఖ్యంగా చర్మ కణాలు రిపేర్ అవుతాయి. దీంతో యవ్వనంగా, కాంతివంతంగా కనిపిస్తారు. చర్మం మృదువుగా మారి తేమగా ఉంటుంది.



**పుస్తక పఠనం..** రాత్రి పూట వీలైతే 10 నిమిషాల పాటు అయినా సరే ఏదైనా పుస్తకాన్ని చదవండి. పుస్తకాలను చదవడం వల్ల చక్కగా నిద్ర పడుతుంది. మానసిక ఆందోళన దూరమవుతుంది. మానసికంగా దృఢంగా ఉంటారు. మనస్సు రిలాక్స్ అయినట్లు ఫీలింగ్ కలుగుతుంది. మరుసటి రోజు ఉత్సాహంగా ఉంటారు. అలాగే రాత్రి పూట చక్కగా నిద్ర పట్టాలంటే మధ్యాహ్నం ఎట్టి పరిస్థితిలోనూ నిద్రించకూడదు. అంతగా కావాలనుకుంటే బెడ్ మీద పడుకుని 15-20 నిమిషాల పాటు కళ్లు మూసుకుని ధ్యానం చేయండి. అంతేకానీ నిద్ర పోకండి. దీని వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. అదేవిధంగా మీ రూమ్‌లో వీలైనంత వరకు ఎలాంటి వెలుతురు పడకుండా చూడండి. కేవలం బెడ్ లైట్ వెలుతురు మాత్రమే పడేలా చూడండి. ముఖ్యంగా నీలం రంగు బెడ్ లైట్ అయితే మంచిది. దీంతో త్వరగా నిద్రపడుతుంది. ఇలా కొన్ని సూచనలను మీరు పాటిస్తే రాత్రి పూట చక్కగా నిద్ర పట్టడమే కాదు, ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మరుసటి రోజు హుషారుగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు.

# ప్రమాదంలో 85 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్:రాహుల్ గాంధీ

గురవుతున్నాయి. వారి కష్టానికి తగిన ఫలితం అందడం లేదు. దీనివల్ల కష్టపడి పనిచేయడం కంటే నిజాయితీగా లేకపోవడమే మంచిదనే తప్పుడు సందేశం భవిష్యత్తు తరాలకు వెళ్తుంది. అది ఆమోద యోగ్యం కాదు. నీట్ పేపర్ లీక్ దేశాన్ని కుదిపేసి ఏడాది కూడా కాలేదు. దీనిపై మేము పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేశాం. ప్రధాని మోడీ నేతృత్వం లోనిప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం లీకులను అడ్డుకోలేక పోయింది. అది వారి వైఫల్యానికి నిదర్శనం. అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు విభేదాలు పక్కన పెట్టి దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే వీటిని అరికట్టగలం. ఈ పరీక్షలు మన పిల్లల హక్కు. దాన్ని ఎలాగైనా రక్షించాలి. " అని రాహుల్ రాసుకొచ్చారు. పేపర్ లీక్‌లపై ఓ వార్తా సంస్థ రాసిన కథనాన్ని ప్రస్తావిస్తూ ఈ పోస్ట్ చేశారు.

# స్పీకర్‌ను 'మీ' అని సంబోధించడం.. అవమానించడం ఎలా అవుతుంది..?:హరీష్ రావు

పదమూ కాదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ డిఫెన్స్‌లో పడిందని ఆరోపించారు. స్పీకర్‌ను కలిసి రికార్డులు తీయాలని అడిగామని, 15 నిమిషాలు ఎదురు చూసినా.. ఆయన వీడియో రికార్డులు చూపించలేదని తెలిపారు. అసలు సభ ఎందుకు వాయిదా వేశారో కూడా తెలియదని, స్పీకర్ గనుక ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించకపోతే.. అవిశ్వాసం పెట్టడానికైనా తాము సిద్ధం అని హరీష్‌రావు అన్నారు. సభలో సభ్యులందరికీ సమానమైన హక్కులు ఉంటాయని సీనియర్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గడ్డం ప్రసాద్ కుమార్ అంటే తమకు అపారమైన గౌరవం ఉందని వ్యాఖ్యానించారు. కానీ, కాంగ్రెస్ నేతలు మాట్లాడే మాటలు విచిత్రంగా ఉన్నాయని అన్నారు.

# కాంగ్రెస్‌పై ప్రజల భాషను వింటే ముఖ్యమంత్రి నిమిషం కూడా ఆ పదవిలో ఉండరు: జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆక్రోషం, వారి భాషను వింటే ఈ ముఖ్యమంత్రి, మంత్రులు ఆ పదవిలో ఒక్క నిమిషం కూడా ఉండరని, కానీ సిగ్గులేకుండా ఉంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. సస్పెన్షన్ తనను భయపెట్టదన్నారు. చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి వంటి నియంతృత్వాలను ఎదుర్కొని వచ్చామని ఆయన అన్నారు. ఇలాంటి సస్పెన్షన్‌లు తమ గొంతు నొక్కలేవని ఆయన అన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ, అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలిప్పే కార్యక్రమం మొదలైనందునే తనపై సస్పెన్షన్ వేటు వేశారని ఆయన అన్నారు. తన సస్పెన్షన్‌కు సరైన కారణం చూపించలేదని పేర్కొన్నారు. సభలో తాను మాట్లాడుతుండగా కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారని, వారిని అదుపు చేయమని సభాపతిని కోరానని చెప్పారు. అధికార పార్టీ సభ్యులను ఏమీ అనలేక తనను సస్పెండ్ చేశారని ఆయన అన్నారు. తాను అనని మాటలను అన్నట్లుగా చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ శాసన సభ్యులకు మాట్లాడే అవకాశం రాకుండా సభలో వరుసగా 26 మందిని మాట్లాడించారని అన్నారు. నిన్న ముఖ్యమంత్రి వారికి క్లాస్ పీకి వెళ్లాడని, అందుకే ప్రతిపక్షం గొంతు వినపడకుండా కుట్ర చేస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగానే తనను సస్పెండ్ చేశారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ తయారు చేసిన ఉద్యమకారులమని, పదవులే తాము తృణపాయంగా వదిలేశామని, ఇలాంటి సస్పెన్షన్ తమకు లెక్క కాదని అన్నారు.దకేసీఆర్ నాయకత్వంలో రాటుదేలిన సైనికులమని అన్నారు. ఇలాంటివి గతంలో చూడని అనుభవాలేమీ కాదని అన్నారు. సభ ప్రారంభమైన నాలుగు నిమిషాలకే కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలిప్పే కార్యక్రమం ప్రారంభమైందని, ఆ భయంతోనే తనను సస్పెండ్ చేశారని ఆరోపించారు. కుట్రతో సస్పెండ్ చేశారని, ప్రజల్లో దీనిని ఎండగడతామని ఆయన అన్నారు. వీటిని న్యాయస్థానాల్లోనూ ఎదుర్కొంటామని చెప్పారు.


# సునీత రాక మరింత ఆలస్యం

- గతేడాది జూన్ 5 నుంచి అంతరిక్షంలోనే సునీత, బచ్ విల్‌మోర్
- వారిని భూమిపైకి తీసుకొచ్చేందుకు ఇప్పటి వరకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలం
- తాజాగా 'క్రూ 10' మిషన్‌తో రెడీ అయిన నాసా

**ఫాల్కన్ 9 రాకెట్ హైడ్రాలిక్ వ్యవస్థలో సమస్యతో ఆగిన ప్రయోగం**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ రాక మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. ఆమెను తీసుకొచ్చేందుకు సిద్ధమైన ఫాల్కన్ 9 రాకెట్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో 'క్రూ 10' మిషన్ ప్రయోగం నిలిచిపోయింది. హైడ్రాలిక్ సిస్టంలో సమస్య కనిపించడంతో ప్రయోగాన్ని ఆపివేసినట్టు నాసా ప్రకటించింది. సమస్యను పరిష్కరించి మరో వారం రోజుల్లో ప్రయోగం చేపడతామని పేర్కొంది.ఫాల్కన్ 9 రాకెట్ క్రూ10 మిషన్‌లో నలుగురు వ్యోమగాములు అంతరిక్ష కేంద్రం చేరుకుంటారు. వీరు అక్కడ ఉండి, అక్కడ చిక్కుకుపోయిన సునీత, బచ్ విల్‌మోర్‌లను భూమిపైకి పంపుతారు. నిజానికి క్రూ 10 అంతరిక్ష నౌక నిన్ననే అంతరిక్ష కేంద్రంతో అనుసంధానం కావాల్సి ఉంది. 19న వారు భూమిపైకి రావాల్సి ఉంది. అయితే, తాజాగా సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారి రాక మరిన్ని రోజులు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. కాగా, వారం రోజుల ప్రయోగాల నిమిత్తం సునీత, విల్‌మోర్ గతేడాది జూన్ 5న 'స్టార్ లైనర్'లో అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. అప్పటి నుంచి వారు అక్కడే ఉంటున్నారు. వారిని భూమ్మీదకి తీసుకొచ్చేందుకు ఇప్పటి వరకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా 'క్రూ 10' అంతరిక్ష నౌకను సిద్ధం చేశారు.

# స్పీకర్‌ను బెదిరించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడారు: శ్రీధర్ బాబు



**హైదరాబాద్:** గవర్నర్ ప్రసంగానికి సంబంధం లేనివి మాట్లాడితేనే మా సభ్యులు స్పందించారని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. స్పీకర్ ను బెదిరించేలా మాట్లాడిన వ్యాఖ్యలు ప్రజలంతా చూస్తున్నారని అన్నారు. జగదీష్ రెడ్డికి శ్రీధర్ బాబు రీకౌంటర్ ఇచ్చారు. జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. పదేళ్లలో వాళ్లేం చేశారు%ో% ఏడాదిలో తామేం చేశామో.. చెప్పేప్రయత్నం చేశామని తెలియజేశారు. 14 నెలల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏం చేయలేదో ప్రజలకు చెప్పామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# డంపింగ్ యార్డ్ ఎత్తివేసి దిశగా అడుగులు వేయాలి....

**సత్యమేవ జయతే – గుమ్మడిదల** గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేస్తున్నటువంటి డంపింగ్ యార్డ్ ను తొలగించాలని గురువారం నాటికి 37 రోజులుగా నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారులు ఒక్కరు కూడా స్పందించడం లేదని నల్లవల్లి కొత్తపల్లి గుమ్మడిదల గ్రామాల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల మనోభావాలను దెబ్బతీయకుండా రైతుల చేతులు మట్టిలో కి వెళ్తేనే మన కడుపునింపుకోవడానికి ఐదువెళ్ళు నోట్లోకి వెళ్తాయని అన్నారు గ్రామీణ ప్రాంతాల నుండి మంచి ఆరోగ్యవంతమైనటువంటి పంటలు పండించి హైదరాబాదుకు తరలిస్తుండగా మా ప్రాంతానికి కంపుయాడును తీసుకురావడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు చేసిన పాపానికి గుమ్మడిదల మండల వాసులు బలవుతున్నామని అయినప్పటికీ ప్రస్తుతం పాలకులు వాళ్లకు గుణపాఠం చెప్పేలా డంపింగ్ యార్డ్ను ఎత్తివేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు మహిళలు వృద్ధులు యువకులు పెద్దలు ఎలాంటి పనులు చేసుకోకుండా కేవలం డంపింగ్ యార్డ్ ఎత్తివేయడానికి కోసం పోరాటాలు చేయడంతో పాటు ఉన్నత న్యాయస్థానానికి మండల జేఏసీ ఆధ్వర్యంలో వెళ్లనున్నట్లు గ్రామ



రైతులు ప్రజలు తెలిపారు ఎట్టకేలకు డంపింగ్ యార్డ్ ఎత్తివేసే వరకు పోరాటం ఆగదని ఎంతమంది పోలీసు బలగాలను పెట్టుకున్నప్పటికీ చిట్టచివరకు డంపింగ్ యార్డ్ను ఎత్తివేస్తున్నామని మాట వినయం వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు

## పేద విద్యార్థులకు బుక్స్ డొనేట్ చేసిన బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు ఆవునూరి కుమారస్వామి

### పేద విద్యార్థులకు ఉచితంగా ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ అందాలి వనం మహేందర్ ఐఐటి ఎక్స్పర్ట్



వరంగల్, మార్చి 13 (సత్యమేవ జయతే)తొలి తెలుగు రామాయణ కర్త అయిన మెల్లమాంబ జయంతి సంధ్బంగా కుమ్మరి కుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు ఆవునూరి కుమారస్వామి బయికాడి పేద విద్యార్థులకు ఐఐటి జేఈఈ మెయిన్స్ మరియు అడ్వాన్స్ ఎక్సమ్ కి ప్రిపేర్ అవుతున్న స్టూడెంట్స్ కి ఐఐటి బుక్స్ డొనేట్ చేశారు విద్యార్థుల అందరికి క్వాలిటీ అండ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ అందాలనే దృఢ సంకల్పంతో వనం మహేందర్ ఎక్స్పర్ట్ ఐఐటి గత రెండు నెలలుగా తన ఇంటినే విధ్యాలయంగా మార్చి ప్రభుత్వ కాలేజీలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా ఐఐటి జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ ఎన్ఈఈటి ఫిజిక్స్ కెమిస్ట్రీ ఇస్తున్నారు ఇందులో భాగంగా విద్యార్థులకు అందరికి విద్యను అందించేందుకు కృషి చేయాలనే సంకల్పంతో తన వంతుగా ఐఐటి జేఈఈ బుక్స్ డొనేట్ చేసి విధ్యార్థులందరిని పట్టుదలతో బాగా చదివి మన దేశానికి సమాజానికి మీ వంతు కృషి చేయాలని అభినందించారు ఇందుకు గాను మహేందర్ కుమారస్వామి అన్నకి కృతజ్ఞతలు తెలిపారు పేద విద్యార్థులకు ఐఐటి జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ ఎంసెట్ ఎం ఈ ఈ టి ఫిజిక్స్ కెమిస్ట్రీ ఎక్స్పర్ట్ వనం మహేందర్ పేద విద్యార్థులకు బుక్స్ డొనేట్ చేసే దాతలు ఎవరైనా ఉంటే నాకు ఫోన్ 6301040543 చేయగలరు అంటూ తెలిపారు

## స్వయం పరిపాలన దినోత్సవం



సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని లింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు దుర్గయ్య, ప్రదీప్ కుమార్, శ్రీవర్ధన్ యాదవ్, సతీశ్వర్ రావు,సోనీ బాయ్, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము చదువుకున్న తరగతి గదిలోనే పాఠాలు బోధించడం ఎంతో సంతోషకరంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### హెూలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి.




**సత్యమేవ జయతే –సంగారెడ్డి**మద్యం సేవించి వాహనాలు నడపరాదు, బైకులపై పెద్ద శబ్దాలు చేస్తూ గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో ప్రాజెక్టులలో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి.రంగుల హెూలీ మీ జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు హెూలీ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలు హెూలీ పండగను సంప్రదాయ పద్ధతుల్లో ప్రకృతిలో లభించే, చర్మానికి, పర్యావరణానికి హాని కలిగించని న్యాచురల్ కలర్స్ ను వినియోగించి, ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం, బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగు నీళ్లు చల్లకూడం వంటివి చేయకూడదు అన్నారు. బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల కార్యకలాపాలను తరుచూ గమనిస్తూ వారికి సరైన మార్గాలను నిర్దేశించాలన్నారు. యువత వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రేష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటివి మానుకోవాలని సూచించారు. హెూలీ పండగ సందర్భంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రదేశాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ గారు వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో 100 డయల్ చేయాలని సూచించారు. ఈ హెూలీ మీ జీవితాలలో రంగులు నింపాలని కోరుకుంటూ సిబ్బందికి, సంగారెడ్డి జిల్లా ప్రజలకు హెూలీ పండగ శుభాకాంశాలు తెలియజేశారు.

### మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



సత్యమేవజయతేబినారాయణఖేడ్పెద్ద శంకరంపేట్ పట్టణంలోని బలరాం సంగమేశ్వర్ మృతి చెందడంతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు అలాగే కమలాపురం గ్రామంలో మూసాపేట పెంటయ్య మరణించగా వారికి నివాళు లర్పించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆయనతోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు సిద్ధ మాణిక్య రెడ్డి, భూత్కూరి సుభాష్, మాజీ కోఆప్షన్ యాదుల్ల, నీలకంటి విట్టల్ ,రాములు,భూపతి పాండు,నారాయణ, తుకారం,చిమ్మ రాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రద్ధగా చదువు కుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది






### - - కొండాపూర్ మండలంలో సుడిగాలి పర్యటన చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు - సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహము, కేజీవిబి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సత్యమేవ జయతే– కొండాపూర్:కొండాపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం విస్తృతంగా పర్యటించారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహమును, కేజీబీవీ బాలికల పాఠశాలను, ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. కస్తూరిబా బాలికల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. అభ్యాస దీపికలో ఉన్న ముఖ్యమైన ప్రశ్నలను నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను చేతిరాతతో రాస్తూ చదువుకోవాలని విద్యార్థులకు తెలిపారు. కస్తూరిబా పాఠశాల విద్యార్థులతో చదువు, యోగా, మెడిటేషన్, కృత్రిమ మేధా (ఏఐ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెంట్ ) పై పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు చక్కగా సమాధానాలు చెప్పడంతో విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కిషన్ షెడ్ ను, స్టోర్ రూమ్ ను, పరిశీలించారు. ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని వసతి గృహ సంక్షేమ అధికారికి కలెక్టర్ సూచించారు. వసతి గృహంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినట్టు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.. 10వ తరగతి పరీక్షలు సమయం దగ్గర పడుతున్నదని విద్యార్థులు కష్టపడి చదవాలని విద్యాశాఖ తరపున అందజేసిన స్టడీ మెటీరియల్ చదవాలని సూచించారు. చదువు కుంటేనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని మంచి భవిష్యత్తు కోసం విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని కిచెన్ షెడ్డును స్టోర్ రూమ్ను డైనింగ్ హాల్ను కలెక్టర్ పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్ చలపతి రావు, ఏఈ మాధవ రెడ్డి, కొండాపూర్ ఎంపీడీవో శ్రీనివాస్, కొండాపూర్ తహసిల్దార్ అనిత మండల విద్యాధికారి దశరథ్,ఉప తహసిల్దార్ ప్రదీప్, ఆర్ ఐ మహాదేవ్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీ సమావేశాలలో పిచ్చికుక్కల నుంచి ప్రజలను కాపాడడానికి స్పెషల్ జీవోను ప్రవేశపెట్టాలి

### జి రాజేందర్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..గురువారం టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ రాజేందర్ గౌడ్ వికారాబాద్ నియోజకవర్గం లోని గిరి గెట్ పల్లి గ్రామంలో నిన్న ఒకేరోజు ఆరు మంది బాలులు కుక్క కాటుకు గురైనందున ఆ గ్రామానికి వెళ్లి వారిని వారిని నాయకులు టైగర్ అనంతయ్య రామచందర్ భరత్ శ్రీనివాస్ రెడ్డి దతు గౌడ్ ఆధ్వర్యంలో కలిసి పరామర్శించడం జరిగింది.

ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వము జిల్లా కలెక్టర్ వెంటనే ఈ కుక్కకాటుకు గురైన వ్యక్తులను ఆదుకోవాలని అదేవిధంగా ప్రజలను కుక్కల నుంచి రక్షించడానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇప్పటివరకు జిల్లాలో కుక్కకాటుకు గురైన బాధితుల లిస్టును ప్రభుత్వం వెంటనే మీడియా ద్వారా రిలీజ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా




వైద్య అధికారులను జిల్లాలోని అన్ని మండల పిహెచ్సి లలో కుక్కకాటు సంబంధించిన మందులను ఏర్పాటు చేయలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు అనంతయ్య



శ్రీనివాస్ రెడ్డి రామచంద్ర భరత్ దత్తు గౌడ్ సత్యనారాయణ రాము మధు వెంకటేశం సురేందర్ రెడ్డి నరసింహ నరసింహులు తదితరులు పాల్గొన్నారు

### శాసనసభ స్పీకర్ ను గౌరవించడం నేర్చుకోండి..... నాగారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల శ్రీనివాస్,....



.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..శాసనసభలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిగౌరవించడం నేర్చుకోవాలి నాగారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీనివాస్ పేర్కొన్నారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలు పాలించిన బి ఆర్ఎస్ నాయకులు ఫ్యాషన్ సభ స్పీకర్ ను గౌరవించడం నేర్చుకో లేదంటే సమాజానికి సిగ్గుచేటని ఆయన ఆవేదన చేశారు పది సంవత్సరాలపాటు మంత్రిగా ఉన్న జగదీష్ రెడ్డి ఆయనకు మతి భ్రమించిందని ఆయన అన్నారుఅసెంబ్లీలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని ఏకవచనంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి లేని పక్షంలో జగదీశ్వర్ రెడ్డిని బయట తిరగనియం పది సంవత్సరాల మంత్రిగా పనిచేసిన జగదీశ్వర్ రెడ్డికి అసెంబ్లీలో మాట్లాడే పద్ధతి తెలువని మూరుడు మర్యాదగా క్షమాపణ చెప్పని పరిస్థితుల్లో బయట బయట తిరగనియ్యమని హెచ్చరిస్తూ మర్యాదగా క్షేమంగా చెప్పాలి వీరి వీర్రవీరుడుతనానికి జనాలు బుద్ధి చెప్పినా తెలివి రాలేదు ఈరోజు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక మతిభ్రమించి మాట్లాడుతున్నారు నోరు అదుపులో ఉంచుకొని ఉండాల్సిందిగా ఆయన సూచించారు.

### సిసి రోడ్డు వేసినందుకు ధన్యవాదాలు తెలిపిన జై శ్రీరామ్ నగర్ బస్తీ వాసులు



కుత్బుల్లాపూర్, మార్చ్ 13, సత్యమేవ జయతే ప్రతినిధి:-కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలని బస్టాండ్ చౌరస్తా నుండి దయానందనగర్ వెళ్లే మార్గంలో నూతనంగా సిసి రోడ్డు వేసినందుకు ఎమ్మెల్యే కె.పి వివేకానందకు, స్థానిక కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డికి, సంబంధిత అధికారులకు బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ గత 4 సంవత్సరాల నుండి ఈ రోడ్డు వేయడానికి కొంతమంది అడ్డంకులు సృష్టించారని, ఎట్టకేలకు నాయకుల చొరవతో అధికారుల సహకారంతో సిసి రోడ్డును ఏర్పాటు చేసుకోవడం జరిగిందని జైశ్రీరామ్ నగర్, దయానందనగర్, పాండుబస్తీ, సంతోష్ నగర్, రావుల స్వామి నగర్ తదితర బస్తీ వాసులు హర్షం వ్యక్తంచేశారు. రోడ్డు ఏర్పాటు విషయంలో స్థానికులందరూ ఐకమత్యంగా ఉండి సీసీ రోడ్డును ఏవిధంగానైతే సాధించుకున్నామో... అదేవిధంగా అందరూ ఐకమత్యంగా ఉంటూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య ను కూడా పరిష్కరించుకోవాలని బస్తీ నాయకులు ఆశాభావం వ్యక్తంచేశారు.

# కల్వకుంట్ల కవిత అక్క గారికి జన్మదిన శుభాకాంక్షలు

సత్యమేవ జయతే – మునుగోడు మునుగోడు : తెలంగాణ మట్టి మనుషుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటిన మనసున్న మహా నాయకురాలు మన కవితక్క

తెలంగాణ ఉద్యమం నీళ్ళు నిధులు నియామకాలపై నడుస్తుంటే దానికి భాష, యాస, అస్తిత్వాన్ని జతకలిపి జాగో అన్నది మన కవితక్క

తెలంగాణ జాగృతితో జన జాగృతికి నడుంకట్టి ఖండాంతర వ్యాప్తి చెంది లక్షల సుశిక్షిత సైన్యానికి సేనాని అయిన మన వీరనారి కవితక్క

తెలంగాణ భౌగోళిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలలో సరిలేరు నీకెవ్వరు అనే నానుడికి పార్లమెంటు సాక్షిగా రూపమిచ్చిన నాయకురాలు మన కవితక్క

తెలంగాణ సబ్బండ కులాల సమస్యలకు శాసనమండలిలో గొంతైతుంది మన కవితక్క

తెలంగాణ ప్రశ్నించే గొంతును అణచివేయాలని ఆరాటపడ్డ చిల్లర మూకల చిటపటలను చిదిమేసి ఎగిసిన కెరటమైంది మన కవితక్క


తెలంగాణ బహుజన, బీసీ వర్గాల పక్షాన పోరాటానికి కంకణబద్ధురాలై కదులుతున్న కవితక్కతో

నిలబడదాం – కలబడుదాం – తలబడుదాంఅక్క అందుకో మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.అందోజు శంకరా చారి బిఆర్యస్ నాయకులు మునుగోడు నియోజకవర్గం



# ఘనంగా జాగృతి వ్యవస్థపాక అధ్యక్షురాలు డాటర్ అఫ్ ఫైటర్ ఎమ్మెల్సి కవిత జన్మదిన వేడుకలు

సత్యమేవ జయతే – సిర్పూర్ కాగజ్నగర్ సిర్పూర్ కాగజ్నగర్ : స్థానిక పాలకవీడు మండలం జానపహాడ్ దర్గా నందు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సి కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ బిఆర్ యస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్ ఆధ్వర్యంలో దర్గా నందు పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ తండ్రి పేరు చెప్పి రాజకీయాల్లోకి రాలేదు తండ్రి బాటలో పయనించి రాజకీయాల్లోకి వచ్చింది బతుకమ్మతో తెలంగాణ సంప్రదాయాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పింది ప్రత్యర్థుల కుట్రలను చిత్తు చేస్తూ దొంగ కేసులకు తలొగ్గేది లేదు అని ధైర్యంగా చాటి చెప్పి ప్రజలకై తన జీవితాన్ని అంకితం చేసినడాటర్ అఫ్ ఫైటర్ కల్వకుంట్ల కవితక్క ఆ జానపహాడ్ సైదన్న ఆశీస్సుల తో ఇంకొన్నో జన్మదినాలు చేసుకోవాలి అని మాట్లాడారు ఈ కార్యక్రమం లో హరిత సేన ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఇంచార్జి ఇంజమూరి రాజేష్, పాలకవీడు మహిళా అధ్యక్షురాలు మమత, అంజి యాదవ్, గుర్రాల శ్రీకాంత్, ముస్తాక్, శ్రీను నాయక్, రాజశేఖర్ నాగుల్ మీరా, మేష్ నాయక్, షేక్ బాబు శూన్యంపహాడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్ నాయక్, జన్పహాడ్ దర్గా గ్రామ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, రమేష్ నాయక్, రవి నాయక్ సాయి చరణ్ , సైదులు, కిషోర్, తవ్రియ వెంకటేశ్వర్లు వి. కిరణ్ టోనీ జోసెఫ్ పాల్గొన్నారు.



# పోరాట యోధున్ని ఎదుర్కోలేక.. స్ట్రెచర్ మీద తచ్చాడుతున్నది నువ్వు.. సీఎం రేవంత్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్


సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : రవీంద్ర భారతి వేదికగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. స్ట్రెచర్ మీద ఉన్నది కేసీఆర్ కాదు, నువ్వు.. అవును ముమ్మాటికీ 'నువ్వే' అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ఆర్ఎస్పీ అన్నారు.తన వినూత్న ఆలోచనాయుధాలతో తెలంగాణ సమాజానికి విముక్తి కల్పించి, మరో ప్రపంచం వైపు పరుగులు పెట్టించిన ఆ పోరాట యోధున్ని ఎదుర్కోలేక, కేవలం శాపనార్థాలు అనే స్ట్రెచర్ మీద తెలంగాణ లో తచ్చాడుతున్నది నువ్వు అని రేవంత్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. ప్రజలు ఇచ్చిన అరుదైన అవకాశాన్ని వారికోసం వినియోగించే ఇంగింత జ్ఞానం కూడా లేని అజ్ఞానివి నువ్వు. నీ లాంటి వారిని ఉంచాల్సింది సచివాలయం, శాసనసభల్లో కాదు, సైకోలుగా మారిన మనుషులను మార్చే మానసిక చికిత్సాలయాల్లో. కేసీఆర్‌కు మీకు పోలికే లేదు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.ఏదేమైనప్పటికీ.. నీ లాగా మార్చురీల భాష మాట్లాడే సంస్కృతి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదు. కేసీఆర్ కూడా వాటిని ఎంకరేజ్ చేయరని నాకు మెల్లమెల్లగా అర్థమైతున్నది. నేను స్వయంగా చూసిన ఒక విషయం మీకు చెబుతా%ో%వినండి. కేసీఆర్ అధ్యక్షతన జరిగిన చాలా పార్టీ సమావేశాల్లో పాల్గొనే అవకాశం నాకు వచ్చింది. ఏ రోజు కూడా ఆయన మీ పేరు ఎత్తి, మీ ప్రస్తావన కూడా తేలేదు. వారి ప్రసంగాలన్నీ ఆద్యంతం తెలంగాణ ప్రజల అమాయకత్వం, ఆవేదన, వారి భవిష్యత్తు, ఇంకా అసంపూర్తిగా ఉన్న ఎన్నో కలలు, బీజేపీ–కాంగ్రెస్ విధానాల వల్ల తెలంగాణ ప్రజలకు అన్ని రంగాల్లో జరుగుతున్న నష్టం, బీఆర్ఎస్ పార్టీ పాటించాల్సిన వ్యూహం, ప్రజలకోసం చేయాల్సిన పోరాటం



చుట్టే తిరిగేవి అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.కొంత మంది పార్టీ సీనియర్ సభ్యులు రాష్ట్రం అసమర్థుల చేతుల్లో పడ్డది అని అన్నపుడు, కేసీఆర్ వారిని వారించి "అలా మాట్లాడటం సరి కాదు, ప్రజాస్వామ్యం లో రేవంత్ రెడ్డితో సహా ఎవరికైనా ముఖ్యమంత్రి అయ్యే హక్కుంది, ప్రజల తీర్పును హుందాగా గౌరవించాలి, నిరంతరం వాళ్లను ఎడ్యుకేట్ చేయడమే మనం చేయాల్సిన పని" అని వారు చెప్పడం చూసి నేను ఆశ్చర్యపోయాను. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. రోజూ మీరు మీ యాంటీరూంలోకి ఒంటరిగా వెళ్లి అద్దం ముందు నిలబడి గట్టిగా మీ ప్రతిబింబంతో మీ సిగ్నేచర్ మార్చురీ భాష మాట్లాడండి. మీ ప్రతిబింబం నిజంగా నిజాయితీగా ఒప్పుకుంటే అదే భాష ముందు మీ కుటుంబంలో వాడండి.. మారండి లేదా ఆసుపత్రిలో చేరండి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

# ఇంట్లో ఇల్లాలు.. బయట ప్రియురాలు

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : బంగారంలాంటి భార్య, రత్నాల్లాంటి బిడ్డలుండగా అతని మనస్సు మరో యువతిపై మళ్లింది. తనకింకా పెళ్లి కాలేదని ఓ యువతికి దగ్గరై మాయమాటలతో ఆమెని లోబర్చుకున్నాడు. శారీరకంగా యువతిని వాడేసుకుని మోజు తీరాక తనకు పెళ్లై ఇద్దరు పిల్లలు ఉన్నారనే నిజం బయటపెట్టాడు. పెండ్లి అంటూ చేసుకుంటే అది నీతోనే.. నిన్ను విడిచి ఉండలేనని ప్రియురాలు తన ప్రియుడితో చెప్పింది. తనను మర్చిపోవాలని ప్రియుడు చెప్పాడు. అది తన వల్లకాదని చెప్పిన ప్రియురాలిపై దాడి చేశాడు ఆ ప్రియుడు. మనసిచ్చిన పాపానికి అతని భార్యతో సహా అందరిచే శాపనార్థాలతో పాటు.. దెబ్బలు తినాల్సి వచ్చింది ప్రేమించిన పాపానికి ఆ యువతి. ఒంటికైన గాయాలు కొంత కాలానికి మానుతాయ్ గాని.. తన మనసుని ప్రియుడు గాయపర్చాడని.. తనను మోసం చేసిన ప్రియుడిపై మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది ఆ యువతి. పోలీసుల కథనం ప్రకారం బాపునగర్‌లో నివాసముండే శ్యామ్ లాల్ (30) బోటిక్ షాపు నిర్వహిస్తుంటాడు. మధురానగర్‌లో మూడు నెలల క్రితం అద్దె ఇల్లు వెతికే క్రమంలో అతనికి ఓ యువతితో పరిచయమేర్పడింది. శ్యామ్ లాల్‌కు పెళ్లై ఇద్దరు పిల్లలు ఉన్న విషయాన్ని దాచిపెట్టి.. తనకు పెళ్లి కాలేదని ఆమెతో అబద్ధం చెప్పాడు. రెండు నెలల్లోనే వారి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. ప్రేమించానని.. పెండ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెతో శారీరకంగా సంబంధాన్ని కొనసాగించాడు. పెండ్లి విషయమై ప్రియుడ్ని పట్టుకుని గట్టిగా నిలదీసేసరికి.. అతను కోపంతో విదుల్చుకుని ఆమెని కొట్టి వెళ్ళిపోయాడు. కొన్నాళ్ల తర్వాత అతని



భార్యకు ఆమెకు ఫోన్ చేసింది. నా భర్త ఇంటికి రావడం లేదని.. అతను ఎక్కడికైనా వెళ్తే నిన్ను వదలనంటూ అతని భార్య ఫోన్ చేసి యువతిని బెదిరింపులకు గురిచేసింది. ప్రేమించి పెండ్లి చేసుకుంటానని మోసం చేసిన ప్రియుడితోనే తనకు పెండ్లి జరిపించాలని పోలీసుల్ని యువతి వేడుకుంటుంది. శ్యామ్ లాల్‌తో పెండ్లి జరగకపోతే తనకు ఇక చావే గతి అని కన్నీటి పర్యంతమైంది. బాధిత యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు బుధవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


# భార్యలు తాగుతున్నారని పోలీస్ స్టేషన్లో భర్తల ఫిర్యాదు!



**సత్యమేవ జయతే/ హైదరాబాద్** మా ఇంటాయన తాగు బోతు అయిపోయాడు.. సంసారం నాశనమైపోతుం దని అడవాళ్లు ఆవేదన వ్యక్తం చేయడం సహజం. కానీ, ఇక్కడ మాత్రం మా ఆడాళు తాగుబోతులైపో యారని, తమ కష్టాన్ని తాగుడుకే దారపోస్తున్నా రని,పురుష మా లోకం లబోదిబోమంటున్నారు. మద్యానికి బానిసలైన మా పెళ్లాలు తాము కూలి పనులు చేసిన సంపాదిస్తున్నదంతా సారాకు తగలే స్తున్నారని, మీరే తమను, తమ కుటుంబాలను ఆదుకోవాలని భర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విస్మయానికి గురిచేసే ఈ సంఘటన ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో వెలుగుచూసింది.బొరిగుమ్మ సమితిలోని పూజారిపుట్ పంచాయతీ కొండగూడ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు.. తమ భార్యలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొందరు యువకులు గత నాలుగేళ్లుగా నాటు సారా తయారుచేస్తూ విక్రయిస్తు న్నారని తెలిపారు. ఊళ్లో మగాళ్లంతా కూలిపనులు చేస్తూ డబ్బులు సంపాది స్తుంటే.. అడవాళ్లు తమ కష్టాన్ని మద్యానికి ధారబోసేస్తున్నారని వాపోయారు.

దీంతో కుటుంబాలు చిన్నాభిన్నమై.. తమ పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని వారికి ఏడుపు ఒక్కటే తక్కువయ్యింది. సారా తయారీ స్థావరాలపై దాడులు చేయాలని వారు కోరారు. బుధవారం పోలీ సులు, ఆబ్కారీ అధికారుల దృష్టికి సమస్యను తీసు కెళ్లిన బాధితులు.. సారాను అడ్డుకోవాలని కోరారు.

# డంపి యాడికి వ్యతిరేకంగా నర్సాపూర్ నిర్వహిస్తున్న డంపియాడ్ హటావో! నర్సాపూర్ బచావో!!



**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్** ప్రజా అభిప్రాయం స్వీకరించకుండా ఏదో తూతూ మంత్రంగా దొంగ సర్వేను నిర్వహించి దొంగ జీవో తీసుకొచ్చి దొంగతనాన నిర్మిస్తున్నటువంటి డంపింగ్ యార్డ్ ని వెంటనే నిలిపివేయాలి నర్సాపూర్ ప్రజల యొక్క ప్రాణాలను కాపాడాలని కోరుతున్నాం భావితరాల భవిష్యత్తును కాపాడుకుందాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ గారు,%జీూజ% సుబ్రహ్మణ్యం గారు, బిజెపి నాయకులు రమేష్ గౌడ్ గారు, నారాయణ రెడ్డి గారు, దిగంబర గారు గుండం శంకర్ గారు, శేఖర్ గుప్తా, రాజుగారు, బాదే బాలరాజ్, శ్రీకాంత్, ఉదయ్ గౌడ్ సంగమేశ్వర్, గిరి గారు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీలో దుమారం.. స్పీకర్ అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలి. వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షుడు బక్క యాదగిరి..



. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ నియోజకవర్గం శాసనసభ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలి అని వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బక్క యాదగిరి అన్నారు.ఆయన మాట్లాడు తూ సమాన మైన హక్కులు స్పీకర్ ఇస్తున్నారని వారు అన్నారు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పీకర్ కు వేంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు .

# ఎమ్మెల్యే సహకారంతో దీర్ఘకాలిక మురికి కాల్వల నిర్మాణం పనులను పరిష్కరించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లోనీ బైపాస్ రోడ్డు సమీపంలో పలు కాలనీల్లో గత కొన్ని సంవత్సరాలు గా మురికి కాలువలు లేకపోవడంతో ఆయా కాలనీవాసులు ఇబ్బందులకు గురయ్యారు ఈ విషయమై ఆయా కాలనీవాసులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి దృష్టికి తీసుకురావడంతో, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ , దాదాపు 20 సంవత్సరాలుగా మురికి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులకు నోచుకోకపోవడంతో, తక్షణమే స్పందించి మురికి కాల్వల నిర్మాణ పనులను ప్రారంభించారు.లి ఈ సందర్భంగా దారం శంకర్ సేట్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో ప్రజల ప్రధాన అవసరాలైన మురికి కాలువలు సిసి రోడ్లు, తాగునీటి సదుపాయాలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఈ అభివృద్ధి కార్యక్రమాలు చకచకా కొనసాగించడంతో ఆయా కాలనీవాసులు అశోక్ గౌడ్,అనిల్ పాటిల్ ,నర్సింలు,నర్సప్ప వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## దేశ వ్యాప్తంగా 5G సర్వీసు




సత్యమేవజయతేబితెలంగాణాభారతదేశంలో ప్రస్తుతం దేశనలుమూలల 5G% సర్వీసు లభిస్తోందని కేంద్రం తెలిపింది. దేశవ్యాప్తంగా ఉన్న 776 జిల్లాల్లో 773 జిల్లాలకు ఈ సర్వీసు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించింది. టెల్ కమ్ సంస్థలు ఇచ్చిన సమాచారం మేరకు అన్ని రాష్ట్రాల్లో 4.69 లక్షల 5G మొబైల్ టవర్స్ ఏర్పాటు అయినట్లు పేర్కొన్నది. భారతదేశంలో టెల్ కమ్ రంగం అభివృద్ధి చెందుతోందనడంలో ఇది నిదర్శనం అని తెలిపింది.

## గాంధీ ఆస్పత్రిలో ఆరో అంతస్తులో ఆగిపోయిన లిఫ్టు.. భయాందోళనకు గురైన రోగులు

సత్యమేవ జయతే - సికింద్రాబాద్ సికింద్రాబాద్ : హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో ఘోరం జరిగింది. గురువారం మధ్యాహ్నం ఆస్పత్రిలోని ఆరో అంతస్తులో లిఫ్ట్ ఆగిపోయింది. దీంతో లిఫ్టులో ఉన్న 15 మంది రోగులు, వారి అటెండర్లు తీవ్ర భయాందోళనకు గురై గట్టిగా కేకలు వేశారు. అప్రమత్తమైన ఆస్పత్రి సిబ్బంది అక్కడికి చేరుకుని.. లిఫ్ట్‌ను తెరిచేందుకు ప్రయత్నించారు. లిఫ్ట్ వైర్లను సరిచేయడంతో అది ఐదో అంతస్తులో వచ్చి ఆగింది. అనంతరం లిఫ్ట్ డోర్ తెరిచి రోగులను, అటెండర్లను బయటకు తీసుకొచ్చారు. 15 మంది సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. 30 నిమిషాల పాటు లిఫ్టులో ఉండిపోయే సరికి కొందరికి ఊపిరాడలేదు. ఈ సంఘటనపై అధికారులను వివరణ కోరగా పరిమితికి మించి ఓవర్ లోడ్‌తో వెళ్లడం వల్ల లిఫ్టు ఆగిందని, వెంటనే తమ సిబ్బంది అక్కడ చేరుకొని డోర్ ఓపెన్ చేయడం జరిగిందని అన్నారు. డాక్టర్లు, సిబ్బంది వెళ్లే లిఫ్ట్‌లో ఆపరేటర్లు ఉన్నారని, రోగులు, సాధారణ ప్రజలను తరలించే లిఫ్ట్‌లలో ఆపరేటర్‌లను ఎందుకు నియమించలేదని రోగి సహాయకులు ప్రశ్నించారు.




## ఆధార్, మొబైల్ నంబర్లతో ఓటరు కార్డులకు లింక్ అవ్వాలి ఈసీఐ




సత్యమేవజయతేతెలంగాణఓటర్ ఐడీ కార్డుల్ని ఆయా ఓటర్ల ఆధార్, మొబైల్ నెంబర్లతో అనుసంధానించాలని ఈసీ అన్ని రాష్ట్రాల సీఈఓలను ఆదేశించింది. దీంతో పాటు జనన, మరణాల వివరాల ఆధారంగా ఓటర్ లిస్టును ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తుండాలని ఆదేశించినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఓటరు నమోదుకు ఆధార్ లింక్ కంపల్సరీ కాదని 2022లో సుప్రీం కోర్టు తీర్పునివ్వగా ఈసీఐ తాజా ఆదేశాలు అందుకుభిన్నంగా ఉండటం గమనార్హం

## రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి : నాగారం ప్రశాంత్

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో చేర్చినట్లుగా నిధులను కేటాయించాలని న ా చి ం చ ా ం ౦ . ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలోని న్యూ సెమినార్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రశాంత్ మాట్లాడుతూ గడిచిన 15 నెలలుగా విద్యా రంగానికి నిధులు లేకపోవడంతో నాసిరకం భోజనాల వలన గురుకులాల్లో చదువుతున్న 58 మంది విద్యార్థులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులని ఎవరెస్టు శిఖరం ఎక్కిస్తే, రేవంత్ రెడ్డి




పాలనలో విద్యార్థులను పాడెలు ఎక్కిస్తున్నారని దుయ్యబట్టారు. గురుకులాల్లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ. 50 లక్షల నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగు లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ. ఎనిమిది వేల కోట్లు తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ. వెయ్యి కోట్లు, రాష్ట్రంలోని ఇతర యూనివర్సిటీలకు అదనంగా రూ. వంద కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. విద్యా రంగానికి పొరుగు రాష్ట్రాలైన బీహార్లో 21.4 శాతం నిధులు, ఢిల్లీలో 21.57 శాతం నిధులు కేటాయిస్తే, తెలంగాణలో మాత్రం కేవలం 7.3 శాతం నిధులు కేటాయించడం సరికాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి తిరిగేందుకే సరిపోతుందని, ఆయన ఢిల్లీలోనే ఉండడం మంచిదని అభిప్రాయపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా లేక ఢిల్లీకి దాసుడా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## సంతోషకర వాతావరణంలో హొళి పండగ జరుపుకోవాలి పెన్ పహాడ్ ఎస్సై గోపికృష్ణ




సత్యమే జయతే - సూర్యాపేట సూర్యాపేట : హెూలీ పండుగ సందర్భంగా పెన్ పహాడ్ ఎస్సై గోపికృష్ణ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దని,సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఆయన తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలని, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దని కోరారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని, ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లోద్దని సూచించారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## ఆశా వర్కర్‌పై అత్యాచారం.. దుండగుడిని కఠినంగా శిక్షించాలని ధర్నా

సత్యమేవ జయతే - మేడ్చల్ మల్కాజ్గిరి మేడ్చల్ మల్కాజ్గిరి : ఆశా వర్కర్‌పై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆశా వర్కర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మల్కాజ్‌గిరి చౌరస్తాలో బాధిత ఆశా వర్కర్ అయిన దళిత మహిళకు న్యాయం చేయాలని మల్కాజ్‌గిరి మండల కమిటీ ఆశా వర్కర్స్ యూనియన్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ.. తరచూ ఇటువంటి ఘటనలు జరుగుతుండడంతో భయాందోళనకు గురి అవుతున్నామని అన్నారు. అత్యాచారాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కీచకులను వదిలిపెడితే



ఇలాంటి ఘటనలు పునరావృతం అయ్యే అవకాశం ఉందని, ప్రభుత్వం ఇలాంటి విషయాల్లో కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సీఐటీయూ మల్కాజ్‌గిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా, మండల నాయకులు హేమలత, వసంత, రాణి, బాలమణి, శశికళ, చంద్రకాంత, సంతోష, మాదవి, రాజ్యలక్ష్మి, నమ్రత, మీనా, అనురాధ, అర్చన, పావని, శాలిమ, పవిత్ర, సుజాత, భారతి, సురేఖ, మమత, మహిశ్వరి, సునీత, శాంతికుమారి, సుగంధ, స్వప్న, పద్మ, అలివేలు, రేణుక, సౌజన్య, మౌనిక, శిరీష, సరిత, భాగ్యలక్ష్మి, దివ్య, రోహిణి, సుగుణ, స్వాతి, స్వప్న, అనిత, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో పాము కాటుతో 1859 మంది మృతి.. అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి

సత్యమేవ జయతే - భువనేశ్వర్ భువనేశ్వర్ : ఒడిశాలో రెండేళ్లలో పాము కాటు వల్ల 1859 మంది మృతిచెందారు. 2023-24, 2024-25 సీజన్‌లో ఆ మరణాలు చోటుచేసుకున్నట్లు రెవన్యూ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ మంత్రి సురేశ్ పూజారి వెల్లడించారు. 2023-24లో పాము కాటు వల్ల 1150 మంది, ఆ తర్వాత సంవత్సరం 709 మంది మరణించినట్లు చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఎస్డీఆర్ఎఫ్ నిధుల నుంచి బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందజేస్తుందన్నారు. స్థానిక అధికారుల దర్యాప్తు, పోస్టు మార్టమ్ రిపోర్టు ఆధారంగా బాధితులకు పరిహారాన్ని ఇస్తారని చెప్పారు. కటక్ జిల్లాలో అత్యధికంగా 162 మంది పాము కాటుతో



మృతిచెందారు. గంజామ్ జిల్లాలో 155, బాలసోర్‌లో 139, కీన్జోర్‌లో 132, సుందర్‌ఘర్‌లో 102 కేసులు నమోదు అయ్యాయి. గజపతి జిల్లాలో అత్యల్పంగా కేవలం 10 పాము కాటు మృతి కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. 1150 మంది పాము కాటు మృతుల్లో.. 1022 మంది బాధితులకు నష్టపరిహారాన్ని రిలీజ్ చేసినట్లు తెలిపారు. 22 రిపోర్టులను తిరస్కరించామన్నారు. 106 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు.
ఇక 2024-25 సీజన్‌లో 709 మృతుల్లో.. 435 బాధిత కుటుంబాలకు పరిహారాన్ని ఇచ్చామన్నారు. 8 కేసులను తిరస్కరించారు. 266 కేసులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఒడిశా ప్రభుత్వం 2015 నుంచి పాము కాటు మృతులకు 4 లక్షల నష్టపరిహారాన్ని అందజేస్తున్నది. నష్టపరిహారాన్ని బాధిత కుటుంబానికి చెందిన బ్యాంక్ అకౌంట్‌కు నేరుగా ట్రాన్స్‌ఫర్ చేస్తారు.

## దళిత స్పీకర్ పై కక్ష కట్టిన బి ఆర్ ఎస్... రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీర్ రెడ్డి...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సామాజిక న్యాయాన్ని జీర్ణించుకొని కల్వకుంట్ల కుటుంబంతెలంగాణా రాష్ట్ర స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ ఆ సీట్లో కూర్చోవడం పట్ల బి ఆర్ ఏస్ కక్ష కట్టిందని పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ లో బిఆర్ఏస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మాటలు బిఆర్ఏస్ పార్టీ అహంకారానికి నిదర్శనం అని పేర్కొన్నారు. నాడు ప్రతిపక్ష నేతగా బట్టి విక్రమార్క గారు ఉంటే మా కాంగ్రెస్ ఎమ్మెల్యే లను పార్టీ పిరాయింపులకు ఆజ్యం పోసి నాడు బట్టి విక్రమార్క గారికి ప్రతిపక్ష నాయకుడు హెూదా ను తొలగించారు , సభలో కీలక పదవులైన స్పీకర్, ఉప ముఖ్యమంత్రి గా దళ్ళి తున్నారనే అహంకారంతో కేసీఆర్ సభకు రాకుండా అహంకారంతో కొనసాగుతున్నారని బిఆర్ఏస్ పార్టీ తెలంగాణా సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు...

## నమ్మి వచ్చిన బ్రిటన్ మహిళపై స్నేహితుడి అత్యాచారం..!

సత్యమేవ జయతే - ఢిల్లీ ఢిల్లీ : సోషల్ మీడియా లో పరిచయమైన స్నేహితుడి మాయమాటలు నమ్మి బ్రిటన్ కు చెందిన ఓ యువతి అతడిని కలిసేందుకు భారత్ కు వచ్చింది. కానీ స్నేహితుడి చేతిలోనే ఆమె మోసపోయింది. ఆమెను ఓ హెూటల్‌కు తీసుకెళ్లిన స్నేహితుడు అక్కడ అత్యాచారానికి పాల్పడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీ లోని మహిపాల్‌పూర్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. ఢిల్లీలోని ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న కైలాశ్‌కు బ్రిటన్‌కు చెందిన మహిళతో ఇన్‌స్టాలో పరిచయం ఏర్పడింది. అతడిని చూసేందుకు ఇటీవల ఆమె భారత్‌కు వచ్చింది. మహిపాల్‌పూర్‌లోని ఒక హెూటల్ గదిని బుక్ చేసుకుంది. ఆమెను కలిసేందుకు వచ్చిన కైలాశ్.. మహిళతో అభ్యంతరకరంగా వ్యవహరించాడు. మరో స్నేహితుడితో కలిసి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు.వారి నుంచి తప్పించుకున్న బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. తొలుత కైలాశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని, అక్కడి నుంచి తప్పించుకొని రిసెప్షన్ వద్దకు చేరుకునేందుకు లిఫ్ట్ ఎక్కిన తనను అతడి స్నేహితుడు లైంగికంగా వేధించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. భారత్‌కు వచ్చిన ఆ మహిళ తొలుత మహారాష్ట్ర, గోవాల్లో పర్యటించింది.
కైలాశ్‌ని కూడా అక్కడికి రమ్మని అడిగింది. అయితే తాను రాలేనని






చెప్పి ఆమెనే ఢిల్లీకి రావాలని కోరాడు. ఆమెతో ఇంగ్లిష్‌లో మాట్లాడేందుకు ఇబ్బందిపడిన కైలాశ్.. గూగుల్ ట్రాన్స్‌లేట్ వాడినట్లు బాధితురాలు ఫిర్యాదులో వెల్లడించింది. ప్రస్తుతం ఈ ఘటనను భారత్‌లోని బ్రిటన్ హైకమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కర్ణాటకలో కూడా ఇదే తరహా ఘటన చోటుచేసుకుంది. కర్ణాటకలోని కొప్పళ జిల్లాలో కొందరు నిందితులు విదేశీ పర్యాటకులపై దాడి చేసి, ముగ్గురిని కాల్వలోకి తోసి, ఇద్దరు మహిళలపై అత్యాచారానికి పాల్పడ్డారు. నదిలో పడిన వారిలో ఒక వ్యక్తి మృతి చెందాడు. అత్యాచారానికి గురైన వారిలో ఇజ్రాయెల్‌కు చెందిన మహిళ ఉందని పోలీసులు తెలిపారు.

## స్పీకర్ ప్రసాద్ కుమార్ కు జగదీశ్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి....



వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి కిందొడ్డి అంజయ్య...సత్యమేవ జయతె. వికారాబాద్ జిల్లా... వికారాబాద్ ఎమ్మెల్యే ప్రసాద్ కుమార్ కు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఏ సీ్స సెల్ కార్యదర్శి కిందొడ్డి అంజయ్య అన్నారు.అయన మాట్లాడుతూ తెలంగాణ లో ఉన్న దళిత వర్గానికి అవమానం పర్చే విధంగా మాట్లాడటం సారి కాదని అన్నారు.స్పీకర్ ప్రసాద్ కుమార్ మా యొక్క గుండెలో ఉన్నాడు అని అభిప్రాయపాడారు

## మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో పోలీసు భద్రతను పర్యవేక్షించిన అదనపు ఎస్పీ రాములు



సత్యమేవ జయతే- మెహబూబ్ నగర్ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించి పరీక్షా కేంద్రాలలో ఉన్న భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల ఏర్పాటు, పోలీస్ బందోబస్తు మరియు విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను సమీక్షించారు.అధికారులకు అవసరమైన సూచనలు అందిస్తూ, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి పోలీసు విభాగం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# హైబీపీని తగ్గించే ఆహారాలు ఇవి.. తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి..!

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు హై బ్లడ్ ప్రెషర్.. దీన్నే హైబీపీ లేదా హైపర్ టెన్షన్ అని కూడా అంటారు. రక్త నాళాల గోడలపై రక్తం అధిక పీడనాన్ని కలిగిస్తుంది. దీంతో హైబీపీ వస్తుంది. హైబీపీ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. అస్తవ్యస్తమైన జీవనవిధానం, ఆహారపు అలవాట్ల వల్ల చాలా మందికి బీపీ పెరుగుతోంది. అలాగే మద్యం సేవించడం, ఒత్తిడికి గురవడం కూడా హైబీపీకి కారణమవుతున్నాయి. హైబీపీని సాధారణంగా సైలెంట్ కిల్లర్‌గా వ్యవహరిస్తుంటారు. ఎందుకంటే ఈ సమస్య ఉన్నట్లు చాలా మందికి తెలియదు. దీంతో గుండె పోటు బారిన పడుతుంటారు. ప్రాణాలను కోల్పోతుంటారు. కనుక గుండె కొట్టుకోవడం ఏమైనా తేడాగా అనిపించినా, తరచూ అలసట, నీరసం వచ్చినా, ఆయాస పడుతున్నా కూడా ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే బీపీ చెక్ చేయించుకోవాలి. బీపీ సమస్య ఉన్నవారు డాక్టర్లు ఇచ్చే మందులతోపాటు పలు ఆహారాలను తీసుకుంటుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.

ఆకుకూరలు, కూరగాయలు..ఆకుపచ్చని కూరగాయలు లేదా ఆకుకూరలను తరచూ తింటుండాలి. వీటిల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ముఖ్యంగా పాలకూర, కీరదోస, క్యాబేజీ, కాలిఫ్లవర్, కొత్తిమీర, పుదీనా, మెంతి ఆకు వంటి ఆకుకూరలతోపాటు ఆకుపచ్చని కూరగాయలను తింటుంటే పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. బీపీ అధికంగా ఉన్నవారు రోజూ ఆకు కూరలను తింటుంటే త్వరగా బీపీ




అదుపులోకి వస్తుంది. ఆకుకూరలను జ్యూస్ రూపంలో తీసుకోవచ్చు. లేదా రోజూ కూరగా చేసి కూడా తినవచ్చు. లేదంటే సలాడ్స్‌లోనూ కలిపి తినవచ్చు. దీంతో బీపీ అదుపులోకి వస్తుంది.

బెర్రీలు..

బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, మల్‌బెర్రీలు, రాస్ప్ బెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో బీపీ తగ్గుతుంది. ఈ పండ్లను కూడా రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే మంచిది. అలాగే ఓట్స్‌ను తింటున్నా కూడా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఓట్స్‌లో బీటా గ్లూకాన్స్ ఉంటాయి. ఇవి గుండెను సంరక్షిస్తాయి. ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా ఓట్స్‌ను తింటే ఎంతో మేలు జరుగుతుంది. అదేవిధంగా అరటి పండ్లను కూడా తింటుండాలి. ఈ పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. రోజూ ఒక మీడియం సైజ్ ఉన్న అరటి పండును తింటుంటే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. దీంతో గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

చేపలు..

వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటున్నా కూడా బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. ముఖ్యంగా సముద్రపు చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్త సరఫరాను మెరుగు పరిచి బీపీని నియంత్రిస్తాయి. అందువల్ల చేపలను తరచూ తినాలి. అలాగే వెల్లుల్లిని కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. వెల్లుల్లిలో యాల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది బీపీని తగ్గిస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే 2 వెల్లుల్లి రెబ్బలను తింటుంటే బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. బీపీని తగ్గించడంలో బీట్ రూట్ కూడా అద్భుతంగా పనిచేస్తుంది. బీట్ రూట్‌లో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల హైబీపీ తగ్గుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. దీంతో గుండె ఆరోగ్యం కూడా సంరక్షించబడుతుంది.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని ఒక్కరోజు నిరసన దీక్షకు పిలుపు

**- గ్రేటర్ హైదరాబాద్ శివసేన పార్టీ అధ్యక్షులు రాజన్న సిరిసిల్ల - - - జిల్లా ఇన్చార్జి డాక్టర్ గణేష్ గౌటే**

గంభీరావుపేట మార్చి 13 సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని గంభీరావుపేట లింగన్నపేట మధ్యలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ త్వరగా పూర్తి చేయాలని గ్రేటర్ హైదరాబాద్ శివసేన పార్టీ అధ్యక్షులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ డాక్టర్ గణేష్ గౌటే పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఈనెల 15వ తారీఖు శనివారం రోజున బ్రిడ్జి పనులు ఆగిపోవడానికి నిరసనగా అఖిలపక్షం ఆధ్వర్యంలో ఒక్కరోజు దీక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు కావున అందరూ పాల్గొని విజయవంతం చేయాలని గణేష్ పిలుపునిచ్చాడు గణేష్ మాట్లాడుతూ సంవత్సరం గడిచిన



ఇప్పటివరకు కనీస పునాదులు కూడా వేయకపోవడం ఇట్టి పనులు ఆపివేసినందుకు నిరసనగా అఖిలపక్షం ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు సిరిసిల్ల నియోజక వర్గం లోని అన్నీ మండలాల కంటే మన గంభిరావుపేట్ మండలం వెనుక బడి ఉంది రాజకీయా నాయకులు అన్ని సమస్యల మీద నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అన్ని పనులు పెండింగ్ లోనే ఉన్నాయి గతంలో ఆర్టీసి బస్ వాగు లో కొట్టుక పోతే రాష్ట్ర ప్రజలందరూ టీవీ లో న్యూస్ పెపర్లో చూశారు ఆ రోజు అందరూ రాజకీయా నాయకులు వచ్చి బ్రిడ్జి పనులు తొందర గా పూర్తి చేయాలనీ చెప్పి వెళ్ళిపోయారు కానీ ఇంత వరకు బిర్జి పూర్తి కలేదు అధికారులు రాజకీయ నాయకులతో పాటు జిల్లా కలెక్టర్ వచ్చి బ్రిడ్జి పనులను తొందరగా పూర్తి చేయాలనీ సదర్ కాంట్రాక్టర్ కు ఎంత చెప్పినా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు మళ్ళీ రెండు నెలల కాలంలోనే వర్షకాలం మొదలవుతుంది కావున ఇట్టి బ్రిడ్జి పనులు తొందరగా ప్రారంభించి పూర్తి చేయాలని ఉద్దేశంతో మండలంలోని ప్రతి ఒక్కరు శనివారం ఉదయం 10 గంటల వరకు బ్రిడ్జి పనులు జరిగే స్థలానికి మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిస్తు మండల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని కోరారు.

## భార్యలు తాగుతున్నారని పోలీస్ స్టేషన్లో భర్తల ఫిర్యాదు!

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : మార్చి 13మా ఇంటాయన తాగు బోతు అయిపోయాడు.. సంసారం నాశనమైపోతుం దని అడవాళ్లు ఆవేదన వ్యక్తం చేయడం సహజం. కానీ, ఇక్కడ మాత్రం మా ఆడాళ్లు తాగుబోతులైపో యారని, తమ కష్టాన్ని తాగుడుకే దారపోస్తున్నా రని,పురుష మా లోకం లబోదిబోమంటున్నారు. మద్యానికి బానిసలైన మా పెళ్లాలు తాము కూలి పనులు చేసిన సంపాదిస్తు న్నదంతా సారాకు తగలే స్తున్నారని, మీరే తమను, తమ కుటుంబాలను ఆదుకోవాలని భర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విస్మయానికి గురిచేసే ఈ సంఘటన ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో వెలుగుచూసింది. బొరిగుమ్మ సమితిలోని పూజారిపుట్ పంచాయతీ కొండగూడ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు.. తమ భార్యలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొందరు యువకులు గత నాలుగేళ్లుగా నాటు సారా తయారుచేస్తూ విక్రయిస్తు న్నారని తెలిపారు. ఊళ్లో మగాళ్లంతా కూలిపనులు చేస్తూ డబ్బులు సంపాది స్తుంటే.. అడవాళ్లు తమ కష్టాన్ని మద్యానికి ధారబోసేస్తున్నారని వాపోయారు. దీంతో కుటుంబాలు చిన్నాభిన్నమై.. తమ పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని వారికి ఏడుపు ఒక్కటే



తక్కువయ్యింది. సారా తయారీ స్థావరాలపై దాడులు చేయాలని వారు కోరారు. బుధవారం పోలీ సులు, ఆబ్కారీ అధికారుల దృష్టికి సమస్యను తీసు కెళ్లిన బాధితులు.. సారాను అడ్డుకోవాలని కోరారు.

## ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈరోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**-విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలి.**

సత్యమేవ జయతే- సంగారెడ్డిపెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏడాది విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం జరుగుతుందన్నారు. గడిచిన పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్యారంగాన్ని అభివృద్ధి పరుస్తాం సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన మాటను అధికారంలోకి వచ్చి15 నెలలు అవుతున్న అమలు చేయడం లేదన్నారు. పెండింగ్స్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ వేలాది కోట్ల రూపాయలు ఉన్నాయని వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ఒకవైపు కళాశాల యాజమాన్యాలు ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్నారని వారు పేర్కొన్నారు. గురుకులాలు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు అద్దె భవనాలల్లో కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ




చేయాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిధులను పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ నియమించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేడని స్వయానా ముఖ్యమంత్రి ఆ బాధ్యత నిర్వర్తిస్తున్నప్పటికీ విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. విద్యారంగాన్ని విద్యార్థులను విస్మరించిన గత ప్రభుత్వాలు అధికారాన్ని కోల్పోయాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి రాజేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ,అర్జున్, ఎస్ఎఫ్ఐ నాయకులు, రవి, కిరణ్,అనిల్ కుమార్, శేఖర్, రాజు, నవీన్, కుమార్, మేఘన నవ్య జ్యోతి కావ్య తదితరులు పాల్గొన్నారు.

## బూతు స్థాయి ఏజెంట్ నియామకానికి చర్యలు చెప్పడతాం.



.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ ఎన్నికల్ల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి ఫారం 6.7.8.పెండింగ్ రాజకీయ పార్టీల సమావేశలు బూత్ స్థాయి ఏజెంట్ నియమకం తదితర అంశల పై జిల్లా కలెక్టర్ తో అదనపు కలెక్టర్ లీంగ్య నాయక్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు..

## లా కళాశాల విద్యార్థులను అభినందించిన ఓయూ ఉన్నతాధికారులు



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాలల పోటీలో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాల విద్యార్థులను వర్సిటీ ఉన్నతాధికారులు గురువారం అభినందించారు. సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, బ్యూరో పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంయుక్తంగా నూతన నేర చట్టాలపై వీడియో రూపొందించే అంతర్ కళాశాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఓయూ లా కలాశాల విద్యార్థులు ఏడు బహుమతులు సాధించారు. దానితోపాటు ఉత్తమ కళాశాల అవార్డును ఓయూ లా కళాశాల సాధించింది. ఈ కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓ ఎస్ డి ప్రొఫెసర్ జితేందర్ నాయక్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ రాంప్రసాద్ పాల్గొన్నారు.


## ఆశా వర్కర్‌పై అత్యాచారం.. దుండగుడిని కఠినంగా శిక్షించాలని ధర్నా




సత్యమేవ జయతే - మేడ్చల్ మల్కాజ్గిరి

మేడ్చల్ మల్కాజ్గిరి : ఆశా వర్కర్‌పై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆశా వర్కర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మల్కాజ్‌గిరి చౌరస్తాలో బాధిత ఆశా వర్కర్ అయిన దళిత మహిళకు న్యాయం చేయాలని మల్కాజ్‌గిరి మండల కమిటీ ఆశా వర్కర్స్ యూనియన్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ.. తరచూ ఇటువంటి ఘటనలు జరుగుతుండడంతో భయాందోళనకు గురి అవుతున్నామని అన్నారు. అత్యాచారాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కీచకులను వదిలిపెడితే ఇలాంటి ఘటనలు పునరావృతం అయ్యే అవకాశం ఉందని, ప్రభుత్వం ఇలాంటి విషయాల్లో కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మల్కాజ్‌గిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా, మండల నాయకులు హేమలత, వసంత, రాణి, బాలమణి, శేశికళ, చంద్రకాంత, సంతోష, మాదవి, రాజ్యలక్ష్మి, నమ్రత, మీనా, అనురాధ, అర్చన, పావని, శాలిమ, పవిత్ర, సుజాత, భారతి, సురేఖ, మమత, మహిశ్వరి, సునీత, శాంతికుమారి, సుగంధ, స్వప్న, పద్మ, అలివేలు, రేణుక, సౌజన్య, మౌనిక, శిరీష, సరిత, భాగ్యలక్ష్మి, దివ్య, రోహిణి, సుగుణ, స్వాతి, స్వప్న, అనిత, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

### నమ్మి వచ్చిన బ్రిటన్ మహిళపై స్నేహితుడి అత్యాచారం..!



సత్యమేవ జయతే - ఢిల్లీ ఢిల్లీ : సోషల్ మీడియా లో పరిచయమైన స్నేహితుడి మాయమాటలు నమ్మి బ్రిటన్ కు చెందిన ఓ యువతి అతడిని కలిసేందుకు భారత్ కు వచ్చింది. కానీ స్నేహితుడి చేతిలోనే ఆమె మోసపోయింది. ఆమెను ఓ హోటల్‌కు తీసుకెళ్లిన స్నేహితుడు అక్కడ అత్యాచారానికి పాల్పడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీ లోని మహిపాల్‌పూర్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. ఢిల్లీలోని ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న కైలాశ్‌కు బ్రిటన్‌కు చెందిన మహిళతో ఇన్‌స్టాలో పరిచయం ఏర్పడింది. అతడిని చూసేందుకు ఇటీవల ఆమె భారత్‌కు వచ్చింది. మహిపాల్‌పూర్‌లోని ఒక హోటల్ గదిని బుక్ చేసుకుంది. ఆమెను కలిసేందుకు వచ్చిన కైలాశ్.. మహిళతో అభ్యంతరకరంగా వ్యవహరించాడు. మరో స్నేహితుడితో కలిసి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు.వారి నుంచి తప్పించుకున్న బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. తొలుత కైలాశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని, అక్కడి నుంచి తప్పించుకొని రిసెప్షన్ వద్దకు చేరుకునేందుకు లిఫ్ట్ ఎక్కిన తనను అతడి స్నేహితుడు లైంగికంగా వేధించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. భారత్‌కు వచ్చిన ఆ మహిళ తొలుత మహారాష్ట్ర, గోవాల్లో పర్యటించింది.కైలాశ్‌ని కూడా అక్కడికి రమ్మని అడిగింది. అయితే తాను రాలేనని చెప్పి ఆమెనే ఢిల్లీకి రావాలని కోరాడు. ఆమెతో ఇంగ్లిష్‌లో మాట్లాడేందుకు ఇబ్బందిపడిన కైలాశ్.. గూగుల్ ట్రాన్స్‌లేట్ వాడినట్లు బాధితురాలు ఫిర్యాదులో వెల్లడించింది. ప్రస్తుతం ఈ ఘటనను భారత్‌లోని బ్రిటన్ హైకమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కర్ణాటకలో కూడా ఇదే తరహా ఘటన చోటుచేసుకుంది.

కర్ణాటకలోని కొప్పళ జిల్లాలో కొందరు నిందితులు విదేశీ పర్యాటకులపై దాడి చేసి, ముగ్గురిని కాల్వలోకి తోసి, ఇద్దరు మహిళలపై అత్యాచారానికి పాల్పడ్డారు. నదిలో పడిన వారిలో ఒక వ్యక్తి మృతి చెందాడు. అత్యాచారానికి గురైన వారిలో ఇజ్రాయెల్‌కు చెందిన మహిళ ఉందని పోలీసులు తెలిపారు.

## హెూలీ పండుగ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు.





సత్యమేవ జయతే- కరీంనగర్కాముని దహనం సందర్భంగా నగరంలోని పలుప్రాంతాల్లో పర్యటించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం హెూలీ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు

జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి ఆయన పలు సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించారు. ప్రార్థన మందిరాలు, జంక్షన్ల వద్ద కేటాయించబడిన సిబ్బందిని మరియు బందోబస్తును స్వయంగా పరిశీలించారు. హెూలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు. హెూలీ పండుగ రోజున ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా, ఇతరులకు ఇబ్బంది కలగకుండా, రోడ్లపై పండుగ నిర్వహిస్తూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని వారు సూచించారు. కమిషనరేట్ ప్రజలందరికీ కరీంనగర్ పోలీస్ శాఖ తరపున పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## 16 ఎకరాల ఆస్తి పంచి ఇచ్చినా.

## పెన్షన్ కోసం 89 ఏండ్ల తండ్రిని ఇంటి నుండి గెంటేసిన కొడుకులు.



సత్యమేవ జయతే- కమలాపూర్నలుగురు కొడుకులు ఉన్నా అన్నం పెట్టే వాడే లేడు, నన్ను పెన్షన్ కోసం ఇంటి నుండి గెంటేసారు అంటూ ప్రజావాణి వద్ద వృద్ధ తండ్రి ఆవేదన

నడవడానికి కూడా చేతగాక చక్రాల కుర్చీలో కూర్చున్న ఈయన పేరు పిల్లల నారాయణ.. విశ్రాంత ఉపాధ్యాయుడు వయసు 89 ఏళ్లు.

కమలాపూర్ మండలం గూడూరుకు చెందిన ఈయనకి నలుగురు కుమారులు. ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు కాగా.. ఒకరు గ్రామంలోనే ఉంటూ వ్యవసాయం చేసుకుంటున్నారు

తాను సంపాదించిన 16 ఎకరాల భూమిని అందరికీ సమానంగా పంచి ఇచ్చి.. పింఛను డబ్బులతో జీవనం సాగిస్తున్నారు. భార్య మరణించింది.

ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ముగ్గురు కుమారులు ఇటీవల పింఛను డబ్బుల కోసం వేధిస్తూ.. ఇంటికి తాళం వేసి తనను బయటకు గెంటేశారని ప్రజావాణికి వచ్చి గోడు చెప్పుకున్న వృద్ధుడు

ప్రస్తుతం అదే ఊళ్లో అద్దె ఇంట్లో ఉంటున్నానని, కుమారులు ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వద్ద కన్నీటి పర్యంతమయ్యారు.

## హెూలీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సత్యమేవ జయతే -సంగారెడ్డి సంగారెడ్డి నియోజకవర్గ, జిల్లా ప్రజలకు సంగారెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

...

ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హెూలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు....వసంతాన్ని తమ జీవితాల్లోకి ఆహ్వానిస్తూ జరుపుకునే హెూలీ పర్వదిన సందర్భంగా ఆ ప్రకృతిమాత ప్రజలందరినీ చల్లగా చూడాలని చింత ప్రభాకర్ ప్రార్థించారు. ...




# కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి రంగాని నిర్వీర్యం చేయాలని చూస్తుంది

**-కోర్టు తీర్పులు గ్రాట్యూటీ, ఉద్యోగులందరినీ పర్మినెంట్ అమలు చేయాలి.**

**-కేంద్రం తెచ్చిన నూతన జాతీయ విద్య విధానం చట్టాన్ని రాష్ట్రంలో అమలు చెయ్యొద్దు.**

**-అంగన్వాడి ఉద్యోగులందరికీ 1వ తేదీన వేతనాలు చెల్లించాలి.**

**-మార్చి 17, 18 తేదీల్లో కలెక్టర్ ఆఫీసుల ముందు 48 గంటల ధర్నా వంటావార్పు.**

**-సిఐటీయూ ఆధ్వర్యంలో పీడీ లలిత కుమార్ గారికి వినతి పత్రం.**





సత్యమేవ జయతే -సంగారెడ్డి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాల ద్వారా ఐసిడిఎస్ ను క్రమంగా నిర్వీర్యం చేయాలని చూస్తున్నది. ఇందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చింది. ఇది అమలు జరిగితే ఐసిడిఎస్ స్వతంత్రంగా ఉండదు. ఐసిడిఎస్లో అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. ఐసిడిఎస్ మూతపడే పరిస్థితికి దారితీస్తాయి. అందుకే ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నారు. మార్చి 17, 18 తేదీల్లో కలెక్టర్ ఆఫీస్ ముందు 48 గంటల ధర్నా, వంటవార్పును నిర్వహిస్తున్నామని సమస్యలు పరిష్కారం చేయాలని ఈరోజు సిఐటియూ ఆధ్వర్యంలో పిడి లలిత కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిలి

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి ఎం, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. ఐసిడిఎస్కు వ్యతిరేకంగా అత్యంత దుర్మార్గంగా కేంద్రం చేసిన నిర్ణయాలను రాష్ట్రంలో అమలు చేయాలని చూడటం చాలా అన్యాయమని అన్నారు ఈ చర్యలు రాష్ట్రంలో ఐసిడిఎస్ను నిర్వీర్యం చేస్తాయి. పేద ప్రజలకు, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు తీవ్రమైన నష్టం కల్గిస్తాయి. ఐసిడిఎస్ వ్యతిరేక విధానాల అమలు రాష్ట్రంలో వెంటనే ఆపాలని, ఎన్ఇపి చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు గత, ప్రస్తుత ప్రభుత్వాల హామీలు, కోర్టు తీర్పులు గ్రాట్యుటీ పర్మినెంట్ అమలు చేయాలని కోరుతూ మార్చి 17, 18 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరిగే 48 గంటల ధర్నా వంటావార్పు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ప్రైవేటీకరణలో భాగంగా పిఎం శ్రీ, మొబైల్ అంగన్వాడీ సెంటర్స్, నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చింది. వీటి అమలులో భాగంగా పిఎం శ్రీ పథకాన్ని 28 జిల్లాల్లో 58 కేంద్రాలను ఫేస్-1 క్రింద ప్రారంభిస్తామని విద్యా శాఖ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రీ ప్రైమరీ విద్య వీటినే బాటవాటికా కేంద్రాలని కూడా అంటారు. ఈ పథకం 4 సం॥ఎలు ఉంటుందని, ఈ కేంద్రాలు 3-6సం॥ఎల పిల్లలతో నర్సరీ విద్యను ప్రారంభిస్తామని చెప్తున్నారు. ఈ కేంద్రాలకు కొంత బడ్జెట్ను కూడా నిర్ణయం చేశారు. ఇప్పటికే ఈ పిల్లల కోసం 50 సం॥ల నుండి అంగన్వాడీ కేంద్రాలు ప్రీ స్కూల్ విద్యనందిస్తున్నాయి. అదనపు, ఆన్లైన్ పనులు తగ్గించి, ఐసిడిఎస్కు బడ్జెట్ పెంచి అన్ని సౌకర్యాలు కల్పించి అంగన్వాడీ కేంద్రాలనే నర్సరీ కేంద్రాలుగా మార్చాలని అంగన్వాడీ ఉ ద్యోగులు అనేక సం॥ల నుండి కోరుతున్నారు. ప్రభుత్వం ఈ అంశాలను పట్టించుకోకుండా పోటీ కేంద్రాలను పెడుతున్నాదంటే ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేయడం తప్ప మరొకటి కాదు. మొబైల్ అంగన్వాడీ సెంటర్ పేరుతో ఒక వెహికల్ ద్వారా ఫుడ్ పంపిణీ టిహెచ్ఆర్ విధానాన్ని అమలు చేయాలని చూస్తున్నారుమొబైల్ అంగన్వాడీ సెంటర్ పేరుతో ఒక వెహికల్ ద్వారా ఫుడ్ పంపిణీ టిహెచ్ఆర్ఎ విధానాన్ని అమలు చేయాలని చూస్తున్నారు. ఇది అమలైతే అంగన్వాడీ కేంద్రం టీచర్, హెల్పర్ ఎ అవసరం లేదని ప్రభుత్వం చెప్పకనే చెప్తున్నది. వచ్చే విద్యా సంవత్సరం జూన్ నుండి ఎన్ఇపి అమలు చేసి 3-6 సం॥ఎల పిల్లలను విద్యాశాఖలో విలీనం చేసి, ఐసిడిఎస్ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయాలని చూస్తున్నది. పేద ప్రజలకు, అంగన్వాడీ ఉద్యోగులకు నష్టం కల్గించే ఈ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం ఎ తక్షణమే ఉపసంహరించుకోవాలి. ఐసిడిఎస్తో పాటు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్ సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. 24 రోజుల సమ్మె సందర్భంగా ఎ గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందపర్చిన హామీలను కూడా అమలు చేయడం లేదు. రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతూ కొత్త జీఓ ఇస్తామని స్వయంగా ఐసిడిఎస్ మంత్రి గారే అనేకసార్లు వాగ్దానం చేశారు. కానీ నేటికీ కొత్త జీఓ ఇవ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే హడావిడిగా మినీ టీచర్స్ను మెయిన్ టీచర్స్ గుర్తిస్తూ సంతకం చేశారు. కానీ 10 నెలల నుండి వీరికి పూర్తి వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇంకా అనేక సమస్యలతో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ రాష్ట్ర వ్యాప్తంగా సతమతమవుతున్నారు. అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి మంగ ఎం, శశికళ ఎం,ఏసుమని తదితరులు పాల్గొన్నారు.

## జువైనల్ జస్టిస్ చట్టం మరియు పోక్సో చట్టలపైనా శిక్షణ కార్యక్రమము

సత్యమేవ జయతే -సంగారెడ్డిజాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ ఆవరణలో జువైనల్ జస్టిస్ చట్టం మరియు పోక్సో చట్టలపైనా శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి భవాని చంద్ర తెలిపారు.

ఈ కార్యక్రమము లో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి జి భవాని చంద్ర మాట్లాడుతూ బాలలను హింసించరాదని వారి హక్కులను కాపాడాలని వారిని కార్మికులు మార్చిరాదని తెలిపారు మరియు నేటి బాలలే రేపటి పౌరులని , ఈ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే వాళ్ళు పిల్లలని వారి సంక్షేమం కొరకు మనం అందరం కృషి చేయాలనీ వారి హక్కులను కాపాడానికి మా న్యాయ వ్యవస్థ తరపున మా పూర్తి సహకారాలు ఎల్లపుడు ఉంటాయని తెలుపనైనది.

ఈ శిక్షణ కార్యక్రమము లో పోలీస్ విభాగానికి మరియు పిల్లల సంరక్షణ విభాగానికి బాలల హక్కుల మీద ఉన్న చట్టాలపై పూర్తి అవహగాహన కల్పిస్తూ ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని తెలిపారు .

ఈ శిక్షణ కార్యక్రమము లో మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి కే జయంతి మాట్లాడుతూ పోక్సో చట్టలపైనా పూర్తి అవహగాహన కల్పిస్తూ ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని తెలిపారు.

ఈ శిక్షణ శిబిరం లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి రమేష్ మాట్లాడుతూ బాల్య వివాహ చట్టాల మీద పూర్తి అవహగాహన కల్పిస్తూ ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని తెలిపారు.

ఈ శిక్షణ కార్యక్రమము లో ఈ క్రింది వారు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది







1.జి భవాని చంద్ర జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సంగారెడ్డి

2. కే జయంతి జిల్లా మొదటి అదనపు సెషన్ జడ్జి సంగారెడ్డి 3. జి సునీత రవీంద్ర రెడ్డి ,జిల్లా మూడో అదనపు సెషన్స్ జడ్జి సంగారెడ్డి

4. డా.పి.పి.కృష్ణార్జున్ , రెండవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, సంగారెడ్డి 5. రాధాకృష్ణ చౌహాన్ ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి

6. బి రమేష్ ,జిల్లా ప్రధాన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

7. శ్రీమతి.ఆర్. అనిత ,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, సంగారెడ్డి

8. .ఆర్. అనిత ,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, సంగారెడ్డి

9. శ్రీ పారితోష్ పంకజ్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సంగారెడ్డి

10 లలిత కుమారి జిల్లా సంక్షేమ అధికారి సంగారెడ్డి

11. విష్ణువర్ధన్ రెడ్డి ,సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు

కోర్ట్ సిబ్బంది, అడ్వకేట్లు, పోలీసులు అధికారులు పారా లీగల్ వాలంటీర్బీ సోషల్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# గజకర్ణ - గోకర్ణ విద్యలు



పరకాయ ప్రవేశ విద్య తెలిసిన శరభుడు, ఇంద్రజాల విద్య తెలిసిన భద్రుడు.. రత్నాకర మహారాణి కాంతిసేనవల్ల మోసపోయారు. వీరసేనుడనే మహారాజును ఆశ్రయించారు. మహేంద్రజాల విద్య తెలిసిన వీరసేనుడు సైతం కాంతిసేన వల్ల పరాభవం పొందాడు. దాంతో టక్కు- టమార విద్యలు తెలిసిన గజదొంగలను కాంతిసేనపై ఉసిగొల్పాడు వీరసేనుడు.మరోసారి టక్కరి, టమారి రత్నాకర నగరానికి వెళ్లారు. అంతకుముందు వచ్చిన వీరసేనుడి లాంటివాళ్లకు ఆశపెట్టినట్లే.. వీళ్లను కూడా పెళ్లి చేసుకుంటానని మోసపుచ్చింది కాంతిసేన. పెళ్లికి ముందే విద్యలను ధారపోయాలని నియమం పెట్టింది. ఆనక పెళ్లి మాట పక్కనపెట్టి.. ఖైదులో పెట్టించింది.ఆ ఉదంతంతో వీరసేనుడికి పట్టుదల పెరిగింది. కాంతిసేన వద్దనున్న విద్యలకంటే పైస్థాయి విద్యలు కలవారిని ఆశ్రయించి, ఎలాగైనా ఆమెను పరాభవించాలని దీక్ష పూనాడు. శాంబరీ విద్యలు నేర్చిన వారిని వెతుక్కుంటూ దేశాటనం చేయసాగాడు.ఒక అగ్రహారంలో అతనికి జలంధరుడనే బ్రాహ్మణుడు లభించాడు. ఆయనకు గజకర్ణ- గోకర్ణ విద్యలు తెలుసు. మాయా విద్యల్లో ఆ రెండిటికీ పైన విద్యలు లేవు. కానీ, జలంధరుడు మహాతపశ్శాలి. ఆయన తన విద్యలను ఎవరిపైనా ప్రయోగించడు. పరుల సొమ్ముకోసం ఆరాటపడడు. తనకు కలిగినంతలో అందరికీ ఉపకారం చేస్తాడు. పైగా వృద్ధుడు.ఆయనకు కామందకుడనే కుమారుడు ఉన్నాడు. తండ్రి సకల విద్యాకోవిదుడు కాగా, కొడుక్కు మాత్రం చదువు అబ్బలేదు. వీరసేనుడు అతనితో పదిరోజులు స్నేహం చేశాడు. ఒకనాడు..

“మిత్రమా! ఇంతకాలం నువ్వు పెళ్లి చేసుకోలేదేం?! నీకు పిల్లనిస్తామని ఎవరూ రాలేదా?” అని అడిగాడు వీరసేనుడు.

“నాకు నచ్చిన పిల్ల ఇంతవరకూ దొరకలేదు” అని కామందకుడు సమాధానం ఇచ్చాడు.

“నా ఎరుకలో నీకు తగిన సంబంధం ఉంది. ఆమె రత్నాకర నగరానికి మహారాణి. అందంలో రంభ. విద్యలలో సరస్వతి” అని వీరసేనుడు ఇంకా ఏదో చెబుతుండగానే.. “అలాంటి పిల్లే కావాలి.. నాకు అలాంటి పిల్లే కావాలి!” అన్నాడు కామందకుడు.

“కానీ, ఆమెకు పరకాయ ప్రవేశం, మహేంద్రజాలం వంటి విద్యలు తెలుసు. నువ్వు మీ తండ్రిగారిని అడిగి, గజకర్ణ %--% గోకర్ణ విద్యలు సంపాదించుకో. ఆ తరువాత ఆమెను జయించి, పెళ్లాడటం ఎలాగో నేను చెబుతాను” అని వీరసేనుడు ప్రబోధించాడు.

దాంతో కామందకుడు తండ్రి వద్దకు వెళ్లి.. కాంతిసేన గురించి చెప్పాడు. తనకు రెండు విద్యలూ ఇమ్మని అడిగాడు.

“మనకు రాచకన్యలు ఎందుకు నాయనా?! నీలాంటి అల్పప్రజ్ఞావంతుడు అందలం ఎక్కాలని ఆశ పడకూడదు. దొరికిన దాంట్లో సంతృప్తి పడటం నేర్చుకో” అని నచ్చజెప్పాడు జలంధరుడు.

అయినా కామందకుడు వినలేదు. తనకు విద్యలు ఇవ్వకపోతే, ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. విసిగిపోయిన జలంధరుడు చివరికి అంగీకరించాడు.

“రెండు విద్యలూ భరించే శక్తి నీకు లేదు. కనుక గజకర్ణ విద్య ఇస్తున్నాను. తెలివి గలవాడవైతే ఆ విద్యతోనే అనుకున్నది సాధించుకోగలవు” అని చెప్పాడు.

కామందకుడు సరేనంటూ వీరసేనుడితో కలిసి రత్నాకర నగరానికి వెళ్లాడు. ఊరి బయట విడిది చేసి.. “నా మిత్రులను మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పుకోవాలి. లేదా మేం తీసుకోబోయే కఠిన చర్యలకు గురికావాల్సి ఉంటుంది” అని కాంతిసేనకు వర్తమానం పంపాడు.

కాంతిసేన వెంటనే తన చెలికత్తె అయిన కేసరిణితో తిరుగు సందేశం పంపించింది.

“ఆర్యా! తమముందు మా మహారాణి తన విద్యలను ప్రదర్శించదు. ఇంతకుముందు వచ్చినవారంతా ఆమెను మోసగించబోయి.. వారే మోసపోయారు. దీనిలో ఆమె తప్పేమీ లేదు. ఆమె ప్రస్తుతం మిమ్మల్ని పెళ్లాడటానికి అంగీకరించింది. ఆమెను చేపట్టి, మీ విద్యలను ఆమెకిచ్చి.. ఆమె విద్యలను మీరు గ్రహించండి” అన్నది కేసరిణి.

“గతంలో మీ మహారాణి చేసిన మోసాలన్నీ నాకు తెలుసు. తాళి కట్టిన తరువాత మాత్రమే.. నా విద్యలను ఆమెకిస్తాను” అని జవాబిచ్చాడు కామందకుడు.

“సరే.. ఏర్పాటు చేస్తాను” అంటూ వెళ్లింది కేసరిణి.

పెళ్లినాడు ఒక దాసికి తన వేషం వేసి పంపింది కాంతిసేన. కామందకునికి ఆ వైనం తెలియక దాసి మెళ్లోనే పుస్తె కట్టాడు. వెంటనే తన విద్యను ఆమెకు ధారపోశాడు. వెనువెంటనే ఆ దాసి, ఆ విద్యను కాంతిసేనకు ఇచ్చేసింది. క్షణం ఆలస్యం లేకుండానే కామందకుడు కారాగారం పాలయ్యాడు.

వీరసేనుడు, అతని మిత్రులు హతాశులై.. ఆ వార్తను జలంధరుని చెవిన వేశారు. ఆయన పాపం కన్నీరు మున్నీరుగా విలపించసాగాడు. ఆ సమయానికి అక్కడ జలంధరుని శిష్యుడు రత్నపాదుడనే వాడున్నాడు.

“గురువుగారూ! మీ గోకర్ణ విద్యను నాకు ప్రసాదించండి. ఆ విద్య సాయంతో కాంతిసేనను జయించి, మన కామందకుణ్ని రక్షిస్తాను. అలా చేయలేకపోతే నేను తిమ్మరుసు మనవడినే కాదు” అన్నాడు.

“నాయనా! నువ్వు బుద్ధిమంతుడివి. చెప్పిన పని తప్పకుండా చేయగలవని నాకు నమ్మకం ఉంది. నీకిప్పుడే మంత్రోపదేశం చేస్తాను. ఎవరికీ ఎటువంటి హాని కలగకుండా కార్యం చక్కపెట్టుకుని రా” అంటూ జలంధరుడు విద్యను ఉపదేశించాడు.

వెంటనే రత్నపాదుడు బయల్దేరి రత్నాకర నగరానికి వెళ్లాడు. గోకర్ణ విద్యా ప్రభావంతో అక్షౌహిణుల కొద్దీ సైన్యాన్ని సృష్టించాడు. భేరీ భాంకారనాదాలతో సేనావాహిని నగరాన్ని ముట్టడిస్తున్నట్లు మాయ కల్పించాడు.

ఉరుములేని మెరుపులా వచ్చిపడ్డ ఉపద్రవానికి పౌరులందరూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని, పారిపోవడం మొదలుపెట్టారు. కాంతిసేన, ‘ఇదంతా నిజం కాదు. ఎవరూ భయపడవద్దు’.. అని అందరికీ నచ్చజెప్పింది. కానీ, ఎవరికీ ధైర్యం చాలలేదు.

కొద్దిసేపటికి సైన్యాలన్నీ మాయమైపోయాయి. ఆ అలజడి నుంచి తేరుకునేంతలోపే భూకంపం పుట్టింది. రత్నాకర నగరం బొంగరంలా తిరగసాగింది. ఇళ్లన్నీ కూలిపోతుండగా పౌరులందరూ హాహాకారాలు చేయసాగారు. ఇంత జరుగుతున్నా రత్నపాదుడు ఎవరికీ కనిపించడం లేదు. జరుగుతున్న దానికి కారణం ఏమిటో, ఈ ఉపద్రవాన్ని ఎలా ఎదుర్కోవాలో కాంతిసేనకు అర్థం కావడం లేదు. మరికొద్దిసేపటికి భూకంపం ఆగింది. పడిపోయిన ఇళ్లన్నీ ఎప్పటిలాగే నిలబడ్డాయి.

‘హమ్మయ్య!’ అనుకునేంత లోగానే ఆకాశం నిండా చిక్కని మబ్బులు కమ్ముకున్నాయి. వర్షానికి బదులుగా పిడుగులు కురవసాగాయి. రత్నాకర నగరం భీకర జ్వాలల్లో చిక్కుకుపోయింది. ఈ మహాప్రళయానికి పౌరులందరూ తల్లడిల్లిపోసాగారు. కలలో వచ్చిన బాధకు ఉలిక్కిపడి మేల్కొనగానే ఏమీ కనిపించని విధంగా.. మళ్లీ కొంతసేపటికి అంతా సద్దుమణిగింది.

పౌరులందరూ కాంతిసేన వద్దకు పోయి.. దీనికి ఎలాగైనా ప్రతిక్రియ చేయాలని మొరపెట్టుకున్నారు.

కాంతిసేన వారికి ధైర్యం చెప్పి.. “మన నగరంలో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తుంటే వెంటనే జాడలు తీసి రండి” అని నాలుగు దిక్కులకూ దూతలను పంపించింది.

అలా వెళ్లిన దూతలు కొందరికి.. ఒక దేవాలయంలో రత్నపాదుడు కనిపించాడు.

“అయ్యా! మీరెవరు? ఇక్కడికి ఎందుకు వచ్చారు?” అని ప్రశ్నించారు.

“నేనెవరైతే మీకెందుకు.. నా జోలి మీకేల?” అంటూ వారిని తిరస్కారంగా తోలేశాడు రత్నపాదుడు.

ఆ దూతలు మహారాణికి వార్త నివేదించారు. అప్పుడామె కేసరిణిని అతని మీద ప్రయోగించింది.

రత్నపాదుడి దగ్గరికి వచ్చిన కేసరిణి.. “ఆర్యా! మీ వేషం చూస్తుంటే భూసురులని తెలుస్తున్నది. మా నగర ప్రజలకు ఆశ్చర్యకరమైన వింతలను కనబరిచినవారు తమరే అనుకుంటాను. మా మహారాణి మీ క్షేమం తెలుసుకుని రమ్మంది” అని చతురంగా మాట్లాడింది కేసరిణి.

కొన్ని విలువైన బహుమతులను కూడా సమర్పించింది. అందుకు రత్నపాదుడు మెత్తబడకుండా.. “ఓహో! నువ్వు కేసరిణివా? మీ మహారాణి ఆతిథ్యానికి సంతోషించాను. మాది దక్షిణ దేశం. దేశాటన చేస్తుంటే మీ ఏలికసాని మాయావిద్యా ప్రాభవాన్ని గురించి అందరూ చెప్పుకోగా విని వచ్చాను. అవును గానీ, నేను చూపించిన వింతలకు, మీ మహారాణి ప్రతిజాలం ఏమీ చేయలేదేం?!” అన్నాడు.

అప్పుడు కేసరిణి వినయంగా.. “అయ్యా! మీ సామర్థ్యం అనన్య సామాన్యమైనది కదా! మీ ప్రభావంలో వెయ్యోవంతు కూడా మా కాంతిసేన వద్ద లేదు. ఇప్పుడామె మిమ్మల్ని వివాహం చేసుకోవాలనే తలంపుతో ఉంది. విద్యలలో తనను ఎవరు ఓడిస్తారో వారినే వివాహం చేసుకుంటానని గతంలోనే ఆమె ప్రతిజ్ఞ చేసింది. కనుక రాజ్యలక్ష్మితోపాటు ఆమెను కూడా చేపట్టండి” అని విన్నవించింది.

రత్నపాదుడు పరిహాసంగా నవ్వి.. “కేసరిణీ! మీ రాజపుత్రిక చరిత్రంతా నేను గతంలోనే విన్నాను. ఇదివరకు చాలామందిని ఇలాగే మోసగించిందట కదా! మీ మాయలో పడటానికి నేను భద్ర శరభులు, శంతన వీరసేనుల వంటివాణ్ని కాను. ఆమె టక్కు - టమారాలు నాముందు చెల్లవు. మర్యాదగా మా గురుపుత్రుణ్ని విడుదల చేయకపోతే, మీ నగరాన్ని నట్టేట్లో ముంచిపోతాను” అన్నాడు.

“ఆర్యా! మీవద్ద నిజం దాచడం ఎందుకు? మేము చాలామంది వంచకులను మోసగించిన మాట నిజమే! తన మాయకు లోబడకుండా మిగిలిన వారినే వివాహం చేసుకోవాలని మా కాంతిసేన కోరిక. మీరు అన్నిటికీ అతీతులు కాబట్టే మిమ్మల్ని వరించింది” అని మరోసారి చెప్పింది కాంతిసేన.

“నేను మీ రాజపుత్రికను పెళ్లాడదలుచుకున్నప్పుడు కదా ఇదంతా. నాకు ఆమెపై అనురాగం లేదు. నాతో వాదించడం మాని, మా గురుపుత్రుణ్ని విడిపించి తీసుకురా” అని హుంకరించాడు రత్నపాదుడు.

కేసరిణి పోయి, కాంతిసేనకు అంతా నివేదించింది. ఆమె మరికొన్ని మాయోపాయాలు పన్ని, రత్నపాదుణ్ని లొంగదీయాలని ప్రయత్నించింది. కానీ, సఫలం కాలేదు. చివరికి కాంతిసేనే స్వయంగా అతని వద్దకు వెళ్లి, నమస్కరించి నిలబడింది.

“ఆర్యా! మీరు ఎరుగని ధర్మాలుండవు. భద్రుడు, శరభుడు ఉత్తమవంశంలో జన్మించిన వారైనా.. ఆ విద్యలకు అర్హులు కారు. టక్కరి %--% టమారి గజదొంగలు. వారి వద్ద మాయా విద్యలుంటే లోకానికి ఎంతటి అపకారమో ఆలోచించారా?! వీరసేనుడు రాజపుత్రుడే అయినా విచక్షణా జ్ఞానం లేకుండా నన్ను అవమానించాలని ప్రయత్నించాడు. ఇక మీ గురుపుత్రుని చాపల్యం మీకు తెలియంది కాదు. వీళ్లందరినీ నేను పరాభవించక పోతే నా రాజ్యాన్ని నేను కాపాడుకోలేను. అటువంటి దుర్జనుల వద్ద అటువంటి విద్యలు ఉండకూడదు. కానీ, మీరు ఉత్తములు కనుక, అన్ని విద్యలూ ఉండవచ్చు. మీకిప్పుడే నా విద్యలను ధారపోస్తున్నాను. దయచేసి తీసుకోండి. మీ గురుపుత్రుణ్ని కూడా విడుదల చేస్తున్నాను” అని అతని హృదయం కరిగేలా మాట్లాడింది.“నీ విద్యలు మాకు అవసరం లేదు. మా గురుపుత్రుణ్ని విడుదల చేయి. అతను నీమీద మనసుపడ్డాడు కనుక, అతణ్ని వివాహమాడు” అన్నాడు రత్నపాదుడు.

“అయ్యా! సర్వజ్ఞులైన తమరే ఇలా సెలవివ్వడం ఆశ్చర్యంగా ఉంది. అధమునికి ఆలిగా ఉండటం కంటే, ఉత్తమునికి దాసిగా ఉండటం మేలని పెద్దలు చెబుతారు. అదీకాకుండా నన్ను విద్యలలో ఓడించిన వాడినే పెళ్లాడతానని ప్రతిజ్ఞ చేశాను. వ్రతభంగానికి ఒప్పుకోలేను” అని సమాధానం ఇచ్చింది కాంతిసేన.ఆమె మాటలను రత్నపాదుడు ఖండించాడు. దాంతో వారిమధ్య వాదం పెరిగింది. అది ఎంతకూ తెగలేదు. చివరికి జలంధరుడు వచ్చి, వారికి రాజీ కుదిర్చాడు.

గురువు ఆజ్ఞ మేరకు రత్నపాదుడు, కాంతిసేనను వివాహం చేసుకున్నాడు. కామందకుడు ప్రధాని అయ్యాడు. భద్ర, శరభులు, శంతనుడు పరిహాస సఖులుగా నియమితులయ్యారు. వీరసేనుణ్ని సామంతునిగా చేసుకుని, రత్నపాదుడు చాలాకాలం హాయిగా రాజ్యం చేశాడు.

# నానమ్మ పురాణం-1



ఎ‘నానమ్మ గురించి రాయడం మొదలుపెడితే.. ఓ పెద్ద గ్రంథమే అవుతుంది. నానమ్మకు కొన్ని పనుల విషయంలో పేటెంట్ ఉండేది. వాటిని మటుకు చాలా అందంగా, పరిపూర్ణంగా చేసేది. మిగతావాటి సంగతి నాకు తెలియదు.ఇంట్లో బావినిండా నీళ్లు, చేద బొక్కెన ఉన్నా.. ఎందుకోగానీ నీళ్లు చేది చిన్నచిన్న బిందెలు, చెంబుల్లో నింపి మూతలు పెట్టి ఉంచడం ఆమెకిష్టం. తెల్లవారి ఉదయాన్నే వాడని నీళ్లను పారపోసి మళ్లీ చేది నింపేది. నాకూ, అక్కకూ పొద్దున్నే మొహాలు కడుక్కోవడానికి చెంబుల్లో నీళ్లు చేది ఉంచేది. ఇక చలికాలం అయితే నీళ్లు మరీ చల్లగా ఉంటాయని.. కట్టెల పొయ్యి మీది కొప్పెరలో కాగుతున్న నీళ్లకు కొన్ని చన్నీళ్లు కలిపి గోరువెచ్చగా ఇచ్చేది. మేము తెచ్చుకుంటామని ఎంత చెప్పినా వినకపోయేది. మధ్యమధ్య ఆ పొయ్యిలో కట్టెలు జరిపి నిప్పులు తోడి చల్లార్చి, మళ్లీ కట్టెలు సర్ది మంట ఆరిపోకుండా చూసేది. ఆ బొగ్గులను పాలు కాచడానికి, పప్పు వండటానికి కుంపటి కోసం వాడేవారు. ఇంకా చిన్నప్పుడైతే చల్లారిన తరువాత పొయ్యిలో మెత్తటి బూడిద ఎత్తి, వస్త్రకాయిదం పట్టి మాకు పళ్లు తోముకోవడానికి ఇచ్చేది. అది ఎందుకో భలే రుచిగా ఉండేది. కట్టెల పొయ్యిలో ముందటి భాగంలో ఎక్కువ మంట తగలని చోట నిప్పులు బయటికి తోడి, వాటిమీద చిక్కుడు కాయలు కాల్చి, గింజలు ఒలిచి మాకు తినడానికి ఇచ్చేది.

నానమ్మ వారానికి ఒకసారి చల్ల చేసేది. రోజూ తీసి పెట్టిన మీగడంతా ఓ కుండలో వేసి, తాటికమ్మలతో చేసిన చుట్టకుదురుపై కుండను ఉంచేది. దాని మూతిని ఓ వదులు తాడుతో గుంజకు కట్టేది. కర్రతో చేసిన కవ్వపు చివరను కుండలో మీగడకు ఆనేట్టు ఉంచి.. పై చివరను మరో వదులు తాడుతో అదే గుంజకు కట్టేది. ఇక మధ్యలో రెండుమూడు చుట్లుగా కవ్వానికి తాడుచుట్టి.. రెండు చివర్లనూ ఒకసారి అటూ, ఒకసారి ఇటూ లాగుతూ చల్ల చిలికేది. వెన్న పడేదాకా అలా నిలబడి ఉండటమే కాదు, శ్రావ్యమైన గొంతుతో పాటలు కూడా పాడేది. ‘చల్లజెయ్యి గొల్లభామ, నడుము తిప్పు నంగనాచి’ పాట ఆమె దగ్గరే నేర్చుకుని.. మళ్లీ తన మీదే పాడేవాళ్లం. ఆమె అత్తగారి ఊరు గొల్లపెల్లి గనుక చిన్న నానమ్మను మేమే కాదు.. అందరూ ‘గొల్లమ్మ’ అనే పిలిచేవారు. “ఆఉయ్! నన్నే అంటున్నారే భడవలు!” అని మందలించేది.

చల్ల కవ్వం చేసే లయబద్ధమైన చప్పుడు, దాంట్లోంచి వెన్న రావడం, ఆ తరువాత దాన్ని వెచ్చబెట్టి నెయ్యి చేయడం.. ఇదంతా చూడటం మాకు ఇష్టంగా ఉండేది. సెలవురోజు గనుక అయితే.. ఆ పరిసరాల్లోనే తచ్చాడేవాళ్లం. అంతా అయ్యాక నానమ్మ మాకు పారిజాత ఆకులు తెంపి, వాటిల్లో వెన్న పెట్టేది. పైన పంచదార వేసేది. మేము లొట్టలేసుకుంటూ నాలుకతో అద్దుకుంటూ తినేవాళ్లం. పారిజాతం ఆకులు గరుగ్గా నాలుకకు గుచ్చుకునేవి. బాదం ఆకులుండగా పారిజాతం ఆకుల్లో ఎందుకు పెట్టేదో మాకు అర్థమయ్యేది కాదు. ఓ సారి అమ్మనడిగాను. మరి డౌట్స్ తీర్చుకోవాలిగా! “అమ్మా! నానమ్మ ఎందుకు గా బరుసు బరుసు చిన్న ఆకులల్ల వెన్న పెడ్తది?!” అని. అమ్మ నవ్వి “వెన్న ఆరోగ్యమే గానీ, ఆకలి గాకుండ కడుపుల మందం జేస్తదని గావొచ్చు. పెద్ద ఆకులల్ల పెడితె.. మీరు అట్లనే ఎక్కువ తింటరు గద! కృష్ణుడు జూడు.. వెన్న తినే ఉంటడు” అని చెప్పింది. అప్పటికి బుర్ర ఊపేశాను. ఈ మధ్య ఒకాయన బటర్ కాఫీ తాగితే బోలెడు శక్తి వస్తుందనీ, రోజంతా ఆకలేయదనీ చెపితే.. ఈ సంగతి కృష్ణుడికి అప్పుడే తెలుసన్నమాట అనుకున్నాను.

ఇక వెన్న తీశాక మిగిలిన ఆ పుల్లటి చల్లకోసం “గింతంత సల్ల పొయ్యండ్రి!” అంటూ కొంతమంది రెగ్యులర్‌గా వచ్చేవారు. వాళ్లు సత్తుగిన్నెలో, మట్టి గురుగులో తెచ్చుకునేవారు. ఎవరైనా ఉత్త చేతుల్తో వచ్చినా “ఏంది!? చేతులూపుకొంట ఒచ్చినవ్? ఎండ్ల పొయ్యాలె?” అంటూ, తన దగ్గర స్టాక్‌లో ఉన్న మట్టి గురుగుల్లో పోసి ఇచ్చేది నానమ్మ.

అయితే ఎందుకో గానీ, నానమ్మకు కొందరు వ్యక్తులంటే అస్సలు పడేది కాదు. వారిలో వీరన్న ఒకడు. ఆర్థికంగా బాగా చితికిపోయిన వ్యాపార కుటుంబం వాళ్లది. బహు సంతానం. వాళ్లమ్మ పేరు యశోదనే గానీ.. పాలు, పెరుగు కొనుక్కునే స్తోమత లేదు. నానమ్మ చల్లజేసే టైంకి కరెక్టుగా ఓ చెంబుతో వీరన్న వచ్చేవాడు. ఏమీ మాట్లాడకుండా అలా మనసాల మధ్య గచ్చులో నిలబడేవాడు. చల్ల చేయడం పూర్తయి నానమ్మ అటు ఇటు తిరుగుతూ.. ఎటుపోతే అటు వెనకే తిరిగేవాడు. నానమ్మ చూసినా చూడనట్టు నటించేది. ఎప్పటికో గానీ.. “యేముడుది? ఏం గావాలె?!” అనడిగేది. ఆ మాటకే అతని మొహం గుమ్మడి పువ్వులా విచ్చుకుని..

“సల్ల.. సల్ల పొయ్యిమన్నది మా అమ్మ!” అనేవాడు.

“సడె చక్కదనం! బర్రెకు గింతంత తవుడు తెచ్చి పెట్టేది లేదుగాని, చల్ల పొయ్యాల్నా? మీ నాయిన గిర్నీలనే పని జేస్తుండె.. తవుడు తెస్తేంది పిలగా?!” అని అతని స్థాయికి మించిన సవాల్ విసిరేది నానమ్మ. కార్యసాధకుల గొప్ప లక్షణం సంయమనం. అది బోలెడంత ఉండేది వీరన్నకు. చిరునవ్వుతో అలాగే నిలబడేవాడు. ఈలోగా నాన్న చూసి.. “పాపం! గింత చల్లనట పొయ్యరాదే ఆ పిల్లగానికి!” అనేవాడు. దానికి నానమ్మ వెంటనే.. “ఆ! పోస్త తియ్! నా చేయి తీరలేదు. తొందరేంది!” అనేది. నాన్న అటు వెళ్లగానే వీరన్నను చూసి.. “నా ఎదురుంగ ఎందుకు నిలబడుడు?! కాస్త పక్కకు నిలబడు!” అనేది చిరాకుగా. వీరన్న చిరు నవ్వును మాత్రం వదలక పోయేవాడు. మొత్తానికి నానమ్మ చల్ల పోసిన తర్వాత తీసుకుని మరీ వెళ్లగలిగేవాడు. ఆ తర్వాత రోజుల్లో బతుకమ్మ పండుగలప్పుడు వాళ్ల చెల్లెలు తంగేడు పువ్వు కోసం మా ఇంటికి వచ్చేది. కానీ, ఆమెకు ఇలాంటి అనుభవం ఎదురయ్యేది కాదు. మేముగానీ నాన్నగానీ వెంటనే ఓ సంచిలో తంగేడు పువ్వులు ఇచ్చి పంపించే వాళ్లం. ఎందుకో మరి నానమ్మ వీరన్నకు మాత్రమే అలాంటి ట్రీట్‌మెంట్ ఇచ్చేది.

# ఇనాంల పిచ్చి ఉన్న రాజు చేసిన పని తెలిస్తే నవ్వకుండా ఉండలేరు!



ఎన్కట ఒక రాజు ఉండేటోడు. ఆయినెకు అయిందానికి, కాందానికి ఇరాం లేకుంట ఇనాంలిచ్చుడు పిస ఉంటుండె. మోక దొరికితె సాలు సబలున్న చప్రాసికెల్లి జాగిద్దారు దాంక.. ఎవ్వలు ఊకుండెటోల్లు గాదు. దొరికిన కాడికి బరుకుదురు. పాపం.. ఆపెతందుకు మంత్రి మాలెస్క కోశిష్ జేత్తుండె.. ఒక్కోపారి యాట్టకస్తుండె. ఒకసారి రాజు కొంతమందితోని అట్లట్ల తిరిగద్దమని అడివిలకు వోయిండు. తిరుగుతుండంగ ఒక శెట్టుమీన ఆయినెకు ఒక కొత్త పచ్చి గనవడ్డది. ఎంటనే సిపాయిలకు జెప్పి.. దాన్ని వట్టిచ్చి తెప్పిచ్చుకున్నడు. అది కొత్తగ గనవడవట్టె.. దాని పేరు కోసం అందర్ని ఇచారం జేసిండు. ఎవ్వలు జెప్పలేదు.ఆయినె కత ఎర్కనేగదా! ఆండ్లకెల్లి ఒకడచ్చి.. “రాజా! కొత్తది గద.. దాని పేరు దాన్నే అడుగుతె మంచిగుంటది” అంట వంగివంగి దండాలు వెట్టిండు. “మస్తు జెప్పినవ్!” అంట చెయ్యికున్న బంగారు కంకణం దీసి.. ఆనికి ఇనామిచ్చిండు రాజు. అటెన్క.. “నీ పేరేంటిదంట?” అంట పచ్చిని అడిగిండు. అది సప్పుడు జెయ్యలె. అంతట్లకే ఇంకో ఇకమతులోడు.. “రాజా! దీనికి చెవులు ఉండయి గద.. గందుకే అది మాట్లాడ్తలేదు. లేకుంటే సర్కార్ విలుత్తె గమ్మునుంటదా?” అంట ఇకిలించుకుంట జెప్పిండు. ‘శభాష్!” అంట మెచ్చుకుని.. ఆనికి ఇంకో చెయ్యికున్న కంకణం ఇచ్చిండు రాజు. గిట్ల పచ్చి మీదికెల్లి ఆడున్నోల్లంత నపరో ముచ్చట జెప్పి.. దొరికిన కాడికి బరుక వట్టిండ్రు. ఇగ ఇట్నే ఇడిసివెడ్తె.. పెయ్యిమీద బట్టగూడ మిగులదని మంత్రి ఆలోచన జేసిండు. ఆ పచ్చిని ఇడిసి పెట్టుమని సిపాయికి ఇశార జేశిండు. సిపాయి ఇడిసెటాల్లకు.. అది తుర్రుమంట ఎగిరిపేయింది. “అయ్యో!” అంట రాజు బాద వడ్తుంటే, మంత్రి సముదాయించుకుంట.. “రాజా! అది మాట్లాడ్తలేదు. దానికి పేరు లేదు. మీదికెల్లి హుజూరైన మీ మాటనే ఇంటలేదు. ఇసొంటి పాగల్ పచ్చి మనకెందుకు? పోవుడే నయ్యం” అన్నడు. “శభాష్! మంత్రి.. మంచిగ చెప్పినవు. అది మనకెందుకు?” అంట మంత్రి ఈపుల గొట్టి.. అన్ని వోంగ మిగిలిన బంగారి మొల్తాడును మంత్రికి ఇనాం ఇచ్చిండు. మంత్రికి ఏం జెయ్యాల్నో సమజ్‌గాక.. మొల్తాడును తీస్కోని దండం బెట్టిండు.

## ఎడిటోరియల్

# పడగ నీడలో పాత్రికేయం




మన దేశం ప్రజాస్వామ్యమే అయినప్పటికీ రానురాను పాలకుల్లో నియంతృత్వ పోకడలు పెచ్చుమీరుతున్నాయి. పత్రికా స్వేచ్ఛకు అనేక ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయి. పత్రికా స్వేచ్ఛ అంటే భావప్రకటన స్వాతంత్ర్యం. దేశంలో జరుగుతున్న పరిణామాలపై నిర్భయంగా అభిప్రాయాన్ని ప్రకటించే స్వేచ్ఛ. అలా ఎవరైనా పాత్రికేయులు తమ విధులను నిర్వర్తిస్తే వారికి రక్షణ కరవై ప్రాణాలతో చెలగాటమాడే దుస్థితి ఎదురైతే పత్రికాస్వేచ్ఛ అన్నది శూన్యమైనట్టే. అంతేకాదు ప్రజాస్వామ్యం కూడా అడుగంటిపోయినట్టే అవుతుంది. ప్రజాస్వామ్యభవనానికి ఉన్న నాలుగు స్తంభాల్లో పాత్రికేయం కూడా ఒకటి అన్న వాస్తవం మరిచిపోరాదు. కానీ ఇప్పుడు చాలావరకు పడగనీడలో పాత్రికేయం బిక్కుబిక్కుమంటూ మనుగడ సాగిస్తోంది. అవినీతిని, అక్రమాలను బయటపెట్టే పరిశోధనాత్మక కథనాలకు ప్రమాదం పొంచి ఉంటోంది.దీనికి తాజా ఉదాహరణ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దైనిక్ జాగరణ్ దినపత్రిక విలేకరి రాఘవేంద్ర వాజ్‌పేయ్‌ని పట్టపగలే కొందరు దుండగులు అత్యంత పాశవికంగా హత్యచేయడం. వాజ్‌పేయ్‌ని కాల్చిచంపి మోటార్ సైకిల్‌ను తగులబెట్టారు. సీతాపూర్‌లో దైనిక్ జాగరణ్ విలేకరిగా పనిచేస్తున్న వాజ్‌పేయి రాస్తున్న వార్తా కథనాలే ఉరితాళ్లుగా మారాయి. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో జర్నలిస్టులపై ఇలాంటి కిరాతక చర్యలు సాగుతుండడం పరిపాటి అయింది. సంఘ విద్రోహులు ఎలాంటి అడ్డూఆపూ లేకుండా విచ్చలవిడిగా పేట్రేగిపోతున్నా ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కానీ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కానీ ఎలాంటి నివారణ చర్యలు చేపట్టకపోవడం మన ప్రజాస్వామ్య వ్యవస్థకే తీరని కళంకం. చైనా నుంచి నిధులు అందుతున్నాయంటూ 2023లో ఆన్‌లైన్ న్యూస్‌పోర్టల్ న్యూస్‌క్లిక్ కార్యాలయాలపై కేంద్ర ప్రభుత్వమే దాడులు జరిపించడం తీవ్ర సంచలనం కలిగించిన విషయం తెలిసిందే. ఆనాడు ఏకకాలంలో 100కి పైగా ప్రాంతాల్లో సాగిన ఈ తనిఖీల్లో పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్ పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు సహా మరి కొంతమంది సీనియర్ జర్నలిస్టులను విచారణ పేరుతో స్పెషల్ సెల్‌కు తీసుకొచ్చినట్టు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.ప్రధాన మంత్రి మోడీని, ఆయనకు మద్దతు ఇచ్చే హిందూ జాతీయవాదుల నేతృత్వంలోని పాలకవర్గాన్ని, మతోన్మాదాన్ని తీవ్రంగా విమర్శించడమే న్యూస్‌క్లిక్ సంస్థపై దాడులకు కారణం. స్వతంత్ర జర్నలిస్టులను వేధించడానికి, బెదిరించడానికి ప్రయత్నాలు అదే పనిగా జరుగుతున్నాయి. దాడులకు వ్యతిరేకంగా మాట్లాడిన మానవ హక్కుల ఉద్యమ నేతలు అరుంధతీరాయ్‌కు కూడా బెదిరింపులు తప్పలేదు. ఉగ్రవాద నిరోధక చట్టం, చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా) వంటివి కూడా పాలకులు ఈ సందర్భంగా ప్రయోగిస్తున్నారు. మణిపూర్‌లో సమాచార దిగ్బంధనం చేశారు. జర్నలిస్టుల గళాలు, కలాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. 2023లో మణిపూర్ సంఘర్షణలపై మీడియా కవరేజిపై నివేదికను ప్రచురించిన ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా నిజనిర్ధారణ బృందంపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం శోచనీయం. ప్రజా సమూహాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహిస్తున్నారని, మతపరమైన భావాలను దెబ్బతీసే ఉద్దేశంతో ప్రకటనలు చేస్తున్నారని తదితర తప్పుడు ఆరోపణలతో ఈ ఎఫ్ఐఆర్ దాఖలైంది. ఈ ఎఫ్ఐఆర్‌లో సీమా గుహ, భరత్ భూషణ్, సంజయ్‌కపూర్, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు సీమా ముస్తఫా పేర్లను పోలీసులు చేర్చారు.గుజరాత్ మారణహోమంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మోడీ పాత్రను ఎత్తి చూపిన డాక్యుమెంటరీని రూపొందించి విడుదల చేసిన కొద్ది రోజుల్లోనే దేశంలోని బిబిసి కార్యాలయాలపై ఆదాయపు పన్ను దాడులు జరిగాయి. ఇవి కూడా పత్రికాస్వేచ్ఛకు ముప్పులో భాగంగానే పరిగణించక తప్పదు. 2014 నుంచి పాలనా విధానాల్లోని లోపాలను ఎత్తిచూపే పత్రికల పైన, పాత్రికేయుల పైన దాడులు విపరీతంగా సాగుతున్నాయనడానికి ఎన్నో ఉదాహరణలు కనిపిస్తున్నాయి. రెండేళ్ల క్రితం మన పత్రికా స్వేచ్ఛ ర్యాంకు దారుణంగా పడిపోయిందని రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ అనే సంస్థ బయటపెట్టిన సంగతి తెలిసిందే. ఈ సంస్థ విడుదల చేసిన తన 21 వ నివేదిక ప్రకారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలో మన దేశం 11 ర్యాంకులు కోల్పోయి, 150 నుంచి 161 స్థాయికి పడిపోయింది.

# సుంకాలపై రణమా.. శరణమా?




డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి ఎన్నికైన నాటినుండీ దూకుడుగా వ్యవహరిస్తూ వాణిజ్య భాగస్వామ్య దేశాలు దిగుమతి సుంకాలు భారీగా తగ్గించకపోతే అమెరికా కూడా దీటుగా ప్రతీకార సుంకాలు విధిస్తుందని బెదిరించడం అనేక దేశాలకు కలవరం కలిగిస్తోంది. అమెరికాను మళ్ళీ గొప్పదేశంగా, ప్రబల ఆర్థికశక్తిగా రూపొందిస్తామని ట్రంప్ చెప్పడం శ్వేత జాతీయులకు, ఎలాన్‌మస్క్ వంటి ఆయన మద్దతుదారులకు శ్రవణ పేయంగా ఉన్నా సుంకాలపోరు వాణిజ్య యుద్ధాలకు దారి తీస్తుందేమోనని పలు దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇప్పటికే ట్రిలియన్ డాలర్ల ద్రవ్యలోటులో ఉన్న అమెరికా పారిశ్రామిక రంగం కూడా సమస్యలతో సతమతమవుతున్నది. అమెరికాలో ఆదాయపు పన్ను శాఖను అంతర్గత రెవెన్యూ శాఖగా వ్యవహరిస్తారు. ఇప్పుడు విదేశీ రెవెన్యూ శాఖను ఏర్పరచి విదేశీ కంపెనీలు, వాణిజ్య సంస్థలనుండి సుంకాల పెంపుద్వారా అధిక ఆదాయాన్ని ఆర్జించి అమెరికా ఆర్థిక శక్తిని పెంచుతామని ట్రంప్ అంటున్నారు.ఎగుమతులు చేస్తున్న అన్ని దేశాలకు అమెరికా అతిపెద్ద వినియోగదారుల మార్కెట్‌గా వుంది. అయితే ఇలా ఎగుమతులు చేస్తున్న దేశాలు అమెరికా నుండి వచ్చే వస్తువులపై భారీగా దిగుమతి సుంకాలు విధిస్తూ ఆదాయం పొందుతూ, లాభపడుతూ సొంత పరిశ్రమలను కాపాడుకుంటూ అమెరికాకు ఆర్థిక నష్టం కలిగిస్తున్నాయని, అమెరికా ఎగుమతిదార్ల ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నాయని ట్రంప్ ధ్వజమెత్తుతున్నారు. వివిధ దేశాల నుండి వచ్చే వివిధ రకాల వస్తువులపై వేర్వేరు సుంకాలు విధించడం ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధమే అయినా ట్రంప్ ఖాతరు చేయడం లేదు. దిగుమతి సుంకాలు పెంచడం వల్ల వస్తువుల ధరలు, ద్రవ్యోల్బణం పెరిగినా ట్రంప్ పట్టించుకోవడం లేదు. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు సంపన్న దేశాల ఉత్పత్తులపై అధిక దిగుమతి సుంకాలు విధించడం ద్వారా తమ సొంత పరిశ్రమలను రక్షించుకునే వెసులుబాటు ఉండేది. ఆదిలో ధనికదేశాలు వీటిని అంతగా పట్టించుకోలేదు. వర్ధమాన దేశాలలో విద్యుత్ చార్జీలు అధికంగా ఉండటం, మౌలిక వసతుల కల్పనకు ఎక్కువ ఖర్చు చేయాల్సి రావడం, రుణసౌకర్యాలలేమి, వడ్డీరేట్లు అధికంగా ఉండటం, కార్మికుల ఉత్పాదక సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల వస్తూత్పత్తి వ్యయం ఎక్కువగా ఉండి సంపన్న దేశాలతో పోటీపడలేవు. అందుకే గతంలో గాట్, ప్రపంచ వాణిజ్య సంస్థ చర్చల్లో బడుగు దేశాలకు అధిక దిగుమతి సుంకాలు విధించుకునే వెసులుబాటు కల్పించాయి.

యాంత్రీకరణ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వల్ల సంపన్న దేశాల వస్తూత్పత్తి వ్యయం తక్కువ గనుక ధనిక దేశాలతో పేదదేశాలు పోటీపడలేకున్నాయి. వ్యవసాయేతర వస్తువులపై దిగుమతి సుంకాలు భారీగా తగ్గించాలని, లేదంటే ఆయా దేశాలపై దీటుగా సుంకాలు విధిస్తామని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యంలో భారత్‌కే మిగులు ఉన్నందున మన దేశం అమెరికాకు అవసరమైన మరిన్ని వస్తువులను ఎగుమతి చేయడం ద్వారా ఆ లోటును భర్తీ చేయవలసి వుంది. ఎగుమతులు పెరగాలంటే అమెరికా సుంకాలు సముచితంగా ఉండాలి. భారత్ దిగుమతి సుంకాలు ఎక్కువగా విధిస్తున్నందున దానికి దీటుగా సుంకాలు పెంచుతామని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. అందువల్ల ఇప్పుడు ఎగుమతి దిగుమతులలో ఉభయతారకమైన రీతిలో సంస్కరణలు చేపట్టి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చేసుకోవలసిన అవసరం ఏర్పడింది. 2015 నుండి నాలుగైదు శాతం, వ్యవసాయేతర ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు 15% పెరిగాయి. అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వాములు. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 5.6 శాతం వాణిజ్యం పెరిగింది. ఏప్రిల్, డిసెంబర్‌లో 45 బిలియన్ల వాణిజ్యం జరిగింది. భారత్‌కు 60 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులుంది. సమాచార సాంకేతిక విజ్ఞానం, ఐటి సేవల ఎగుమతులు పెరిగాయి. భారత్ 17 శాతం దిగుమతి సుంకాలు విధిస్తుండగా, అమెరికా విధిస్తున్నది 3.3 శాతం. 60 బిలియన్ డాలర్ల వాణిజ్యంలో అమెరికా తదితర దేశాలకు 30 బిలియన్ స్మార్ట్ ఫోన్‌లే ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి.

అమెరికా గనుక భారత ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు పెంచితే మందులు, ఔషధాలు, ఎలక్ట్రానిక్, ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తుల ధరలు పెరిగి పోటీకి నిలవలేకపోవడం, దేశీయంగా ఉత్పత్తి తగ్గించవలసి రావడం, లే ఆఫ్‌లు, పాక్షిక నిరుద్యోగానికి దారితీయవచ్చు. సానబట్టిన వజ్రాలు, శుద్ధిచేసిన చమురు ఉత్పత్తులు, వాటిలో వాడేందుకు దిగుమతులు ఎక్కువ గనుక పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చు. అమెరికా నుండి మరింత ముడిచమురు కొనుగోలుపై చర్చలు జరుగుతున్నాయి. ఖరీదైన హార్లీ దేవిడ్సన్ మోటార్ సైకిళ్ళు, బోర్బన్ విస్కీ దిగుమతులపై ప్రధాని మోడీ పర్యటనకు ముందే మన దేశం సుంకాలు తగ్గించి అమెరికాను ప్రసన్నం చేసుకుంది. అమెరికాకు భారత్ సాఫ్ట్‌వేర్ ఎగుమతులు ఎక్కువ గనుక వాటిపై దిగుమతి సుంకాలు పెంచితే భారత్‌కు నష్టం. అమెరికా పెద్ద సాఫ్టవేర్ కంపెనీలైన ఇవై, ఆక్సెంచర్, ఐబిఎం, గూగుల్, మైక్రోసాఫ్ట్, జైన్ ప్యాక్ట్ తదితర కంపెనీలలో వేలాది మంది భారతీయులు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, పుణె నగరాల్లో, అమెరికాలోని వివిధ నగరాలలో పని చేస్తున్నారు. భారత్ ఐటి ఇంజనీర్ల సామర్థ్యంపై అమెరికా కంపెనీలకు కొండంత నమ్మకముంది. న్యూయార్క్, న్యూజెర్సీ, టెక్సాస్, వర్జీనియా సహా పలు రాష్ట్రాలు, నగరాలలో వేలాది మంది భారతీయులు పని చేస్తూ అమెరికా ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకు ఎంతో దోహదపడుతున్నారు.ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడు, సూపర్ అధ్యక్షుడిగా పేరొందిన అమెరికా పారిశ్రామిక దిగ్గజం ఎలాన్ మస్క్ భారత్‌లో వాణిజ్య విస్తరణకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రపంచంలో ఎక్కువ వస్తువులను దిగుమతి చేసుకునే దేశాలలో 3.3 ట్రిలియన్లతో అమెరికా అగ్రస్థానంలో ఉంది. చైనా 2.6 ట్రిలియన్లు, జర్మనీ 1.5 ట్రిలియన్ల వస్తువులు దిగుమతి చేసుకుంటున్నాయి. నెదర్లాండ్స్, బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్, భారత్, హాంకాంగ్, దక్షిణ కొరియాలది ఆ తర్వాత స్థానం. వాటికి కస్టమ్స్ సుంకాలను పెంచే శక్తి వుంది. అమెరికా 180 దేశాల నుండి వివిధ వస్తువులను దిగుమతి చేసుకుంటోంది. అందువల్ల దిగుమతి సుంకాలు పెంచుతామని ట్రంప్ చేసే హెచ్చరికల అమలు సాధ్యం కాకపోవచ్చు. ఈలోగా బెదిరింపుల ద్వారా కొంతైనా ఫలితం సాధించాలని ట్రంప్ ఎత్తుగడ. సేవల ఎగుమతులపై ట్రంప్‌కు అంత పట్టింపులేదంటున్నారు. మన దేశం నుండి మందులు ఔషధాలు, టెలికాం, ఎలక్ట్రానిక్, జౌళి వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, కంప్యూటర్లు, ఆటో విడిభాగాలు, జౌళి వస్త్రాల తయారీ యంత్రాల ఎగుమతులు ఎక్కువ. ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తి అమెరికాలో లేనందున వాటి దిగుమతులు తప్పవు. పూర్తిగా తయారైన వాహనాలపై ప్రస్తుతం భారత్ విధిస్తున్న 125 శాతం సుంకాన్ని 20 శాతానికి తగ్గించాలని అమెరికా డిమాండ్. అలా చేస్తే ఎలాన్ మస్క్ ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతులకు మేలు. ట్రంప్ ప్రారంభించిన సుంకాల పోరు, వాణిజ్య యుద్ధాలకు సదా సంసిద్ధమని, వెనక్కు తగ్గేది లేదని చైనా ఇప్పటికే స్పష్టం చేసింది. మెక్సికో, కెనడా, చైనా తదితర దేశాలు కూడా ప్రతీకార సుంకాలు విధించాయి. భారత్ కూడా భారీగా సుంకాలు విధిస్తున్నందున దీటుగా చర్యలుంటాయని, మినహాయింపు లేదని ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో మన వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ హుటాహుటిన అమెరికా వెళ్లి వాణిజ్య మంత్రితో, అధికారులతో వారం రోజులపాటు చర్చలు జరిపి వచ్చారు.

ప్రస్తుతం భారత పారిశ్రామిక ప్రతినిధులతో చర్చిస్తున్నారు. ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని, సహకారాన్ని పెంపొందించుకోవాలని సంయుక్త ప్రకటనలో ఆకాంక్షించారు. గ్రీన్‌లాండ్‌ను, గాజాను కొంటాం, పనామా కాలువను స్వాధీనం చేసుకుంటాం, కెనడాను అమెరికా 51వ రాష్ట్రంగా చేసుకుంటాం అని ట్రంప్ బెదిరిస్తూ, చైనాను కట్టడి చేసేందుకు యత్నిస్తూ భారత్ పై అప్పుడప్పుడూ ఉరుముతున్నారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని, గాజా సంఘర్షణలను ఆపాలనే ఆకాంక్ష, ప్రయత్నాలు మంచివే. చైనా, రష్యాలు ఇప్పుడు ప్రబల శక్తులు. 143 కోట్ల జనాభా గల భారత్ అమెరికాకు అతిపెద్ద మార్కెట్. అలాంటి కీలకమైన భారత్ పై అమెరికా ఆచితూచి వ్యవహరిస్తేనే ఉభయతారకం. మునుపటి అధ్యక్ష ఎన్నికలలో 'అబ్ కీ బార్.. ట్రంప్ సర్కార్' అని ఊదరగొట్టినా డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి బైడెన్ గెలిచారు. ప్రస్తుత పరిస్థితులలో సమస్యలపై రణమా? శరణమా? లేక రాజీమార్గమా అనే విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. భారత ప్రజల విశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరిస్తూ అగ్రరాజ్యంతో ఉభయతారకంగా, ప్రపంచ శాంతికి దోహదపడేలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి వుంది.

# స్థానిక భాషలకు హిందీ ఎసరు

%విద్య ఉమ్మడి జాబితా అంశం కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా భాషా విధానాన్ని అమలు చేయడం ఫెడరల్ వ్యవస్థకు సవాల్‌గా పరిణమి స్తుంది. 2020 జాతీయ విద్యా విధానం కింద త్రిభాషా సూత్రాన్ని అమలు చేయరాదని తమిళ నాడు ప్రభుత్వం నిర్ణయించింది. ఫలితంగా ఆ రాష్ట్రానికి సర్వశిక్షా అభియాన్ కింద నిధులు రావడం ఆగిపోయింది. త్రిభాషా విధానాన్ని అనుసరించడం కంటే, రాష్ట్రాలు తమ ప్రాంతీయ భాషల అభివృద్ధికి కట్టుబడే స్వేచ్ఛ కలిగి ఉండడం, మరింత ప్రయోజనకరం. ఉదాహరణ కు కేరళ ప్రభుత్వం హిందీని రుద్దడం కంటే, మలయాళం, ఇంగ్లీషు, విద్యార్థి ఎంచుకున్న మరో భాషా బోధనపై దృష్టి పెడుతోంది.తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె పార్టీ అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ ఫిబ్రవరి 27న సోషల్ మీడియాలో ఓ పోస్ట్‌లో హిందీ భాషను ప్రోత్సహించాలన్న కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల చాలా ప్రాచీన భాషలు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హిందీ భాషను ప్రోత్సహించాలన్న విధానం భోజ్‌పురి, మైథిలి, అవథ్, బ్రిజ్, బుందేలి, గర్వాలి, కుమావోని, మగాహి, మార్వారీ, మాల్వి, చత్తీస్ గఢి, సంతాలి, అంజిక వంచి ఉత్తరభారత భాషలను చంపివేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ హిందీ విధానం వల్ల అనేక ప్రాంతీయ, జాతిపరమైన భాషలు, మాండలికాలు కూడా ముఖ్యంగా ఈశాన్య భారతంలో కనుమరుగైపోతున్నాయి. అరుణాచల్‌ప్రదేశ్ ఈశాన్య భారతంలో తూర్పున ఉన్న రాష్ట్రం.గొప్ప సంస్కృతి, వారసత్వం, అందమైన భాషలు, మాండలికాలు మాట్లాడే తెగలకు నెలవు. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో ఇంగ్లీషు, హిందీ అధికారిక భాషలుగా మారిపోయాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని యువతరం హిందీలో చాలా నిష్ణాతులుగా తయారయ్యారు. కానీ, తమ మాతృభాషలను మరచిపోయారు. చాలా అరుదుగా మాట్లాడుతున్నారు. ఇక నాగాలాండ్ ప్రజలకు హిందీ భాష అంటే ఏమిటో తెలియదు. నాగాలాండ్‌లో వందలాది స్థానిక, ప్రాంతీయ భాషలు ఉన్నాయి. అక్కడ హిందీ వాడకాన్ని ప్రోత్సహించడం స్థానిక భాషల అభివృద్ధికి అడ్డంకిగా మారింది. ముఖ్యంగా విద్య, ప్రభుత్వ కమ్యూనికేషన్ రంగాలలో స్థానిక భాషల ప్రోత్సాహం తగ్గిపోయింది. దీంతో యువతరం స్థానిక భాషలు మాట్లాడడం లేదు. ఫలితంగా ఆ భాషల మనుగడకే ముప్పు ఏర్పడింది. నాగాలాండ్‌లో ఇంగ్లీషు ప్రధానంగా ఉపయోగిస్తున్నా.. హిందీ వినియోగంచాలని ఒత్తిడి కారణంగా స్థానిక భాషలు మాట్లాడేవారు తగ్గిపోతున్నారు.ఈశాన్య భారతదేశంలోని భాషా వైవిధ్యం ఆ ప్రాంతం ప్రత్యేకత. ఆ ప్రాంతంలో పని చేస్తున్న భాషా శాస్త్రవేత్తలు, పరిశోధకులు తక్కువగా తెలిసిన, అరుదుగా పరిశోధనలు జరిగిన కొన్ని భాషలను నమోదు చేశారు. సిఐఐఎల్ వంటి సంస్థలు చిన్నభాషలను గుర్తించి రికార్డు చేయడంలో కీలక పాత్ర పోషించాయి. అయినా, నమోదు చేయాల్సిన భాషలు లెక్కలేనన్ని ఉన్నాయి. ఆ కృషి జరగని పక్షంలో భాషా సంపద, విలువైన పదజాలం త్వరలోనే నశించిపోతుంది. ఈ భాషలకు ఎదురవుతున్న ముప్పు, ఇవి కనుమరుగవడానికి దారితీసే కారణాలు మనకు బాగా తెలుసు.ప్రభుత్వం అనుసరిస్తున్న భాషా విధానాలు, జనగణనకు సంబంధించి భారత జనాభా లెక్కలు నిర్వహించే సంస్థల పాత్ర, స్థానిక సామాజిక –రాజకీయ పరిస్థితులు, ఈ ప్రాంతంలో ఇతర భాషల పట్ల పెరుగుతున్న మోజు, ఆధిపత్య భాషలలో హిందీ ఒకటిగా మారడం ఇవన్నీ ఇక్కడి భాషకు ముప్పు కలిగించే పరిస్థితికి దోహదపడుతున్నాయి. ఈశాన్య భారతం గొప్ప వైవిధ్యభరితమైన ప్రాంతం, చక్కటి భాషా ప్రకృతికి నెలవు. ఈ గొప్ప వారసత్వ సంపద క్రమక్రమంగా తన ఉనికిని కోల్పోతోంది. ఈశాన్యంలో దాదాపు 43 భాషలు అంతరించిపోయే స్థితిలో ఉన్నాయి. వీటిలో మణిపూర్‌లోని పురుమ, తారావ్, మిజోరాంలోని బావ్మ్, రాల్దే వంటి అరుదుగా మాట్లాడే భాషలు ఉన్నాయి. పురుమ్, తారావ్ భాషలను మాట్లాడే వారు 800 మందికన్నా తక్కువగా ఉండగా, కొయిరెంగ్ భాషను మాట్లాడేవారు 2 వేల మంది కంటే మించిలేరు. ఈశాన్య రాష్ట్రాలలో ఇంగ్లీషు, హిందీ భాషలను విస్తృతంగా ఉపయోగించడం, యువకులను ఆ భాష పట్ల ఆకర్షించేటట్లు చేయడమే స్థానిక భాషలు అంతరించిపోవడానికి ప్రధాన కారణం..అరుణాచల్‌ప్రదేశ్‌లో హిందీకి మంచి ప్రచారం కల్పించడం, నాగాలాండ్‌లో ఇంగ్లీషు భాగా ప్రాచుర్యం పొందడం కూడా ఆ స్థానిక భాషల పెరుగుదలకు కారణమవుతోంది. మణిపూర్, త్రిపుర వంటి రాష్ట్రాలలో మణిపురి, బెంగాలీ భాషలను ఉపయోగిస్తుండగా,మేఘాలయ ఖాసీ, ప్నార్, గారో వంచి భాషలను ఉపయోగిస్తాయి. మొదటి నుంచి ఈ రెండు భాషలకు ప్రాధాన్యం ఇచ్చే రెండు పాఠశాలలు ఉండడం విశేషం. మిషనరీ స్కూళ్లు, కాన్వెంట్ స్కూళ్లు, ప్రైవేటు స్కూళ్లలో ఇంగ్లీషు మీడియంలోనే బోధన ఉంటుంది. ఇక కేంద్రీయ విద్యాలయాలలో హిందీ మీడియంలోనే బోధిస్తారు. 8 ఈశాన్య రాష్ట్రాలలో దేశం ఇతర ప్రాంతాలతో పోలిస్తే జనాభా తక్కువ, భౌగోళికంగానూ చిన్నవే. అయితే భాషా, జాతి వైవిధ్యం చాలా ఎక్కువగా ఉంది. ఎందుకంటే.. ఈ ప్రాంతాలు అంతర్జాతీయ సరిహద్దుల చుట్టూ ఉన్న భాషల మధ్య అస్పష్టమైన భాషా సరిహద్దులతో గుర్తింపు పొందాయి. సామాజిక %–% సాంస్కృతిక, రాజకీయ ప్రాతిపదికన ప్రసంగ రూపాలు చాలా భిన్నగా ఉంటాయి.

ఈ ప్రాంతంలో మాతృభాష మాట్లాడేవారు, విద్యాసంస్థలు, భాషా సంస్థలు, కేంద్ర, రాష్ట్ర అకాడమీలు, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చొరవ తీసుకుని ఆయా భాషల అభివృద్ధికి నిర్మాణాత్మక చర్యలు చేపట్టని పక్షంలో ఈ భాషలు కనుమరుగయి పోవడం ఖాయం. ఒక భాష పునరుజ్జీవింపజేయడం అసాధ్యం కాదు, కానీ, ఆ ప్రాచుర్యం కోల్పోడానికి కారణమయ్యే అంశాలు ఏమిటో గుర్తించాలి. ఇదో సవాలే. ఈ సవాళ్లను ఎదుర్కొంటూ కొన్ని భాషలు తమ పునరుజ్జీవనానికి కృషిచేస్తున్నాయి. ఉదాహరణకు హిబ్రూ భాష పునరుజ్జీవవం అలాంటిదే. బ్రిటన్‌లోని సౌత్ వెస్ట్ ప్రాంతంలో కార్నిష్ భాష కూడా తిరిగి జీవం పోసుకుంటోంది. ఆ భాష వినియోగం, కార్యకలాపాలు ఇప్పటికే ప్రారంభం కావడం విశేషం.త్రిపుర స్థానిక భాష కోక్ బోరాక్. 19వ, 20వ శతాబ్దాలలో మౌఖిక గుర్తింపు మాత్రమే ఉన్నభాష. కానీ, త్రిపురలో గతంలో అధికారంలో ఉన్న వామపక్ష ప్రభుత్వం పుణ్యమా అని త్రిపురలోని కోక్ బోరాక్ భాష చాలా ప్రాంతాలలో పాఠశాలల్లో బోధనా భాషగా మారింది. ప్రస్తుతం అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రజలు తమ భాషను మాట్లాడడమే కాక, తమ వారసత్వ సంపదను కాపాడుకునేందుకు కృషి చేస్తున్నారు. తాయ్ ఖమ్తి, నైషి, వాంచో, అకాహ్రుసో, గాలో, మిష్మి, లిసు వంటి కమ్యూనిటీలు లిపిని ఏర్పాటు చేసుకుని, భాష అభివృద్ధి చేసుకునేందుకు చొరవ తీసుకుంటున్నాయి. రెండు దశాబ్దాల క్రితం అరుణాచల్ ప్రదేశ్‌లోని పశ్చిమ కామెంట్ జిల్లాలో, అకా హ్రుసో కమ్యూనిటీకి చెందిన వృద్ధులు తమ మాతృభాషలోనే మాట్లాడేవారు.. పిల్లలకూ నేర్పించారు. అయినా, ముఖ్యంగా ఇప్పటితరం పిల్లలు హిందీ పట్ల మొగ్గు చూపుతున్నారు. అయినా ఆ సమాజంలో ప్రతి ఒక్కరూ అకా భాషను సరళంగా మాట్లాడతారు. యువకులు, విద్యావంతులు కూడా ప్రముఖ వ్యక్తులతో కలిసినప్పుడు, ఇంట్లో అకా భాషలోనే మాట్లాడుకోవడం తో ఈ మార్పు జరిగింది.ఆశ్చర్యకరంగా వారిని చూసి ఇతరులు కూడా అదే భాషను అనుసరించడానికి దోహదం చేసింది. స్థానిక భాషలు, సంస్కృతులను పరిరక్షించడం కేవలం భాషా శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, చరిత్రకారులు, రాజకీయ నాయకుల బాధ్యతే కాదు. సమాజంలో వ్యక్తుల బాధ్యత కూడా. సంఘాల సమష్టి బాధ్యత. భాషా పునరుజ్జీవన కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం, ఆ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా యువత వారి మాతృభాష నేర్చుకోవడానికి, మాట్లాడడానికి ప్రేరేపణ కాగలదు. స్థానిక సంస్కృతి, కథలను కాపాడడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా స్థానిక, స్థానికేతర తరాల ప్రజల భవిష్యత్‌ను శక్తివంతం చేయవచ్చు.

2020 కొత్త విద్యా విధానం, త్రిభాషా సూత్రం కింద హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలలో రాజకీయ, సామాజిక వ్యతిరేకతకు దారి తీసింది.తమిళనాడు కొత్త విద్యా విధానాన్ని అమలు చేయకపోతే, తమిళనాడుకు రూ. 2,150 కోట్ల నిధులను నిలిపివేస్తామని కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట తమిళనాడు కేంద్రం మధ్య తాజా భాషా యుద్ధానికి ఆజ్యంపోసింది. విద్య ఉమ్మడి జాబితా అంశం కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా భాషా విధానాన్ని అమలు చేయడం ఫెడరల్ వ్యవస్థకు సవాల్‌గా పరిణమిస్తుంది. 2020 జాతీయ విద్యా విధానం కింద త్రిభాషా సూత్రాన్ని అమలు చేయరాదని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. ఫలితంగా ఆ రాష్ట్రానికి సర్వశిక్షా అభియాన్ కింద నిధులు రావడం ఆగిపోయింది. త్రిభాషా విధానాన్ని అనుసరించడం కంటే, రాష్ట్రాలు తమ ప్రాంతీయ భాషల అభివృద్ధికి కట్టుబడే స్వేచ్ఛ కలిగి ఉండడం, మరింత ప్రయోజనకరం. ఉదాహరణకు కేరళ ప్రభుత్వం హిందీని రుద్దడం కంటే, మలయాళం, ఇంగ్లీషు, విద్యార్థి ఎంచుకున్న మరో భాషా బోధనపై దృష్టి పెడుతోంది. ఉపాధ్యాయ శిక్షణను ప్రోత్సహించడం,రాష్ట్రాలలో హిందీ ప్రధాన భాషగా మారింది. ప్రాంతీయ భాషలకు ముప్పుగా మారింది.

# రాయల నగరిలో రంగుల కేళి

రాయల నగరిలో రంగుల కేళిఅద్భుత శిల్పాలు.. అపురూప ఆలయాలు.. రతనాలు అమ్మిన అంగళ్లు.. విజయనగర సామ్రాజ్య రాజధాని హంపి సౌందర్యమిది. రాయల వైభవాన్ని తుంగ భద్రంగా తనలో దాచుకుంది. అందుకే.. ఇప్పటికీ అక్కడి శిలలన్నీ శిల్పాలతో కళకళలాడుతున్నాయి. శిథిలావస్థకు చేరినా.. ఆలయ గోపురాలు అద్భుతంగా దర్శనమిస్తున్నాయి. ఏడాది పొడుగునా లీవిగా కనిపించే హంపి.. హోలీనాడు కొత్తగా పలకరిస్తుంది. కొంటెగా పులకరిస్తుంది. ఆనాడు అక్కడి రాళ్లు, రప్పలు, వీధులు అన్నీ రంగుల మయమవుతాయి! మనుషులంతా రంగుల్లో కలిసి పోతారు. ఆకాశమే హద్దుగా ఆటలాడుకుంటారు. ఆ సంబరంలో పాల్గొనాలని ఉందా..? అయితే చలో హంపి! రాయలవారి హంపి చుట్టేయాలంటే ఒక్కరోజులో సాధ్యం కాదు. పౌరాణిక, చారిత్రక, ఆధ్యాత్మిక సౌరభాలతో వెలుగొందుతున్న ఈ రాచనగరి అందాలు ఆస్వాదించాలంటే రెండు రోజులు అక్కడ ఉండాల్సిందే!హోలీ బృందావనంలో ఆనందాన్ని పంచుతుంది. ముంబయిలో ఆశ్చర్యపోయేలా అలరిస్తుంది. దక్షిణాదిలోనూ రంగుల పండగ ఉల్లాసంగా జరుగుతుంది. అయితే ఉత్తరాదితో పోల్చుకుంటే తక్కువే! హంపి విషయంలో ఈ సూత్రీకరణ వర్తించదు.






హోలీ కోసం హంపికి ఎక్కడెక్కడి నుంచో ఔత్సాహికులు తరలివస్తారు. వీరిలో ఇరుగు పొరుగు రాష్ట్రాల వారుంటారు. ఉత్తరాది వారూ ఉంటారు. విదేశీయులైతే తప్పనిసరి. ఎవరొచ్చినా.. ఇక్కడి వారితో ఇట్టే కలిసిపోతారు. రంగులు పూస్తారు. రాగాలు తీస్తారు. హోలీ సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహిస్తారు.

**రంగులే రంగులు**

హోలీకి ఒకట్రెండు రోజుల ముందే విదేశీ పర్యాటకులు గోకర్ణం, గోవాకు చేరుకుంటారు. పండగ సమయానికి బైకులేసుకొని రయ్‌మంటూ హంపికి వచ్చేస్తారు. పండగ పూట ఆనందం అంతా ఇంతా ఉండదు. నిమిషాల వ్యవధిలో హంపి కళ మారిపోతుంది. హంగామా మొదలవుతుంది. విరూపాక్షస్వామి రాజగోపురం వీధంతా వర్ణ రంజితం అవుతుంది. స్థానికులు, దేశీయ పర్యాటకులు సైతం ఆటపాటల్లో పాలుపంచుకుంటారు. ఎవరైనా ఎదుటపడితే చాలు.. రంగుపడుద్దంతే! ఎవరో తెలియకున్నా రంగులు చల్లడంలో తేడాలుండవ్! ఎవరు ఎవరో గుర్తుపట్టలేనంతగా రంగులు గుప్పేసుకుంటారు. ఫారిన్ నుంచి వచ్చిన అమ్మాయి.. పూలమ్ముకుంటున్న పెద్దమ్మపై రంగులు కుమ్మరిస్తుంది. అద్దంలోకి చూస్తూ బుర్రమీసాలు దువ్వుకుంటున్న అప్పన్న సంగతి బ్రిటన్ నుంచి వచ్చిన కుర్రాడు చూసుకుంటాడు. ఆటలు, పాటలు వీధి వీధంతా హోరు. వీరి చేష్టలతో హంపి పూర్వవైభవాన్ని సంతరించుకుంటుంది. అంటే రాయల కాలం దాటి యుగాలు వెనక్కి వెళ్లి ఒకప్పటి కిష్కిందపురంలా మారిపోతుందన్నమాట.

**హిప్పీ హ్యాపీ**

విదేశీయుల రాకతో సందడిగా సాగిపోయే రంగుల ఆట మధ్యాహ్నానికి పూర్తవుతుంది. ఆ తర్వాత అందరూ కలిసి తుంగభద్ర నదికి వెళ్తారు. రంగులు పోయేదాకా ఈదులాడి.. బసకు చేరుకొని సేదతీరుతారు. ఎండ చల్లబడ్డాక నగర విహారానికి బయల్దేరుతారు. తుంగభద్ర ఆవలి ఒడ్డున హిప్పీ ఐలాండ్ ఉంటుంది. హంపి సంప్రదాయాలకు పట్టుగొమ్మ అయితే.. హిప్పీ ఐలాండ్ వినోదాలకు, విలాసాలకు అడ్డా. చుట్టూ పచ్చని పొలాలు.. మధ్యలో వెదురు కాటేజీలు.. దాబాలు.. హిప్పీ దుస్తులు, అలంకరణ సామగ్రి అమ్మే దుకాణాలు, విదేశీ వాయిద్యాలు అమ్మే కొట్లు, స్థానిక, విదేశీ రుచులు చూపించే ఆహార కేంద్రాలు.. ఇలా ఎన్నో ఉంటాయి. హంపికి వెళ్లే విదేశీయులు ఉదయం అంతా ఆలయాలు, గోపురాలు చుట్టినా.. సాయంత్రం అయ్యేసరికి హిప్పీ ఐలాండ్‌లో హ్యాపీగా కాలం గడిపేస్తారు. రంగుల పండగ ఇచ్చిన ఆనందాన్ని మూటగట్టుకొని తిరుగు ప్రయాణం అవుతారు.

**బసకు భరోసా..**

హంపిలో విడిదికి ఢోకాలేదు. హంపి ప్రధాన వీధుల్లోని దాదాపు అన్ని ఇళ్లు అతిథులకు ఆహ్వానం పలుకుతాయి. రూ.500 నుంచి రూ.1,000 లోపు అద్దె చెల్లిస్తే చాలు వసతి దొరుకుతుంది. విశేషమైన విడిది కావాలనుకుంటే రెస్టారెంట్లు, లాడ్జల తలుపు తట్టాలి. హిప్పీ ఐలాండ్‌లో కాటేజీలు బుక్ చేసుకోవచ్చు. అద్దె రూ.3,000 నుంచి రూ.5,000 వరకు ఉంటుంది. భోజనం గురించి బెంగ అవసరం లేదు. స్థానిక రుచులతో పాటు దేశీ, విదేశీ వంటకాలు అందించే హోటళ్లు ఉన్నాయి.

**పహాడ్ రాగాలు**

హంపీలోని విజయ విఠల ఆలయానికి ఒక ప్రత్యేకత ఉంది. ఆలయంలోని రాతి స్తంభాలు సరిగమలు పలుకుతాయి. ఇసుక, ఇతరలోహాలతో తీర్చిదిద్దిన 56 స్తంభాలను తాకితే చాలు.. సప్తస్వరాలు వీనులవిందు చేస్తాయి. వీటిని సరిగమ స్తంభాలు అని పిలుస్తారు. ఒకప్పుడు ఆలయాన్ని సందర్శించిన వారు స్తంభాలను మీటుతూ సరిగమలు వినేవారు. ఆలయ సంరక్షణలో భాగంగా ఈ స్తంభాలను పరీక్షించడం నిషేధించారు.

**చారిత్రక ఘనత**

హంపిలో రాయల వైభవం అడుగడుగునా కనిపిస్తుంది. రాజుగారి విడిది, రాణిగారి స్నానశాల, గజశాల వంటి నిర్మాణాలు రాయల దర్పాన్ని తెలియజేస్తాయి. తులాభార మంటపం, భూగర్భ గృహం ఆనాటి కళాకారుల నైపుణ్యాన్ని కళ్లముందుంచుతాయి. పుష్కరిణి నిర్మాణం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఏడు అంతస్తులుగా ఉన్న పుష్కరిణి భలేగా ఉంటుంది. ఒకప్పుడు ఈ పుష్కరిణిలోని నీటిని గొట్టాల్లాంటి రాతి నిర్మాణాల ద్వారా రాజప్రాసాదాలకు సరఫరా చేసేవారట. ఏనుగులను ఉంచే గజశాల నిర్మాణం ఇప్పటికీ చెక్కుచెదరలేదు. గజశాలకు ఎదురుగా ఉన్న పచ్చటి ప్రాంగణంలో హాయిగా సేదతీరవచ్చు.

**ఎంత దూరం?**

హైదరాబాద్ నుంచి సుమారు 378 కి.మీ (వయా రాయ్‌చూర్)
అనంతపురం నుంచి 163 కి.మీ
విజయవాడ నుంచి 560 కి.మీ (వయా అనంతపురం)

**ఎలా వెళ్లాలి?**

హంపికి 13 కిలోమీటర్ల దూరంలోనే హోస్పేట్ రైల్వే జంక్షన్ ఉంది. హైదరాబాద్, విజయవాడ, అనంతపురం, కర్నూలు నుంచి హోస్పేట్‌కు రైళ్లు అందుబాటులో ఉన్నాయి. అక్కడి నుంచి హంపి వెళ్లడానికి బస్సులు, ప్రైవేట్ ట్యాక్సీలు దొరుకుతాయి.

**పౌరాణిక చరిత**

హంపిలో కోతులు ఎక్కువ. రాయల కాలంలోనూ ఉండేవి. అంతకు ముందూ ఉన్నాయి. చాలా ఎక్కువగా ఉండేవి. లెక్కలేనన్ని ఉండేవి. రామాయణ కాలంలో అయితే వానర రాజ్యమే ఉండేదిక్కడ. అప్పటి కిష్కింద ఇప్పటి హంపి ఉన్న ప్రదేశంలోనే ఉండేదని స్థానికులు చెబుతారు. అందుకు తగ్గట్టే.. హంపి చుట్టుపక్కల సుగ్రీవ గుహ, అంజనాద్రి, హేమకూట పర్వతం, రుష్యమూక పర్వతం ఇవన్నీ కనిపిస్తాయి. వానరులు సీతాన్వేషణకు వెళ్లడానికి ముందు వర్షరుతువులో రామలక్ష్మణులు విశ్రమించిందిగా చెప్పే ఆలయం తుంగభద్ర చెంతన కనిపిస్తుంటుంది. ఐతిహాసక ప్రాముఖ్యాన్ని తెలియజేసే ఈ ప్రదేశాలను సందర్శించడం మనసుకు ఆనందాన్నిస్తుంది. మాతంగి పర్వతం, అంజనాద్రి వ్యూ పాయింట్ల నుంచి సూర్యోదయం చాలా అందంగా కనిపిస్తుంది. ఈ కొండలపై ట్రెక్కింగ్ విన్యాసాలు జరుగుతుంటాయి.

**ఆధ్యాత్మిక విశిష్టత**

రాయలకాలానికి ముందు నుంచే హంపిలో ఆధ్యాత్మిక గాలులు వీచాయి. అందుకు ఉదాహరణ విరూపాక్షస్వామి దేవాలయమే. దీనిని క్రీస్తుశకం ఏడో శతాబ్దంలోనే నిర్మించారు. హంపిలో జరిగే ఉత్సవాలన్నిటికీ విరూపాక్ష స్వామి ఆలయ వీధి ప్రధాన కేంద్రం. అచ్యుతదేవరాయలు నిర్మించిన తిరువెంగళనాథాల యం ప్రముఖమైనది.


## వెన్నెల్లో.. రామచంద్రుడు దొంగలు కట్టిన గుడి

ఏకశిలానగరం..కానీ ఓరుగల్లు కాదు! తెలుగునాట సీతారామలక్ష్మణులు కొలువుదీరిన పుణ్యధామం.. కానీ భద్రాద్రి కాదు! వాల్మీకి రామాయణంలో కనిపించనిది.. వెన్నెల వెలుగుల్లో మురిపించేది.. ఒకే క్షేత్రం. అదే ఒంటిమిట్ట! ఆంధ్రప్రదేశ్‌లో అపర భద్రాచలంగా పేరొందిన ఈ దివ్యక్షేత్రం శ్రీరామనవమికి సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది.

ఒంటిమిట్టకు ఆ పేరు ఇద్దరు దొంగల వల్ల వచ్చింది. వంటడు, మిట్టడు అనే ఇద్దరు దొంగలు దారిదోపిడీలు చేస్తూ.. దోచుకున్న ధనాన్ని ఒంటిమిట్ట గుహల్లో దాచుకునేవారు. కోదండరాముడు ఆ దొంగల బుద్ధి మార్చి వారిని సన్మార్గంలో నడిచేలా అనుగ్రహించాడట. ఆ ఇద్దరూ స్వామివారికి గుడి కట్టించారని చెబుతారు. అలా ఈ క్షేత్రానికి ఒంటిమిట్ట అని పేరు వచ్చింది.



ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో ఉంది ఒంటిమిట్ట. చుట్టూ కొండలు, పచ్చని పంటపొలాల మధ్యలో ఉంటుంది ఇక్కడి కోదండ రామాలయం. అపురూప శిల్పసంపదతో అలరారుతున్న ఈ దేవాలయ నిర్మాణంలో చోళరాజులు, విజయనగర రాజులు, మట్లిరాజుల కళావైభవం కనిపిస్తుంది. రాజగోపురాలపై అందమైన శిల్పాలు కనువిందు చేస్తాయి. ఆలయ మంటపంలోని ప్రతి స్తంభం ఒక కళారూపాన్ని ప్రదర్శిస్తుంది.



యుగయుగాల క్షేత్రం ఒంటిమిట్ట ఆలయం వెనుక పౌరాణిక గాథలు ఎన్నో ఉన్నాయి. త్రేతాయుగంలో శ్రీరాముడు సీతాలక్ష్మణులతో కలిసి ఇక్కడికి వచ్చి రాక్షసులను సంహరించాడట. దానికి కృతజ్ఞతగా మునులు ఏకశిలపై సీతారామ లక్ష్మణుల రూపాలను చెక్కారట. అందుకే ఇది ఏకశిలానగరమైంది. ద్వాపరయుగంలో జాంబవంతుడు ఈ మూర్తిని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠ చేశాడట.

చతుర్దశి నాడు.. ఒంటిమిట్ట ఆలయంలో ప్రత్యేకతలు ఎన్నో. సాధారణంగా శ్రీరామనవమి నాడు సీతారాముల కల్యాణం నిర్వహిస్తుంటారు. ఇక్కడ మాత్రం చైత్ర శుద్ధ చతుర్దశి నాడు కల్యాణం చేస్తారు. రామాయణం ప్రకారం సీతారాముల వివాహం చైత్ర మాసంలో ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో జరిగింది. ఒంటిమిట్టలోనూ అదే రోజున కల్యాణం చేయాలని విజయనగర సామ్రాజ్య నిర్మాతల్లో ఒకరైన బుక్కరాయలు నిర్ణయించారట. తొలికల్యాణ మహోత్సవానికి ఉత్తరఫల్గుణి నక్షత్రం ఘడియలు రాత్రి పూట ఉండటంతో రాత్రివేళలోనే కల్యాణం జరిపించారు. నాటి నుంచి నేటి వరకు చతుర్దశి వెన్నెల్లో స్వామివారి పెళ్లి నిర్వహిస్తున్నారు. ఒంటిమిట్ట గర్భాలయంలో ఆంజనేయుడి విగ్రహం కనిపించదు. పవన సుతుడు.. సంజీవరాయుడిగా ఆలయం ఎదురుగా ఉంటాడు. బమ్మెర పోతన భాగవత కావ్యాన్ని ఇక్కడే రాశారని చెబుతారు. ఒంటిమిట్టకు ఏడాది పొడుగునా పర్యాటకుల తాకిడి ఉంటుంది. శ్రీరామనవమి సందర్భంగా, చతుర్దశి రోజు జరిగే కల్యాణాన్ని తిలకించడానికి ఈ క్షేత్రానికి అసంఖ్యాకంగా భక్తులు తరలివస్తారు. స్వామివారి సేవలో తరించి.. కోదండరాముడి కొండంత దీవెనలు అందుకొని తిరుగు ప్రయాణం అవుతారు.

ఇలా చేరుకోవచ్చు

ఒంటిమిట్ట కడప నుంచి 32 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. కడప నుంచి బస్సులు, ట్యాక్సీల్లో ఇక్కడికి చేరుకోవచ్చు. తిరుపతి నుంచి వచ్చే వారు రైలులో నందలూరుకు చేరుకుని అక్కడి నుంచి బస్సులో వెళ్లొచ్చు.

# సాహసగాళ్లకు సరైన అడ్డా!



వారంతం వచ్చిందంటే చాలు.. సాహస యాత్రికులు రామదండులా అక్కడికి వెళ్లిపోతారు. వీరతాళ్లను గుట్టలపైకి విసురుతారు. పైన పట్టుచిక్కగానే.. కింద నడుం బిగిస్తారు.. ఏకబిగిన పైకి ఎగబాకుతారు. కొత్తవాళ్లు పట్టుకు అవకాశమున్న చిన్నకొండలను అధిరోహించి హీరోలు అయిపోతారు. అలవాటు ఉన్నవాళ్లు ఎలాంటి పొరపాట్లకూ తావివ్వకుండా 150 మీటర్ల ఎత్తున్న భారీగుట్టను బిరబిరా ఎక్కేస్తారు. రాక్‌క్లైంబింగ్ సెంటర్‌గా పర్యాటక ప్రపంచానికి పరిచయమైన పాండవులగుట్టలో ప్రతీ వారం ఇదీ దృశ్యం. ఈ గుట్టలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం సమీపంలో ఉన్నాయి.

ఒకప్పుడు పాండవులు నడయాడిన ప్రాంతంగా చెప్పే ఈ గుట్టల్లో వింతలు అన్నీఇన్నీ కావు. కొండపై పెద్ద పెద్ద రాళ్లతో నిర్మించిన ద్వారం అందరినీ ఆకర్షిస్తుంది. అక్కడికి సమీపంలో నాగుపాము పడగ ఆకారంలో పెద్ద గుహ తారసపడుతుంది. ఈ గుహకు ఎదురుగా మేకల బండ, కిందివైపు కుంతీ గుహలు ఉంటాయి. వీటి పక్కనే మంచినీటి గుహ ఉంటుంది. గుహలోని మంచినీటి చెలిమెలో రుచికరమైన చల్లని నీళ్లుంటాయి. మండువేసవిలోనూ చెలిమె ఎండిపోవడం ఉండదు. గుట్టలపై పాండవులు రథాలపై తిరిగిన గుర్తులు, భీముడి పాదాల గుర్తులు, భారీ రాళ్లతో నిర్మించిన కోట కనబడతాయి. ఇవన్నీ పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. వర్షాలు కురిసే వేళ.. పాండవుల గుట్టపై నుంచే జాలువారే నీళ్లు.. అందమైన జలపాతాలను మరిపిస్తాయి.

రాక్‌క్లైంబింగ్‌కు ప్యాకేజీ

ప్రతి శని, ఆదివారాల్లో భూపాలపల్లి జిల్లా ఎకోటూరిజం విభాగం ఆధ్వర్యంలో రాక్‌క్లైంబింగ్ జరుగుతుంటుంది. ప్యాకేజీ ధర రూ.500. రాక్‌క్లైంబింగ్, హైకింగ్, ర్యాపెలింగ్ క్రీడలు ఉంటాయి. మధ్యాహ్నం రుచికరమైన భోజనం అందిస్తారు. క్రీడల్లో పాల్గొనేవారికి హెల్మెట్, గ్లౌజెస్ వంటివి ఇస్తారు. మరిన్ని వివరాల కోసం సందర్శించవచ్చు.

ఇలా చేరుకోవచ్చు

వరంగల్– భూపాలపల్లికి మధ్యలో రేగొండ మండలంలోని తిరుమలగిరి సమీపంలో ఈ గుట్టలున్నాయి. వరంగల్ నగరానికి 50 కిలోమీటర్ల దూరంలో, భూపాలపల్లికి 30 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. వరంగల్ నుంచి భూపాలపల్లి, కాళేశ్వరం వెళ్లే బస్సులు రేగొండ మీదుగానే వెళ్తాయి. రేగొండ నుంచి 5 కిలోమీటర్లు వెళ్తే పాండవులగుట్టలు చేరుకోవచ్చు. ఆటోలు అందుబాటులో ఉంటాయి.

వరద పాశం..

పాండవుల గుట్టల్లో శిలాయుగం నాటి ఆనవాళ్లున్నాయి. చెట్ల ఆకుపసరుతో వేసిన వర్ణచిత్రాలు మరో ఆకర్షణ. నాగుపాము పడగ గుహలో.. పాండవులు హోమం చేస్తున్నట్టున్న చిత్రం దర్శనమిస్తుంది. ఈ గుహకో ప్రత్యేకత ఉంది. వర్షాలు సకాలంలో కురువకపోతే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇక్కడికి వచ్చి పాలు, బియ్యం, బెల్లంతో అన్నం వండి ప్రత్యేక పూజలు చేస్తారు. దీనిని వరదపాశం అంటారు. దీనిని తయారు చేసే క్రమంలో అన్నం ఎటువైపు పొంగితే.. ఆ దిక్కులో ఉన్న గ్రామాల్లో వర్షాలు పడతాయని ఓ నమ్మకం. ఇన్ని ప్రత్యేకతలున్న పాండవులగుట్ట అభివృద్ధికి అటవీశాఖ ప్రత్యేక ప్రణాళికలు అమలుపరుస్తోంది.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 87,800.0 | 87,700.0 |
| ముంబయి | 87,490.00 | 87,390.00 |
| న్యూఢిల్లీ | 87,670.00 | 87570.00 |



# వ్యాపారం


## మధుమేహ పేషెంట్లకు శుభవార్త.. ఈ టాబ్లెట్స్ ధర 90 శాతం తగ్గింపు!



ాతీఅఎవం శీట ఐఖుఎవ్వం ఐతీబస్త్ర ఐశీషఅ%: డయాబెటిస్ చికిత్సకు ఉపయోగించే ఎంపాగ్లిఫ్లోజిన్ అనే ఔషధం ఇప్పుడు చాలా తక్కువ ధరకు లభిస్తుంది. గతంలో రూ.50 నుంచి రూ.80 వరకు ఉండే మాత్ర ఇప్పుడు రూ.10 కంటే తక్కువ ధరకు లభిస్తుంది. ఖరీదైనది కాబట్టి ఎక్కువగా సూచించబడే ఈ మందును ఇప్పుడు విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. జర్మన్ ఫార్మా కంపెనీ యాజమాన్యంలోని ఈ ఔషధానికి పేటెంట్ మార్చి 1తో ముగియడంతో జనరిక్ ఔషధాల తయారీ జరుగుతోంది.

మధుమేహ చికిత్సకు ప్రభావవంతమైన ఔషధంగా పరిగణించబడే ఎంపాగ్లిఫ్లోజిన్ ధర గణనీయంగా తగ్గింది. ఈ ఔషధం పేటెంట్ గడువు ముగిసిన తర్వాత జెనెరిక్ మందులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంలో బ్రాండెడ్ కంపెనీలు ఎంపాగ్లిఫ్లోజిన్ ఔషధ ధరను కూడా తగ్గించాయి. నివేదిక ప్రకారం.. ఈ మందుల ధరలు దాదాపు 90% వరకు తగ్గిస్తున్నారు.జర్మన్ ఫార్మాస్యూటికల్ కంపెనీ బోహ్రింగర్ ఇంగెల్హీమ్ ఎంపాగ్లిఫ్లోజిన్ అనే ఔషధానికి పేటెంట్ కలిగి ఉంది. దీని పేటెంట్ గడువు మార్చి 1, 2025న ముగిసింది. అందువలన ఎంపాగ్లిఫ్లోజిన్ కోసం జెనరిక్ ఔషధాల ఉత్పత్తి ప్రారంభమైంది. జనరిక్ మెడిసిన్, ఒరిజినల్ మెడిసిన్ మధ్య తేడా లేదు. ఔషధ కూర్పు అలాగే ఉంటుంది. సాధారణ ఔషధం. కానీ పేటెంట్ లేదా రాయల్టీలు పేటెంట్ హోల్డర్‌కు చెల్లించాలి. అందువల్ల ఔషధం ధర ఎక్కువగా ఉంటుంది. జనరిక్ ఔషధాలకు ఎలాంటి పేటెంట్లు లేవు. ఇవి ఆఫ్-పేటెంట్ మందులు. ఈ కారణంగా ఈ ఔషధం ధర తక్కువగా ఉంటుంది.ఎంపాగ్లిఫ్లోజిన్‌ను భారతదేశంలో మ్యాన్‌కైండ్ ఫార్మా, ఆల్కెమ్ లాబొరేటరీస్, గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ వంటి కంపెనీలు తయారు చేస్తాయి. ఇప్పుడు పేటెంట్ గడువు ముగియడంతో ఈ కంపెనీలు జనరిక్ ఔషధాల తయారీని ప్రారంభించాయి. మ్యాన్‌కైండ్ ఫార్మా ఈ ట్యాబ్లెట్ ఒక మాత్రను రూ.59కి అమ్ముతోంది. ఇప్పుడు జనరిక్ ఔషధం రూ.5.50కి అమ్ముడవుతోంది. అంటే దాదాపు ధర 90% కంటే ఎక్కువ తగ్గింది.ఎంపాగ్లిఫ్లోజిన్ లేదా జార్డియన్స్ అనేది టైప్ 2 డయాబెటిస్ చికిత్సకు ఉపయోగించే మందు. ఈ ఔషధం మూత్రపిండాలు గ్లూకోజ్‌ను గ్రహించకుండా నిరోధిస్తుంది. దీనివల్ల గ్లూకోజ్ రక్తంలోకి వెళ్లడానికి బదులుగా మూత్రం ద్వారా వెళుతుంది. అందువలన ఈ ఔషధం రక్తంలో చక్కెర స్థాయిలు చాలా ఎక్కువగా రాకుండా నియంత్రిస్తుంది. మీకు మూత్రపిండ వ్యాధి ఉంటే అది పెరిగేకొద్దీ దానిని నియంత్రించవచ్చు.ఎంపాగ్లిఫ్లోజిన్ అనే ఔషధం భారతదేశంలో చాలా కాలంగా అందుబాటులో ఉంది. కానీ దాని అధిక ధర దీనిని విస్తృతంగా ఉపయోగించకుండా నిరోధించింది. వైద్యులు ఈ మందును అరుదైన సందర్భాల్లో సూచించేవారు.

## హోలీ సందడిలో కార్ల రక్షణ కీలకం.. ఈ టిప్స్ పాటిస్తే ఆ సమస్యలు ఫసక్



దేశంలో హోలీ సందడి మొదలైంది. శుక్రవారం జరగనున్న హోలీను సందడి చేసుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే రంగులతో పాటు వాటిని చల్లేందుకు అవసరమైన సామగ్రిని కూడా చాలా మంది కొనుగోలు చేసుకున్నారు. అయితే హోలీ సందడి ఎలా ఉన్నా ఆ రంగుల్లో మనం ఎంతో ఇష్టపడే కారుపై పడితే సందడి అనంతరం చాలా బాధపడాల్సి వస్తుంది. అందువల్ల హోలీ సమయంలో కార్ల రక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి తెలుసుకుందాం.

హోలీ అంటే ప్రజలు సరదాగా గడుపుతూ రంగులతో తడిసి ముద్దవుతారు. కానీ సాధారణంగా హోలీ పండుగలో సందడి ఎలా ఉన్నా కార్ల యజమానులు మాత్రం చాలా భయపడుతూ ఉంటారు. కార్లపై పడిన రంగులు మచ్చలుగా మారి కారు అందాన్ని నాశనం చేస్తాయి. కారు రక్షణకు ఎన్ని చర్యలు తీసుకున్నా ఏదో రకంగా కారుపై రంగులు పడుతూ ఉంటాయి. కొన్ని మరకలైన ఎంతో నైపుణ్యం కలిగిన కార్ డిటెయిలర్లు తొలగించలేనంతగా మారతాయి. కాబట్టి హోలీ తర్వాత కూడా మీ కారును మరకలు లేకుండా ఉంచడానికి సహాయపడే చిట్కాలను చూద్దాం.

కారుపై రంగులు పడిన తర్వాత వాటిని శుభ్రం చేయించుకునేందుకు కష్టపడే బదులు రంగులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కారును క్లోజ్‌డ్ షెడ్స్‌లో పార్క్ చేయడం మంచిదని సూచిస్తున్నారు. క్లోజ్‌డ్ షెడ్ అందుబాటులో లేకపోతే కారును పూర్తిగా కవర్ చేసేలా కారు కవర్‌ను ఉపయోగించడం మంచిది. ముఖ్యంగా హోలీ ఆడుతున్న జనసమూహాలకు దూరంగా కారును పార్క్ చేయడం ఉత్తమం.

కారు కొనుగోలు చేసిన వెంటనే కారుకు వ్యాక్స్ చేయిస్తే ఇలాంటి సమయంలో రంగుల నుంచి రక్షణ లభిస్తుంది. కారు వ్యాక్స్ అంటే మైనం ద్వారా కారు పెయింట్ అదనపు రక్షణ పొరను జోడించడం. ఇలా చేస్తే ఏదైనా మరకలు పడితే వ్యాక్స్ చేసిన అవుటర్ పార్ట్ నుంచి మరకలను తొలగించడం సులభంగా ఉంటుంది. అంతేకాకుండా పక్షి రెట్టలు, ఎండ నుంచి అదనపు రక్షణ లభిస్తుంది.

మీరు కారును ఎక్కడ పార్క్ చేసినా కిటికీలను పైకి లేపడానికి చాలా ప్రాథమిక విధానాన్ని అనుసరించడం మంచిది. హోలీకి మాత్రమే కాకుండా అన్ని సమయాల్లో ఇదే విధానం అనుసరించడం ఉత్తమం. అయితే కిటికీలను పైకి లేపడం వల్ల రంగు, నీరు కారు క్యాబిన్‌లోకి ప్రవేశించడానికి అనుమతి ఉండదు. అలాగే దుమ్ము, కీటకాలు నుంచి రక్షణ ఉంటుంది.

### ఇంటీరియర్ రక్షణ

హోలీ సంబరాల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ తడిసిన దుస్తులను ధరించి కారులోకి ఎక్కకూడదు. కాబట్టి వీలైనంతగా దుస్తులను మార్చుకుని కారు ఎక్కడం ఉత్తమం. కుదరని పక్షంలో మీ కారు సీట్లను టవల్‌తో కప్పి వినియోగించడం ఉత్తమం. హోలీ రంగుల వల్ల ఇబ్బంది లేకుండా డాష్ బోర్డ్‌ను క్లింగ్ ర్యాప్ లేదా ప్లాస్టిక్ షీట్‌తో కప్పాలి.

# క్రీడలు

## కాలికి గాయమైనా.. జట్టు కోసం రాహుల్ ద్రవిడ్ చూడండి ఏం చేశారో! హ్యాట్సాఫ్ ది వాల్



ఐపీఎల్ లో రాజస్థాన్ రాయల్స్ కోచ్ గా ఉన్న రాహుల్ ద్రావిడ్ తీవ్ర గాయంతో బాధపడుతున్నప్పటికీ, జట్టుకు శిక్షణ ఇవ్వడానికి ఊత కర్రల సాయంతో వచ్చారు. ఆయన అంకితభావం, నిబద్ధత క్రికెట్ అభిమానులను ఆకర్షించింది. ఈ ఘట్టం ద్రావిడ్ క్రికెట్ పట్ల ఉన్న ప్రేమను మరోసారి చాటి చెబుతోంది. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ గా మారింది.

రాహుల్ ద్రావిడ్.. ఇండియన్ క్రికెట్ హిస్టరీలో చిరస్మరణీయమైన పేరు. ఓ ఆటగాడిగా, ఓ కెప్టెన్‌గా, ఆ తర్వాత టీమిండియాకు హెడ్ కోచ్‌గా.. ఆయన సేవలు భారత క్రికెట్‌ను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. భారత్‌కు 2024లో టీమిండియా వరల్డ్ కప్ అందించిన తర్వాత ద్రావిడ్ తన హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ జట్టుకు కోచ్‌గా వెళ్లారు. అయితే తాజాగా ఆయన చేసిన ఓ సాహసోపేతమైన పని మరోసారి క్రికెట్ అభిమానుల మనసును దోచుకునేలా చేసింది. దాంతో క్రికెట్‌పై ఆయన ప్రేమ, నిబద్ధత, అంకితభావాన్ని మరోసారి నిరూపించుకున్నారు.

ఆయన కాలికి పెద్ద గాయమైన కూడా ఏ మాత్రం లెక్కచేయకుండా.. మైదానంలోకి దిగి రాజస్థాన్ రాయల్స్ ఆటగాళ్లకు శిక్షణ ఇచ్చారు. ఇటీవలె క్రికెట్ ఆడుతుంటే ద్రావిడ్ కాలికి పెద్ద గాయమైంది. ఎడమ కాలికి దెబ్బ తాకింది. దీంతో ఆ కాలికి పెద్ద కట్టు కట్టారు. అయితే ఐపీఎల్ 2025 సీజన్ దగ్గర పడుతోన్న తరుణంలో ఆయనే దగ్గరుండి జట్టుతో ప్రాక్టీస్ చేయించేందుకు రంగంలోకి దిగారు. తన గాయం వల్ల జట్టుకు ఎలాంటి నష్టం జరగకూడదనే ఉద్దేశ్యంతో ట్రైనింగ్ క్యాంపులో చేరారు.

సరిగా నడవలేని స్థితిలో ఉన్నప్పటికీ.. ఊతకర్రల సాయంతో రాహుల్ జైపూర్‌లోని ట్రైనింగ్ క్యాంప్‌నకు వచ్చారు. తాను ఇబ్బంది పడుతున్నప్పటికీ ఆటగాళ్లకు శిక్షణ కూడా ఇచ్చారు. దీనికి సంబంధించిన వీడియోను రాజస్థాన్ రాయల్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఇలాంటి కోచ్‌ను ఇంకెక్కడా చూడలేం.

## చరిత్ర సృష్టించేందుకు అడుగుదూరంలో కోహ్లీ! ఇండియన్ క్రికెట్ హిస్టరీలోనే ఫస్ట్ ప్లేయర్ అవుతాడు..




విరాట్ కోహ్లీ ఐపీఎల్ లో 250వ మ్యాచ్ ఆడేందుకు సిద్ధం అవుతున్నాడు. ఇప్పటి వరకు 8004 పరుగులు, 8 శతకాలు, 55 అర్ధ శతకాలు సాధించాడు. టీ20 క్రికెట్‌లో మరో సెంచరీ సాధిస్తే బాబర్ అజామ్ తో సమానం చేస్తాడు. భారత తరఫున 10 శతకాలు సాధించిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025లో కోహ్లీ ప్రదర్శనపై అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ముగిసింది. టీమిండియా విశ్వవిజేతగా నిలిచింది. ఇక ఇప్పుడు అందరి కళ్లు ఐపీఎల్ 2025పైనే ఉన్నాయి. మరో 8 రోజుల్లో ఈ మెగా లీగ్ ప్రారంభం కానుంది. దీని కోసం క్రికెట్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఐపీఎల్ హిస్టరీలో గ్రేటెస్ట్ బ్యాటర్స్ లో ఒకరైన విరాట్ కోహ్లీకి ఈ సీజన్ లో ఓ అరుదైన రికార్డు ఊరిస్తోంది. అదేంటంటే..

విరాట్ కోహ్లీ కెరీర్ లో 250 ఐపీఎల్ మ్యాచులు ఆడి 8,004 పరుగులు చేశాడు. అందులో 8 సెంచరీలు, 55 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. గత 17 ఏళ్లగా ఒకే ఫ్రాంఛైజీకి ప్రాతినిథ్యం వహిస్తూ నిలకడగా రాణిస్తున్నాడు.

ఇప్పుడు అతడు 18వ సీజన్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో టీ20 క్రికెట్ లో చరిత్ర సృష్టించడానికి కేవలం ఒక్క సెంచరీ దూరంలోనే ఉన్నాడు కింగ్ కోహ్లీ. ప్రస్తుతం టీ20 క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధిక సెంచరీల నమోదు చేసిన ఆటగాడిగా కోహ్లీ కొనసాగుతున్నాడు. అందులో 8 ఐపీఎల్ లో బాదగా.. ఒకటి అంతర్జాతీయ సెంచరీ. ఆ అంతర్జాతీయ శతకాన్ని 2022లో టీ20 ఆసియా కప్ లో అఫ్ఘానిస్థాన్ పై సాధించాడు. ఓవరాల్ గా అత్యధిక టీ20 సెంచరీలు బాదిన ఆటగాళ్ల జాబితాలో క్రిస్ గేల్ (22) అగ్రస్థానంలో నిలిచాడు.

ఆ తర్వాత పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ అజామ్ 11 సెంచరీలతో రెండు ప్లేస్లో ఉండగా, విరాట్ 9 సెంచరీలతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇప్పుడు కోహ్లీ ఐపీఎల్ లో మరో సెంచరీ బాదితే టీ20 క్రికెట్ లో బాబర్ అజామ్ తో కలిసి అత్యధిక సెంచరీల రికార్డును సమం చేసినట్టువుతుంది. అలాగే భారత్ తరఫున 10 సెంచరీలు బాదిన తొలి ప్లేయర్ గా చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ప్రస్తుతం కోహ్లీ ఎలాగో మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. ఐపీఎల్‌లోనూ అదే ఫామ్‌ను కనబర్చిస్తే.. కచ్చితంగా ఒక సెంచరీ చేస్తాడని క్రికెట్ అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆర్సీబీ తమ ఫస్ట్ మ్యాచ్‌ను ఈ నెల 22న ఆడనుంది. ఈ ఐపీఎల్ సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్‌తో ఆర్సీబీ ఫస్ట్ మ్యాచ్‌లోనే తలపడనుంది.

# ముల్తానీ మట్టితో సౌందర్య పరంగా ఎన్నో ప్రయోజనాలు!



**ముల్తానీ మట్టి అనేది ప్రత్యేక సుగుణాలు గల ఓ రకమైన మట్టి పదార్థం. దీన్ని ఇంగ్లిష్ లో ఫుల్లర్స్ ఎర్త్ అని సంబోధిస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా సౌందర్యం కోసం వినియోగించే ఎన్నో ఉత్పత్తుల్లో దీని భాగస్వామ్యం ఉంది. పారిశ్రామిక, మరెన్నో అవసరాలకూ దీన్ని వినియోగిస్తారు. ఈ మట్టితో ఉన్న ప్రయోజనాలేంటన్నది తెలుసుకుందాం...**

### ఈ మట్టిలో ఏమున్నాయి...?

హైడ్రస్ అల్యూమినియం సిలికేట్స్ (మినరల్స్) ఉంటాయి. వీటిలో మోంట్ మోరిల్లోనైట్, కాలినైట్, అట్టాపుల్గైట్, కాల్సైట్, డోలమైట్, క్వార్ట్జ్, క్యాల్షియం బెంటోనైట్, మెగ్నీషియం క్లోరైడ్ మొదలైనవి కూడా ఉన్నాయి. ప్రపంచంలో అమెరికా, జపాన్, మెక్సికో దేశాల్లో దాదాపు 90 శాతం ముల్తానీ మట్టి తయారవుతోంది. చర్మ రక్షణ ఉత్పత్తిగా దీనికి పేరు. దీనిలో ఉండే మెగ్నీషియం క్లోరైడ్ తో మొటిమలు తగ్గిపోతాయి. అయితే, ప్రపంచవ్యాప్తంగా లభించే ముల్తానీ మట్టి రకాలన్నీ ఒకే కాంపౌండ్లతో ఉండవు. కొన్నింటిలో వేర్వేరు కాంపౌండ్లు ఉంటాయి. అయిన ప్పటికీ మొత్తం మీద ఈ మట్టిని సౌందర్య కోసం వినియోగించడ ం ఎక్కువగానే ఆచరణలో ఉంది. మన దేశం లో ఎక్కువ శాతం ఫేస్ ప్యాక్ ఉత్పత్తుల్లో ఇ ది తప్పకుండా ఉంటుంది. శిరోజాల సౌందర్యానికీ ఇది ఉపయోపడుతుంది. ముల్తానీ మట్టి వాడడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు వుండవు.

### ఉపయోగాలు...

సాధారణంగా ముల్తానీ మట్టిని ప్యాక్ లా వేసుకున్నప్పుడు బాగా గట్టిపడుతుంది. దీనిలో ఉన్న కాంపౌండ్లు చర్మంపైన ఉన్న మృత కణాలను పట్టేసుకుంటాయి. అలాగే, చర్మంలోపల ఉన్న నూనె, సెబమ్ ను సైతం తొలగిస్తాయి. ముల్తానీ మట్టిలో ఉన్న గుణాలతో చర్మం పొడిబారకుండా ఉంటుంది. చర్మం నిగారింపు, తెల్లగా మారేందుకు, బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్ ను తొలగించేందుకు ఇది ఉపయోపడుతుంది. చర్మంపైన మలినాలను కూడా తొలగించేస్తుంది. చర్మంపై ర్యాషెస్ ను కూడా తగ్గించే గుణాలున్నాయి.

### మెడపై నల్లగా ఉంటే...?

ముల్తానీ మట్టికి చర్మాన్ని పూర్తిగా శుద్ధి చేసే శక్తి ఉంది. చర్మంపై ఉన్న మురికిని శుభ్రంగా వదిలించేస్తుంది. దీంతో ముల్తానీ మట్టిని రోజ్ వాటర్, గంధంచెక్క పొడితో కలిపి మెత్తటి పేస్ట్ లా చేసుకుని మెడపై ప్యాక్ లా వేసుకుంటే నల్లదనం తగ్గిపోతుంది. వారానికోసారి ఇలా చేస్తే చాలు.

### నల్లమచ్చలు, మచ్చలు

దీనిలో ఉన్న మినరల్స్ చర్మంపై ఉన్న నల్ల మచ్చల్ని తొలగించడంలో ఉపయోగపడతాయి. ఇందుకోసం ఇంట్లోనే ముల్తానీ మట్టితో ఫేస్ ప్యాక్ వేసుకోవాల్సి ఉంటుంది. ముల్తానీ మట్టి, పెరుగు, పొదీనా పొడి లేదా ఆకులు అవసరమవుతాయి. ముందుగా ముల్తానీ మట్టి, పెరుగు సమాన భాగాలను తీసుకుని పేస్ట్ లా కలుపుకోవాలి. 30 నిమిషాల తర్వాత పొదీనా కూడా ఒక భాగం తీసుకుని వీటితో కలిపేసుకోవాలి. దీన్ని నల్లమచ్చలున్న చోట ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ప్రతీ రోజూ వేసుకోతగిన ఈ ప్యాక్ తో కొన్ని రోజుల్లో మార్పు కనిపిస్తుంది. ఇంకా ముల్తానీ మట్టిని, ఆలివ్ ఆయిల్, క్యారట్ గుజ్జును సమాన భాగాలుగా తీసుకుని ముఖంపై ప్యాక్ లా వేసుకుని 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి.

### మొటిమలు

చాలా మంది యువతీ, యువకుల్లో కనిపించే సమస్య ఇది. మొటిమలను ముల్తానీ మట్టి తగ్గించడంతోపాటు మళ్లీ మళ్లీ తరచుగా రాకుండా నివారించగలదు. చర్మంలోని నూనె పదార్థాలను తీసివేస్తుంది. మొటిమలను, బ్లెమిషెస్ ను నియంత్రిస్తుంది. వేపాకుల పేస్ట్ ఒక చెంచాడు, రెండు చెంచాల ముల్తానీ మట్టి, చిటికెడు కర్పూరం, రోజ్ వాటర్ ను కలిపి పేస్ట్ లా కలుపుకోవాలి. దీన్ని మొటిమలపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత కడిగేసుకోవచ్చు. వారానికోసారి వేసుకుంటే సరిపోతుంది.

### జిడ్డు చర్మం గల వారు

జిడ్డు చర్మం గల వారికి తరచుగా మొటిమలు వస్తుంటాయి. అందుకే జిడ్డు చర్మం గల వారు ముల్తానీ మట్టి రెండు చెంచాలు, ఒక చెంచాడు టమాటా జ్యూస్, పావు చెంచా నిమ్మరసం, ఒక చెంచా తేనె అన్నీ కలిపి ముఖంపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి.

కమలా లేదా నారింజ పండ్ల తొక్కల పొడి, ముల్తాని మట్టిని సమాన భాగాలుగా తీసుకుని రోజ్ వాటర్ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖంపై అప్లయ్ చేసుకుని ఆరిపోయిన తర్వాత కడిగేసుకోవాలి. దీనివల్ల అధికంగా ఉన్న నూనె తొలగిపోయి చర్మంపై మొటిమలు రాకుండా ఉంటాయని ఢిల్లీకి చెందిన చర్మ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ దీపాలి భరద్వాజ్ చెబుతున్నారు.

### పాలిపోయిన చర్మానికి

ఎండకు పాలిపోయిన చర్మాన్ని తిరిగి మామూలు స్థితికి తీసుకురావడంలో ముల్తానీ మట్టి మంచిగా పనిచేస్తుంది. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, చెంచాన్నర కొబ్బరి నీరు, చెంచా పావు పంచదార కలిపి ముఖం, మెడపై రాసుకుని 20 నిమిషాల తర్వాత బాగా ఎండినట్టు అనిపిస్తే తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి. ముల్తానీ మట్టిని, ఏదైనా సహజ నూనెతో కలిపి ప్యాక్ లా కూడా వేసుకోవచ్చు. ఎండలోకి వెళితే ముఖంతోపాటు పలు ఇతర భాగాల్లోనూ చర్మం పాలిపోతుంది. అందుకోసం ఇదే మిశ్రమాన్ని శరీరమంతా ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేస్తే సరిపోతుంది. వారానికోసారి ఈ విధానం కొనసాగించొచ్చు. ఎండదెబ్బ ప్రభావం బాగా ఉన్న చోట దీన్ని ప్యాక్ లా వేసుకుంటే ఉపశమనంగా ఉంటుంది. చర్మానికి కొత్త శక్తి కూడా వస్తుంది. బాగా వేడిగా ఉన్నప్పుడు ముల్తానీ మట్టిని నీటితో కిలపి శరీరమంతటికీ రాసుకుని కొం సమయం తర్వాత స్నానంచేస్తే ఉపశమనష్గా ఉంటందన.



### సాగిపోయే చర్మానికి

వయసు మీద పడుతున్న కొద్దీ చర్మం సాగిపోయే గుణం పెరుగుతుంది. ముడతలు పడతాయి. అటువంటి వారు ముల్తానీ మట్టి సాయం తీసుకోవచ్చు. నేటి రోజుల్లో బాగా ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, నిద్ర తక్కువ కావడం వల్ల మధ్య వయసులోనూ చర్మం సాగుదల కనిపిస్తోంది.

ఒక టేబుల్ స్పూను ముల్తానీ మట్టి అంతే మొత్తం పెరుగుతో కలుపుకోవాలి. పెరుగు లేకపోతే నీరు వాడుకోవచ్చు. ఓ గుడ్డును తీసుకుని అందులోని ద్రవాన్ని ఈ మిశ్రమంతో కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపిన తర్వాత ముఖం, ముడతలు కనిపించే చోట ప్యాక్ లా వేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే సరిపోతుంది.

### మృత చర్మం తొలగింపునకు

చర్మంలోని మృత కణాలను తొలగించడంలో ముల్తానీ మట్టికి మంచి పేరుంది. చర్మంలోని పొరల్లో ఉన్న మృత కణాలను ఇది తొలగిస్తుంది. దీంతో చర్మం గాలిని పీల్చుకోగలుగుతుంది. ముల్తానీ మట్టిని తేనె, బాదం లేదా జీడిపప్పు కలిపి మిక్సర్ లో పేస్ట్ లా చేసుకోవాలి. దీంతో ముఖాన్ని రుద్దుకుంటే మృత కణాలు, మురికి, నూనె, వైట్, బ్లాక్ హెడ్స్ అన్నీ పోతాయి.

### చర్మం ప్రకాశవంతంగా మారేందుకు

చర్మం నిగారింపునకు ముల్తానీ మట్టి మంచి పరిష్కారం. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, ఒక స్పూను పెరుగు, ఒక స్పూను కీరదోస, రెండు చెంచాల శనగ పిండి, పాలు అన్నీ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖం, మెడపై రాసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.

### నల్లమచ్చలు

కళ్ల కింద నల్లటి వలయాలు, మెడపై, ముఖంపై నల్లమచ్చలు కొందరిలో కనిపిస్తుంటాయి. అటువంటి వారు ఒక ఆలుగడ్డ కోరులో సగం తీసుకుని దానికి తాజా నిమ్మరసం, ముల్తానిమట్టి, ఒకస్పూను తాజా వెన్న కలిపిన మిశ్రమాన్ని కళ్లు మూసుకుని చుట్టూ కళ్లపై ప్యాక్ లా వేసుకోవాలి. అరగంట తర్వాత కడిగేసుకోవాలి.

### కొత్త చర్మం

చర్మం తాజాదనంతో నిగారింపు సంతరించుకోవాలంటే అందుకు... ఆరెంజ్ తొక్కల పొడి, మంచి గంధం పొడి, ముల్తాని మట్టి, వీటికి శనగపిండి, తులసి ఆకుల పొడిని కలిపి పేస్ట్ లా చేసుకుని ముఖంపై ప్యాక్ వేసుకోవాలి. 20 నుంచి 30 నిమిషాల తర్వాత కడిగేస్తే చర్మం తాజాదనంతో మెరిసిపోతుంది.

అలాగే చర్మంలోని మృత కణాలు, మురికి వదిలిపోవాలంటే నిమ్మరసం, పంచదార, సగ్గుబియ్యం, ఒక టీ స్పూను ముల్తానీ మట్టిని తీసుకోవాలి. ముందు సగ్గుబియ్యాన్ని, నిమ్మరసంతో కలిపి ఓ పాత్రలో ఉంచి పొయ్యి పైన తక్కువ మంటపై ముద్ద అయ్యే వరకు ఉంచి దింపేయాలి. చల్లబడిన తర్వాత దానికి పంచదార, ముల్తాని మట్టి చేర్చి బాగా కలుపుకోవాలి. ముఖంపై కళ్ల భాగం మినహా మిగిలిన ప్రాంతంలో దీన్ని రాసుకోవాలి. పది నిమిషాల తర్వాత టవల్ ను వేడి నీటిలో ముంచి దాంతో ముఖంపై ఉన్న ప్యాక్ ను మెల్లగా తొలగించుకోవాలి. తర్వాత మామూలు నీటితో ముఖాన్ని కడిగేసుకని మాయిశ్చరైజర్ రాసుకోవాలి.

### మెరిసే జుట్టుకోసం

ముల్తానీ మట్టి శిరోజాల సౌందర్యానికీ మంచిగా ఉపయోపడుతుంది. మూడు చెంచాల ముల్తానీ మట్టిని కోడిగుడ్డు సొనతో కలిపి, దీనికి నిమ్మరసం, ఉసిరి రసం, ఒక స్పూన్ బీరు కలిపి దాన్ని శిరోజాలకు పట్టించాలి. 20 నిమిషాల తర్వాత షాంపూతో కడిగేసుకుంటే సరిపోతుంది.

### అందమైన పెదాలకు

ముల్తానీమట్టిని పెదాలకు పూతలా వేసుకోవడం వల్ల వాటికి కొత్త అందం వస్తుంది. ముల్తానీ మట్టి రక్తప్రసరణ సరిగా జరిగేందుకు తోడ్పడుతుంది. దీంతో పెదాలు ఎర్రగా, ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వస్త్రాలపై మరకలు తొలగించడంలోనూ ముల్తానీ మట్టి ఉపయోపడుతుంది. కొన్ని రకాల సబ్బుల్లో దీన్ని ఒక పదార్థంగా ఉపయోగిస్తున్నారు.

## వ్యాయామం తరువాత... చేయాలిలా!

**కొందరు వ్యాయామం పూర్తవడం ఆలస్యం... హడావుడిగా ఇతర పనుల్లో నిమగ్నమవుతారు. అలా చేయడం సరికాదంటారు ఫిట్‌నెస్ నిపుణులు.**

వ్యాయామం చేసే సమయంలో శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. చెమట రూపంలో ఎక్కువ మొత్తంలో నీరు బయటకు వెళ్తుంది. శరీరం మళ్లీ మామూలు స్థితికి రావాలంటే... వ్యాయామం తరువాత దాహం తీరేలా నీళ్లు తాగాలి. అప్పుడే డీహైడ్రేషన్ సమస్య ఎదురుకాదు.

తీవ్రంగా కసరత్తు చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం, జీవక్రియల రేటు పెరుగుతాయి. శరీరంపై ఒత్తిడి సైతం అధికమవుతుంది. వీటన్నింటినీ అదుపులో ఉంచాలంటే... వ్యాయామం తరువాత కొన్ని నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలి. కాసేపటి తరువాత చురుగ్గా మారిపోతారు.

వ్యాయామం చేసిన వెంటనే స్నానం చేయడం మంచిది. స్వేద రంధ్రాలు మామూలు స్థితికి చేరుకుంటాయి. రోజంతా తాజాగా, ఉత్సాహంగా ఉంటారు. చెమట పట్టిన దుస్తులు ఎక్కువ సేపు ధరించడం వల్ల చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని మరవకండి.

ఓ గంట, గంటన్నరసేపు వ్యాయామాలు చేశాక... ఇంటికి వచ్చేయడం కాదు. శరీరాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేయాలి. ఒక్కో శరీర భాగాన్ని ముప్పై సెకన్ల పాటు స్ట్రెచ్ చేయడం వల్ల కండరాలు సాధారణ స్థితికి చేరుకుంటాయి.



అలసిన శరీరానికి శక్తి కావాలంటే... ఏదో ఒకటి తప్పకుండా తినాలి. దీన్ని పోస్ట్ వర్కవుట్ మీల్ అంటారు. గుడ్డు తెల్లసొన, రెండు ఇడ్లీ... ఇలా ఏవో ఒకటి తీసుకోవడం అవసరం.

ముఖంపై చెమట ప్రభావం పడకుండా ఉండాలంటే... చర్మానికి కొద్దిగా గులాబీనీరు రాసుకోవాలి. అవసరం అనుకుంటే... తలస్నానం చేయడం మంచిది.



## చెమటకు చెదరకుండా...

**వేసవిలో మేకప్ అంటే కాస్త అసౌకర్యంగానే అనిపిస్తుంది. కానీ ఈ కాలంలో వేడుకలు చాలానే ఉంటాయి. అందుకే సహజ అందానికి మేకప్ తోడవ్వడం తప్పనిసరే. అయితే చెమట, ఉక్కబోత వంటివాటివల్ల వేసుకున్న మేకప్ తొందరగా చెదిరిపోకూడదంటే... కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**

క్లెన్సర్: మేకప్ వేసుకోవడానికి ముందు నాణ్యమైన క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. క్లెన్సర్ అందుబాటులో లేనప్పుడు పచ్చిపాలల్లో కాస్త సెనగపిండి కలిపి ముఖానికి రాసుకుని శుభ్రం చేసుకోవచ్చు.

జిడ్డు లేకుండా: కొందరి చర్మం బాగా జిడ్డుగారుతుంది. అలాంటివారు ముందు ఆయిల్ ఫ్రీ ప్రైమర్‌ని రాసుకోవాలి. దీనిలో ఫేస్ ప్రైమర్, ఐ ప్రైమర్ అని విడివిడిగా ఉంటాయి. దేనికి దాన్నే వాడుకోవాలి. ఎస్‌పీఎఫ్ లేని ఫౌండేషన్‌ను ఈ కాలంలో వాడుకోవడం మేలు. లేదంటే వేసవి ఉక్కబోతకు ముఖం అంతా తెల్లగా ప్యాచ్‌లుగా కనిపిస్తుంది.





ఈ కాలంలో మేకప్ ఎంత తక్కువ ఉంటే అంత మంచిదనే ప్రాథమిక నియమాన్ని తప్పకుండా పాటించాలి. కళ్లకు: దీనికి ప్రైమర్ వేశాక కాస్త జిడ్డుగా అనిపిస్తుంటే మ్యాటీ పౌడర్ అద్దాలి. ఇలా చేయడం వల్ల మేకప్ చాలా తాజాగా కనిపిస్తుంది. వాటర్‌ప్రూఫ్ ఐలైనర్, షాడో, మస్కారా, అండర్ ఐ కన్సీలర్‌లు వాడటం వల్ల ఐ మేకప్ ఎండకు కరగకుండా ఉంటుంది.

పెదాలు: ఈ కాలంలో పెదాలకు లిప్‌స్టిక్ వేసుకోకపోవడమే మంచిది. ఒకవేళ తప్పదనుకుంటే ముందుగా పెదాలకు స్క్రబ్ చేసుకోవాలి. తరువాత లిప్‌బామ్ రాసుకోవాలి. అదయ్యాక పెన్సిల్‌తో లిప్‌లైన్ గీసుకుని లిప్‌గ్లాస్ వాడటం మేలు. తప్పదనుకుంటే గులాబీ, పీచ్, కోరల్ రంగులు ఎంచుకోవచ్చు. సన్‌స్క్రీన్‌లోషన్: మేకప్ వేసుకునే ముందు... అంటే కనీసం గంట ముందు సన్‌స్క్రీన్‌లోషన్ వాడాలి. సన్‌స్క్రీన్ వాడాలనకునేవారు ఫౌండేషన్ క్రీమ్‌తో కలిపి రాసుకోవాలి. జిడ్డు చర్మం కలవారు మేకప్ వేసుకునేందుకు కొన్ని నిమిషాల ముందు... కాస్త సన్‌స్క్రీన్ పట్టించుకుంటే చాలు.

## చేద్దాం సహజ సీరమ్

**జుట్టు ఆరోగ్యంగా, చిక్కుల్లేకుండా ఉండాలంటే... నిపుణులు సీరమ్ సూచిస్తారు. కానీ అలాంటి సీరమ్‌ను ఇంట్లో సహజ పదార్థాలతో తయారు చేసుకోవచ్చు. ఎలాగంటే...**



కాఫీ తేనెతో: నాలుగు పెద్ద చెంచాల కాఫీపొడిని ఓ గిన్నెలోకి తీసుకోవాలి. అందులో రెండు పెద్ద చెంచాల తేనె, నాలుగు పెద్ద చెంచాల వేడినీరు పోసి బాగా కలపాలి. జుట్టును తడిచేసుకుని ఈ మిశ్రమాన్ని పట్టించాలి. ఇరవై నిమిషాల తరువాత షాంపూతో కడిగేయాలి. కాఫీ జుట్టును దృఢంగా మారుస్తుంది. రంగు కూడా ఇస్తుంది. తేనె మెరిసేలా చేసి, జుట్టును తేమగా ఉంచుతుంది.



కలబంద, కొబ్బరినూనెతో: అరకప్పు కొబ్బరినూనెలో గుప్పెడు గోరింటాకు వేసి పొయ్యిమీద పెట్టాలి. నూనె మరిగి, రంగు మారాక తీసేయాలి. తరువాత వడకట్టి, చల్లారనివ్వాలి. అందులో నాలుగు పెద్ద చెంచాల కలబంద గుజ్జు, మూడు పెద్ద చెంచాల జోజోబా నూనె, నాలుగైదు చుక్కల చొప్పున విటమిన్ ఈ నూనె, లావెండర్ నూనె కలపాలి. సీరమ్ సిద్ధమైనట్లే. దీన్ని సీసాలోకి తీసుకుని భద్రపరచుకోవాలి. తలస్నానం చేశాక దీన్ని చాలా కొద్దిగా రాసుకుంటే చాలు.





సోయానూనెతో: రెండు పెద్ద చెంచాల చొప్పున సోయా నూనె, కొబ్బరినూనె, ఆలివ్‌నూనె, జోజోబానూనె తీసుకోవాలి. అన్నింటినీ కలిపి సీసాలోకి తీసుకోవాలి. గోరువెచ్చగా చేసుకుని తలకు రాసి, మర్దన చేయాలి. ఇరవైనిమిషాలయ్యాక కడిగేయాలి. జుట్టు పట్టులా మెరుస్తుంది.